ఫన్‌డే గది గోడలపై బొమ్మలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital

Published from Guntur,Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-6-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 140 పేజీలు: 12 వెల: 6.50

అమెరికా, ఇరాన్ చర్చలకు బ్రేక్
చీలిక దిశగా శరద్‌పవార్ ఎన్సీపి
9లో

డిజిటల్ ఆర్థిక నేరాల

# కట్టడికి చర్యలు



శుక్రవారం రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. చిత్రంలో బ్యాంకర్లు, అధికారులు

**ప్రత్యేక ఎస్వోపీ రూపొందించాలని బ్యాంకులను కోరిన సిఎం చంద్రబాబు**

రుణాల మంజూరులో ఎంఎస్ఎంఇ రంగానికి ప్రాధాన్యత

**విద్యారుణాలకు అదనంగా 4% రాయితీ**

**రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో సిఎం**

## 2026-27 వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన సిఎం

**విజయవాడ,జూన్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** డిజిటల్ ఆర్థిక నేరాల నియంత్రణ దిశగా బ్యాంకులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు దిశానిర్దేశం చేశారు. డిజిటల్ అరెస్టులు, ఇతర సైబర్ నేరా లకు అడ్డు కట్ట వేసేందుకు ఓ ప్రత్యేక ఎస్వోపీని రూపొందించాలని సూచించారు. సచివాలయంలో 235 రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. 2026- 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాలకు రూ.8.10 లక్షల కోట్ల మేర రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించారు. వ్యవసాయం సహా ప్రాధాన్యతా రంగాలకు రూ.5.4 లక్షల కోట్లు, ఇతర రంగాలకు రూ.2.70 లక్షల కోట్లను ఇవ్వాలని ప్రణాళిక చేశారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగానికి రూ.3.60లక్షల కోట్లు, పంట రుణాల కింద రూ.2లక్షల కోట్లు ఇవ్వాలని బ్యాంకులు నిర్ణయించాయి. వ్యవసాయ యాంత్రీకరణ రూ.10,693కోట్ల మేర ఆర్థిక సహకారం అందించాలని రుణప్రణాళికలో పేర్కొన్నాయి. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.1.55 లక్షల కోట్లు, మైక్రో ఎంటర్ ప్రైజెస్ కోసం రూ.70వేలకోట్లు, గృహ నిర్మాణానికి రూ.11,500కోట్లు, విద్యారుణాలకు రూ.2,500కోట్లు కేటాయిస్తున్నట్టు రుణ ప్రణాళికలో వెల్లడించాయి. 2026-27 వార్షిక రుణ ప్రణాళికపై బ్యాంకర్లతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం అధిక >>2

## రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్

**విజయవాడ, జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్ నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన అనుమతుల విషయంలో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధాని ప్రాంతంలోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో వివిధ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల నిర్మాణాల అంశంపై చర్చించారు. బ్యాంకు కార్యాల యాల నిర్మాణాలకు సీఆర్డీఏ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. బ్యాంక్ స్ట్రీట్‌లో >>2



## నీట్ రీ ఎగ్జామ్‌కు 'సుప్రీం' పచ్చజెండా

- పరీక్ష నిలిపివేయాలని దాఖలైన పిటిషన్లు కొట్టివేత
- ఎన్‌టిఏ అధికారిక వాట్సప్ ఏర్పాటు
- టెలిగ్రాం పిటిషన్‌కు తిరస్కృతి

**హైదరాబాద్, ప్రభాతవార్త, జూన్ 19:** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ రీ ఎగ్జామ్‌కు లైన్ క్లియర్ అయ్యింది. నీట్ రీ ఎగ్జామ్‌ను నిలిపివేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఈ నెల 21న జరగబోయే రీ ఎగ్జామ్ యథాతథంగా కొనసాగుతుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నీట్ రీ ఎగ్జామ్ నిలిపివేయాలంటూ కొందరు విద్యార్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అందుకు నిరాకరించింది. పిటిషన్లను అత్యవ సరంగా విచారణ జరపాలంటూ అభ్యర్థుల తరఫు న్యాయవాది కోరగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం దాన్ని తోసిపుచ్చింది. నీట్‌కు సంబంధించిన అన్నీ పిటిషన్లు జస్టిస్ పీఎస్ నరసింహ ధర్మాసనం ముందుకు వెళ్లాయని వీటిని కూడా ఆ ధర్మాసనమే విచారిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు వేసిన పిటిషన్లలో అత్యవసర పరిస్థితి లేదని ఆయన తెల్చి్చెప్పారు. పేపర్ లీకేజీ, అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్‌లో సమస్యలు ఉన్నాయన్న పిటిషన్లను ఈ మేరకు సుప్రీంకోర్టు కొట్టివేసింది. విద్యార్థులు, నీట్ యుజి అభ్యర్థులు దాఖలు చేసిన ఒక ప్రత్యేక పిటిషన్‌పై తక్షణమే విచారణ చేపట్టాలని న్యాయవాది అదీల్ అహ్మద్ కోరారు. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని జూన్ 21న పరీక్ష నిర్వహించే సాధ్యాసాధ్యాలను పునఃపరిశీలించాలని ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశిం చాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. మానసిక క్షోభ, తీవ్ర ఆందోళన, పరీక్ష రద్దు కావడం వల్ల తలెత్తిన అనిశ్చితి, >>2

## సిఐ నాగరాజుపై హత్యకేసు నమోదు

### సాయికృష్ణ మిస్సింగ్ కేసు

**విజయవాడ క్రైం,జూన్ 19,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయి కృష్ణ మిస్సింగ్‌కేసులో సాయికృష్ణ తల్లి విజయ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నాగరాజుపై హత్య కేసు నమోదు చేశారు. వాటితో పాటు అక్రమ నిర్బంధం,నిర్బంధించిన వ్యక్తి ఆచూకీని కుటుంబ సభ్యులకు తెలియకుండా దాచిపెట్టడం తదితర సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేశారు. కేసు విచారణాధికారిగా నియమితులైన దిశ పోలీస్‌స్టేషన్ ఎసిపి దైవప్రసాద్ నేతృత్వంలో దర్యాప్తు బృందం శుక్రవారం సాయికృష్ణ నివాసానికి చేరుకొని విజయలక్ష్మి తదితరుల వాంగ్మూలాలను నమోదు చేశారు. ఆయనతో పాటు మరో ఇద్దరు సిఐలు,ఇద్దరు ఎస్ఐలు కూడ సాయికృష్ణ బంధువుల విచారణలో పాల్గొన్నారు. విజయలక్ష్మి నుండి సాయికృష్ణఅదృశ్యమైన పరిస్థితులు,చివరిసారిగా ఎప్పుడు కనిపించాడు, గతంలో జరిగిన పరిణామాల >>2



కోల్‌కతాలో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్

## 3'ఎస్'ల మంత్రంతో రాష్ట్రం ముమ్ముందుకు

సంస్కరణల అమలులో దేశంలోనే ముందంజ

**అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పెట్టుబడిదారులకు మంత్రి లోకేష్ ఆహ్వానం**

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** బలమైన రాష్ట్రాలే శక్తివంతమైన దేశాన్ని నిర్మించగలవని, రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి >>2



భూమి పూజ చేస్తున్న డి.సిఎం పవన్

## అరణ్యారామం ఆరంభం

**విజయవాడ, జూన్ 19, ప్రభాత వార ప్రతినిధి:** మానవ, వన్యప్రాణి సంఘర్షణ నియంత్రణ దిశలో ఏపీ >>2



20-6pg2exHMNWJQE_20-6pg2exHMNWJQE.qxd 20/Jun/26 12:15 AM Page 1



# డిజిటల్ ఆర్థిక నేరాల కట్టడికి చర్యలు

>> ప్రాధాన్యత ఇస్తోంది. ఈ రంగానికి బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలన్నారు. కేంద్రం కూడా ఆటోపైలట్ మోడ్‌లో రుణాలు ఇవ్వాలని చెబుతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లు, ఆవిష్కరణలు వస్తున్నాయి. అర్హులైన వారికి రుణాలు ఇవ్వటంలో బ్యాంకులు ముందుకు రావాలి. దేశానికి ప్రత్యేక యూనికార్న్ సంస్థలు అవసరం అవుతాయి. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అనేది వ్యాపార సంస్థలకు అత్యంత కీలకం. బ్యాంకులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రుణ వితరణ, ఎన్పీఏలపై బ్యాంకర్లు అధికారులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటాం. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున వ్యాపార వేత్తలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆక్వా రంగానికి కూడా బ్యాంకులు ప్రోత్సాహం ఇవ్వాలి. ఏపీలో గ్రీన్ సంపద సృష్టించేందుకు ఆస్కారం ఉంటుంది. సర్టిఫికేట్లపై 200 మెన్షన్ బోట్లు కొనుగోలుకు సంబంధించి కూడా బ్యాంకులు ప్రతిపాదనలు ఇవ్వాలి. డిజిటల్ ఆర్థిక నేరాల్లో బాధితులు సొమ్ము కోల్పోకుండా బ్యాంకులు తక్షణం స్పందించాలి. నేరస్తుల పట్టుకోవటం ఆలస్యం అవుతోంది. బ్యాంకులు సెంట్రల్ ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్స్‌ను ఏర్పాటు చేసి ఫైనాన్షియల్ ఫ్రాడ్స్‌ను నియంత్రించాలి. డిజిటల్ అరెస్టు పేరిట చదువుకున్నవారు కూడా పెద్ద మొత్తంలో నగదు కోల్పోతున్నారు. ఏపీలో గడచిన మూడు నెలల్లో పెద్ద ఎత్తున ప్రజలు ఈ డిజిటల్ ఫ్రాడ్ లో నగదు కోల్పోయారు. ఈ నేరాలను విశ్లేషించి తగిన ఎస్ఓపీని చేపట్టాలి. ఈ నేరాలపై ప్రజలను చైతన్య పరిచేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలి. "అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**విద్యా రుణాల వడ్డీపై 4 శాతం అదనంగా రాయితీ..**

విద్యా రుణాలపై వడ్డీలో 4 శాతం రాయితీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పీఎం విద్యానిధి స్కీమ్ కు అనుబంధంగా ఈ కార్యక్రమం చేపట్టాలని ఆలోచన చేస్తున్నాం. దేశ, విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు వెసులుబాటు కల్పించేలా ఈ నిర్ణయం తీసుకున్నాం. పునరుత్పాదక ఇంధనానికి కూడా రుణ మంజూరు బాగా పెంచాల్సిన అవసరం ఉంది. పీఎం సూర్యఘర్ కింద 10 లక్షల కుటుంబాలకు పథకాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎం విశ్వకర్మ లాంటి కేంద్ర పథకాలకు బ్యాంకులు పూర్తిగా సహకారాన్ని అందించాలి. బ్యాంకర్లు ప్రభుత్వ విభాగాల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలి. ప్రైవేటు బ్యాంకులు కూడా స్టాండప్ ఇండియా లాంటి పథకాలను అమలు చేసేలా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలి. బ్యాంకులు సామాజిక బాధ్యతగా లబ్దిదారులను ఆదుకోవాల్సిందే. డైరీ, ఆక్వా క్లస్టర్, కోల్డ్ చైన్ లాంటి వివిధ రంగాలు వృద్ధి చెందేలా రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధనలో బ్యాంకర్లు సహకారం అందించాలి. జిల్లా కలెక్టర్లు కూడా స్థానిక అవకాశాలను లబ్దిదారులు అందిపుచ్చుకునేలా బ్యాంకర్లతో మాట్లాడాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ లాంటి వెనుకబడిన వర్గాల లబ్దిదారులకు పూర్తి ఆర్థిక చేయూత ఇవ్వాలి. బ్యాంకులకు లాభాపేక్ష మాత్రమే కాదు సామాజిక బాధ్యత, సమాజం పట్ల కమిట్మెంట్ ఉండాలి. హౌసింగ్ లబ్దిదారులకు కూడా రుణాలు మంజూరులో జాప్యం చేయవద్దు." అని సీఎం స్పష్టం చేశారు.

**బ్యాంక్ స్ట్రీట్ లో ఐకానిక్ బ్యాంకు భవనాలు..**

అమరావతి రాజధానిలో భూములు తీసుకున్న బ్యాంకులు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో ఉన్న బ్యాంక్స్ స్ట్రీట్ లో త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలి. ప్రతీ బ్యాంకూ తమకు ఓ ఐకానిక్ భవనం ఉండేలా చూసుకోవాలి. రిజర్వు బ్యాంక్ కూడా ఏపీలో తమ కార్యకలాపాలను మరింత విస్తరణ చేయాలి. ఎంఎస్ఎంఈలకు రుణ సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు బాగా పెరుగుతాయి. మహిళలు, యువతకు డైరీ, ఆక్వా రంగాల్లో సంపదకు ఆస్కారం ఉంటుంది. ఈ ఏడాది 15 శాతం వృద్ధిరేటు సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి అనుగుణంగా ఆయా రంగాలకు బ్యాంకులు ఆర్థిక ఊతం ఇవ్వాలి." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ సీఎండీ, సీఈఓ ఆశీష్ పాండేతో కలిసి 202627 ఆర్థిక సంవత్సరానికి ఏపీ వార్షిక రుణ ప్రణాళికలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. ఈ సమావేశానికి సీఎస్‌సాయి ప్రసాద్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ డైరెక్టర్ నీలమ్ అగ్రవాల్, ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ ఏ‌ఏ బషీర్, నాబార్డు జీఎం కేవీఎస్‌ప్రసాద్, నేషనల్ ఎస్టీ కమిషన్ సునీల్ కుమార్ బాబు తో పాటు వివిధశాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాజధానిలో బ్యాంక్ స్ట్రీట్

>> కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిన 13 బ్యాంకుల్లో 11 సంస్థలు తమ కార్యాలయాల నిర్మాణ బాధ్యతలను సీపీడబ్ల్యూడీకు అప్పగించారని అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి సమన్వయంతో త్వరితగతిన ఈ నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలని సీఆర్డీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధానిలో డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఫోన్, కేబుల్, ఇంటర్నెట్ కనెక్టివిటీలకు సంబంధించి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రాజధాని అమరావతి నగరంలో పీపీపీ విధానంలో డిజిటల్ మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా చూడాలని ఆదేశించారు. అమరావతిని నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా. నివాస వ్యయం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పైప్డ్ గ్యాస్ కనెక్షన్ తో పాటు , ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించాలని, డిస్ట్రిక్ట్ కూలింగ్ వంటి వ్యవ స్థలను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం చెప్పారు. రాజధాని ప్రాంతంలో సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువన వైకుంఠపురం వరకు ఏడాది పొడవునా నీళ్లు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. పర్యాటక అభివృద్ధికి జల క్రీడలు, స్విమ్మింగ్ తదితర కార్యకలాపాలకు పెద్ద ఎత్తున అవకాశం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. అథారిటీ సమావేశంలో కృష్ణా కరకట్ట నిర్మాణ పనులు, ఉండవల్లి గ్రామంలో ఎల్పీఎస్ లే అవుట్ల అభివృద్ధి, పార్కింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, జ్యూడిషియల్ అకాడెమీ నిర్మాణం, పౌల్ట్రీ ఫారంలు‌స్ట్రక్చర్లకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపల్, సీఆర్డీఏ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 3'ఎస్'ల మంత్రంతో రాష్ట్రం ముందుకు

>> నారా లోకేశ్ అన్నారు. స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే మూడు ప్రధాన సూత్రాలను ప్రత్యేకతలుగా చేసుకుని ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కోల్‌కతాలోని ఐటీసీ సోనార్ హోటల్‌లో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలు అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో లోకేశ్ తన ప్రసంగంతో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు బెంగాల్ ఏది ఆలోచిస్తుందో, రేపు భారత్ అదే ఆలోచిస్తుందని చిన్నప్పటి నుంచి వింటూ పెరిగాను. భారతదేశ మేధో, సాంస్కృతిక, ఆర్థిక ప్రయాణానికి కోల్‌కతాయే రాజధానిగా నేను భావిస్తాను. బలమైన బెంగాల్ అంటే బలమైన భారతదేశం అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం స్థిరత్వంతో ముందుకు సాగుతోందని, ఆయన అమలు చేస్తున్న సంస్కరణలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. దేశానికి వస్తున్న మొత్తం పెట్టుబడులలో 25 శాతం ఏపీకే వస్తున్నాయని గుర్తుచేశారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ విజయానికి మూడు ఎస్‌లే (ఎస్‌ఎస్‌ఎస్) కారణమని వివరించారు. మొదటిది స్పీడ్ (వేగం) అని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశను దాటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌అమలు చేస్తున్నామని తెలిపారు. 13 నెలల్లోనే గూగుల్ వంటి అతిపెద్ద విదేశీ పెట్టుబడిని సాధించడం, ఒకే జూమ్ కాల్‌తో ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును ఖరారు చేయడం, పుట్టపర్తిలో 37 రోజుల్లో 600 ఎకరాలు సేకరించి శంకుస్థాపన చేయడం తమ వేగానికి నిదర్శనమన్నారు. రెండోది స్టెబిలిటీ (స్థిరత్వం) అని, విధానాల్లో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. మూడోది సర్వీస్ (సేవ) అని, ప్రభుత్వాలను నియంత్రణ సంస్థలుగా కాకుండా సేవలందించే భాగస్వాములుగా తాము భావిస్తామన్నారు. "కస్టమర్ ఈజ్ గాడ్ అనే మార్వాడీల స్ఫూర్తితో మీకు సేవ చేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మీరు మా కస్టమర్లు" అని పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి అన్నారు. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న ట్రాక్ రికార్డు, ఆయన దార్శనికతతో ఇది సాధ్యమవుతుందన్నారు. మనమంతా కలిసి పనిచేసి, బలమైన రాష్ట్రాల ద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మిద్దాం" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.
రాయలసీమలో ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటుచేయండి..

**.విక్రమ్ సోలార్ సిఈఓ అరుణ్ మిట్టల్, ఎండి జ్ఞానేష్ చౌదరిని కోరిన మంత్రి లోకేష్.**

**కోల్ కత్తా:** విక్రమ్ సోలార్ చైర్మన్ ఎండి జ్ఞానేష్ చౌదరి, సిఇఓ అరుణ్ మిట్టల్ తో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్ కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ను గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించాం. రాబోయే ఐదేళ్లలో పునరుత్పాదక ఇంధన (రెన్యువబుల్ ఎనర్జీ) రంగంలో దాదాపు 78.5 గిగావాట్ల భారీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రణాళికలు రూపొందించాం. పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించడం తమ ధ్యేయమని చెప్పారు. రిలయన్స్ ఏర్పాటుచేయబోయే 5వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్, శీతినిలి యొక్క 600 మెగావాట్ల ప్లాంట్ వంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో సౌర విద్యుత్ సామర్థ్యానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన రంగానికి అందిస్తున్న ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని విక్రమ్ సోలార్ లిమిటెడ్ పవర్‌హైవ్ స్టోరేజ్ విస్తరణతో పాటుగా ఇంటిగ్రేటెడ్ సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## నీట్ రీ ఎగ్జామ్‌కు 'సుప్రీం' పచ్చజెండా

>> తగినంత సన్నద్ధత సమయం లేకపోవడం, పరీక్ష సమగ్రతపై అనుమానాలు, ఇతర పరీక్షలతో తేదీలు ఒకేలా ఉండటం, నిర్వహణాపరమైన ఇబ్బందులు, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు వంటి అంశాల నేపథ్యంలో ఈ విజ్ఞప్తులు వస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నెల 21న నీట్ రీ ఎగ్జామ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో నీట్ పరీక్షను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రత్యేకంగా వాట్సాప్ సేవలను ప్రారంభించింది. అధికారిక వాట్సాప్ సేవలను ప్రారంభించిన ఎన్‌టిఏ తప్పుడు ఎస్ఎంఎస్‌లు, ఈ-మెయిల్స్‌ను నమ్మొద్దని స్పష్టం చేసింది. 7827980287 నంబరుతో ఎన్‌టిఏ అధికారి వాట్సాప్‌ను ప్రారంభించింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పేరుతో ఉండే ఈ ఖాతాకు బ్లూ టిక్ ఉంటుందని, అభ్యర్థుల పరీక్షా కేంద్రాలకు సంబంధించిన వివరాలతోపాటు పరీక్షకు సంబంధించిన అన్ని అప్‌డేట్స్ ఈ నంబర్ నుంచే వస్తాయని ఎన్‌టిఏ స్పష్టం చేసింది. బ్లూటిక్ లేకుండా ఇదే పేరుతో వచ్చే సమాచారాన్ని నమ్మవద్దని అభ్యర్థులకు ఎన్‌టిఏ సూచించింది. వాట్సాప్ నోటిఫికేషన్లతో పాటు అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని రిమైండర్ ఎస్ఎంఎస్, ఈ-మెయిల్‌లను కూడా పంపుతున్నట్టు తెలిపింది. అధికారిక ఎస్ఎంఎస్‌లు ఎన్ఐసిపిఇపిఅనే సెండర్ ఐడీ నుంచి, ఈ మెయిల్‌లు నోరిప్లయ్.నీట్.ఎన్‌టిఏ-ఎన్ఐసి.ఇన్ నుంచి మాత్రమే వస్తాయని తెలిపింది.


**డ్రెస్ కోడ్ నిబంధనలు..** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) నీట్ విద్యార్థులకు పలు సూచనలు చేసింది. డ్రెస్‌కోడ్‌లో భాగంగా .. అభ్యర్థులు సాధారణ, లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాల్సి ఉంటుందని ఎన్‌టిఏ తెలిపింది. పెద్ద పెద్ద బటన్లు, ఎంబ్రాయిడరీ, పాకెట్స్ ఎక్కువగా ఉన్న దుస్తులకు అనుమతి లేదు. ఫుల్ హ్యాండ్స్ చొక్కాలు కాకుండా హాఫ్ స్లీవ్స్ దుస్తులు మాత్రమేధరించాల్సి ఉంటుంది. పరీక్షా కేంద్రానికి షూస్ వేసుకుని రాకూ డదు. కేవలం తక్కువ హీల్స్ ఉన్న శాండల్స్, స్లిప్పర్స్ మాత్రమే అనుమతిస్తారు. పరీక్షా హాలులోకి అడ్మిట్ కార్డ్, ప్రభుత్వం ఇష్యూ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్‌లతో పాటు ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిళ్లను మాత్రమే లోపలికి అనుమతిస్తారు. ఇక ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ డివైజ్‌లు, స్మార్ట్ వాచీలు, క్యాలిక్యులేటర్లు, పర్సులు, బెల్టులు, ఎలాంటి బంగారు, వెండి ఆభరణాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించరు. మే 3న నిర్వహించిన నీట్ పరీక్ష అడ్మిట్ కార్డులు కాకుండా, రీఎగ్జామ్ కోసం విడుదల చేసిన కొత్త హాల్‌టికెట్లను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎన్‌టిఏ ప్రకటించింది.

**టెలిగ్రామ్ పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు**

మెసేజింగ్ యాప్ టెలిగ్రామ్‌పై కేంద్రం ఆంక్షలు విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్రం ఆంక్షలను సవాలు చేస్తూ టెలిగ్రామ్ వేసిన పిటిషన్‌ను విచారణకు తిరస్కరించింది. నీట్ రీ ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధాన్ని ఢిల్లీ న్యాయస్థానం సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ యాప్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తేజస్ కారియా ఈ మేరకు తీర్పు వెలువరించారు. నిషేధం విధించటం తీవ్రమైన చర్యేమీ కాదని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అసమానతలు కన్పించలేదని, కేంద్రం తీసుకున్న చర్య చాలా చిన్నదన్నారు. టెలిగ్రామ్ సేవలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశించే అధికారం కేంద్రానికి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**మరణించిన విద్యార్థుల కుటుంబాలకు రూ. కోటి నష్టపరిహారం ఇవ్వాలిః ప్రధానికి కాక్రోచ్ పార్టీ అధ్యక్షుడి లేఖ**

నీట్ పరీక్షల్లో గందరగోళం కారణంగా విద్యార్థుల బలవన్మరణంపై కాక్రోచ్ జనతా పార్టీ(సిజెపి) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల గందరగోళం కారణంగా బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. తమ జీవిత కాలపు సొమ్మును ధారపోసి చదివించిన పిల్లలనే కోల్పోయిన ఆ కుటుంబాలు పూర్తిగా నిరుపేదలుగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించాలన్న తమ సంస్థ డిమాండ్‌ను దీప్కే పునరుద్ఘాటించారు.



శుక్రవారం చెక్కులను విడుదల చేస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తదితరులు

## 'సూపర్ సిక్స్' అమలుతో ప్రజల్లో పెరిగిన నమ్మకం

### శ్రీకాకుళంలో ఘనంగా 'రెండేళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' జిల్లా స్థాయి సభలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామని, మిగిలిన సంక్షేమ కార్యక్రమాలను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి 'రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నామన్నారు. జిల్లాకు మణికిరీటమైన మూలపేట అంతర్జాతీయ పోర్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, పలాస ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రగతి నివేదికను సమర్పిస్తూ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అధికారిక గణాంకాలను వివరించారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వంశధార ప్రాజెక్టును త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జాతికి అంకితం చేయనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు, నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కూటమి ప్రభుత్వ విజయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీసీసీబీ చైర్మన్ శివ్వాల సూర్య నారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు పీసిని చంద్రమోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరిపురపు తేజేశ్వరరావు, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలువురు లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


శుక్రవారం కోల్‌కతాలో కాళీమాతకు నమస్కరిస్తున్న మంత్రి లోకేష్

## కాళీమాతను దర్శించిన మంత్రి లోకేష్

విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్‌కతాలోని కాళీమాత ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు లోకేష్‌కు స్వాగతం పలికారు. కాళీమాతను దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. శక్తి స్వరూపిణి కోల్‌కతా కాళీ మాతను దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాల్లో అగ్రగామిగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఆనందమయ జీవితం ప్రసాదించాలని కాళీమాతను వేడుకున్నానన్నారు.

**కోల్‌కతాలో పెట్టుబడుల వేట:** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి) ప్లీనరీ సెషన్ లో పాల్గొ నేందుకు మంత్రి లోకేష్ శుక్రవారం కోల్ కతా వెళ్లారు. ఆ కార్యక్రమంలో తమ ప్రసంగం పూర్తయిన వెంటనే పెట్టుబడుల వేట ప్రారంభించారు. 17 మంది పారిశ్రామికవేత్తలను కలిసి తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకా శాలు, అనుకూలతలను గురించి చెబుతూ లోకేష్ చేస్తున్న అభ్యర్థన పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది.


శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడుని కలిసిన గాదె విజయలక్ష్మి, ఇతర కుటుంబసభ్యులు

## నిష్పక్షపాతంగా దర్యాప్తు: సీఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సాయికృష్ణ అదృశ్యం ఘటనలో దోషులెవ్వరైనా విడిచిపెట్టమని, ఆతని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇప్పటికే సాయికృష్ణను తీసుకుని వెళ్ళిన పోలీసులపై క్రమ శిక్షణ చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడి అదృశ్యం ఘటనపై విచారణ జరిపి న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆమెకు ధైర్యం చెప్పారు. ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. విజయలక్ష్మితో మాట్లాడి మొత్తం ఘటనపై వివరాలు తెలుసుకున్నారు. తన కుటుంబానికి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత తమకు న్యాయంజరుగుతుందనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని గాదె విజయలక్ష్మి తెలిపారు.

## పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

**విజయవాడ,జూన్ 19, ప్రభాతవార్తప్రతినిధి:** పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదలయ్యాయి. మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను విడుదల చేశారు. పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో 82.39శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో 78,261 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మే 25 నుంచి జూన్ 4 మధ్య జరిగిన ఈ పరీక్షలకు దాదాపు 90వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను వాట్సప్ నెంబర్ 955230009 ద్వారా తెలుసుకోవచ్చు. విజయానికి కారణమైన తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందికి మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## భారత్ రోజ్‌గార్ యోజన నిధులు విడుదల

**విజయవాడ,జూన్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద కేంద్రం నిధులు విడుదల చేసింది. ప్రధాని మోదీ లబ్ధిదారులకు రూ.2,400 కోట్ల ఇన్సెంటివ్‌లను డీబీటీ ద్వారా పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా 15 లక్షలమందికి పైగా లబ్ధిదారుల ఉపాధికి మద్దతు కల్పిస్తూ, తొలిసారి ఉద్యోగాల్లో చేరేవారికి గరిష్ఠంగా రూ.15 వేల వరకు ప్రోత్సాహకం అందించారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చేవారికి ఉద్యోగిపై నెలకు రూ.3 వేల చొప్పున మద్దతు అందించారు. ఉపాధిరంగంలో విప్లవాత్మక మార్పులకు రూ.99,446 కోట్ల బడ్జెట్ కేటాయించారు. రెండేళ్లలో దేశంలో 3.5 కోట్లకు పైగా కొత్త ఉద్యోగాలు తేవాలనేది లక్ష్యమని, కొత్తగా ఉద్యోగాల్లోకి వచ్చే 1.92 కోట్ల మంది యువతకు నేరుగా లబ్ధి పొందుతారని కేంద్రం పేర్కొంది. ఆగస్టు 2025 నుంచి జులై 2027 మధ్య సృష్టించే కొత్త ఉద్యోగాలకు పథకం వర్తిస్తుంది. తయారీరంగంలో ఉద్యోగాలు కల్పించే యజమానులకు 4 ఏళ్ల పాటు, ఇతర రంగాల్లో ఉద్యోగాలు కల్పించే వారికి రెండేళ్లపాటు ఇన్సెంటివ్ ఇవ్వనున్నారు. దేశవ్యాప్తంగా 200 ప్రాంతాల్లో ఏకకాలంలో ప్రాంతీయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## భూసమీకరణ రైతులకు ప్రత్యేక క్యూఆర్ కోడ్

**విజయవాడ,జూన్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** భూసమీకరణ రైతులకు సీఆర్‌డీఏ ప్రత్యేక క్యూఆర్ కోడ్ విడుదల చేసింది. దీని ద్వారా రైతులు సులభంగా వివరాలు తెలుసుకునే అవకాశం కల్పించింది. క్యూఆర్ కోడ్‌ను ఫోన్ ద్వారా స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు. ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఇంటి నుంచే సమాచారం తెలుసుకునే సదుపాయం కల్పించారు. రైతుల కౌలు చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని సీఆర్‌డీఏ తెలిపింది.

## జ్ఞానేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన సూర్యనారాయణ రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్19,ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా తుని మండలం సిహెచ్ అగ్రహారం గ్రామంలో అదృశ్యమైన చిన్నారి జ్ఞానేశ్వరి కుటుంబాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి కుటుంబ సభ్యులతో చిన్నారి అదృశ్యమైన తీరును అడిగి తెలుసుకున్నారు. పాప ఆచూకీ కోసం పోలీసు బృందాలు చేపడుతున్న గాలింపు చర్యలపై ఆరా తీశారు.కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. పాప క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షి ంచారు.

## సిఐ నాగరాజుపై హత్యకేసు నమోదు

>> గురించి ఆమె నుండి వాంగ్మూలాన్ని నమోదు చేసినట్లు సమాచారం.దర్యాప్తు అధికారులు సాయికృష్ణ కుటుంబ సభ్యుల వాంగ్మూలాలతో పాటు పోలీస్ రికార్డులు,సిసి టివి ఫుటేజిలు, కాల్‌డేటా,సంబంధిత అధికారుల వాంగ్మూలాలు, ఇతర సాంకేతిక అధికారాలను సేకరిస్తున్నారు. ఇప్పటికే సిఐ నాగరాజును ప్రభుత్వం సస్పెండ్ చేయడంతోపాటు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన విషయం విదితమే.

## అరణ్యారామం ఆరంభం

>> ప్రభుత్వం కీలక సంస్కరణలను తీసుకుని వస్తుందని అటవీశాఖను నియంత్రిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం బ్రహ్మానందపురం అటవీ శాఖ ప్రాంతంలో "అరణ్యారామం" అనే పేరిట నిర్మించనున్న భవనానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.27 కోట్లతో నిర్మించనున్న ఈ భవనంలో మానవ, వన్యప్రాణి సంఘర్షణ నివారణ కేంద్రం, ఫారెస్ట్ ఫైర్ కమాండ్ కంట్రోల్ సెంటర్, స్టేట్ టైగర్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వీటితో పాటు చిత్తూరు, పార్వతీపురం మన్యం జిల్లాల్లోకి సరిహద్దు రాష్ట్రాల నుంచి వస్తున్న ఏనుగుల రాకపోకలను మానిటరింగ్ చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. వీటికోసం రెండు హెక్టార్లలో భవనం నిర్మించనున్నారు.భూమి పూజ అనంతరం పవన్ కల్యాణ్ ఎయిమ్స్‌కు వెళ్లే మార్గంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాదు,వాటిని పెంచడం కీలకమన్నారు.

### వారం - వర్జ్యం

20-06-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
షష్ఠి మ.3.53
మఖ ఉ.9.29
వర్జ్యం : సా.5.30-రా.7.07
దు.తె.5.33-ఉ.7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ వృద్ధి బాగుంటుంది. విదేశీయాన వ్యవహారాలు సానుకూలమవుతాయి. వస్త్రలాభం.

**వృషభం:** ఆర్థిక విషయంలో ఒడిదుడుకులు తొలగుతాయి. ఋణాలు తీరి మనసుకు ప్రశాంతత ఏర్పడుతుంది.

**మిథునం:** సంతాన విద్యావిషయంలో బాధ్యతాయుతంగా మసలుతారు. ఊహించని పరిణామాలు కలతలు సృష్టిస్తాయి.

**కర్కాటకం:** ఉద్యోగంలో మార్పులు వెనువెంటనే ఫలితాలు ఇవ్వకపోయినా భవిష్యత్తులో కలిసి వస్తుంది.

**సింహం:** మీ పని మీరే చేసుకోండి. కారణం లేని చికాకులు ఉంటాయి. అయినా చెప్పుకోదగిన ఇబ్బందులు పడరు.

**కన్య :** ఒకరికి అప్పు ఇవ్వడం, మీరు మరొకరి వద్ద అప్పు చేయడం రెండూ వద్దు. వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**తుల :** వస్తుభద్రత పట్ల విశేషమైన జాగ్రత్తలు తీసుకోవడం చెప్పదగినది. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.బంధువుల కలయిక.

**వృశ్చికం:** నాణ్యత లేని వస్తువులు మీకు అంటగట్టే ప్రయత్నాలు జరుగుతాయి. స్పెక్యులేషన్ లాభించదు.కొత్త పరిచయాలు.

**ధనుస్సు:** ఒకరికి మీరు సహాయం చేయడమే తప్ప మీకు ఇతరులు సహకరించకపోవడం కొంత ఇబ్బంది కలిగిస్తుంది.

**మకరం :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కుంభం:** ఆస్తి వ్యవహారాలు మీకు అనుకూలంగా మారే అవకాశాలు సూచిస్తున్నాయి. సంగీతరంగాల వారికి విదేశీయానం.

**మీనం:** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-6Pg3fBPG_20-6Pg3fBPG.qxd 20-06-2026 AM 12:11 Page 1



# అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్‌లు

- వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి • స్వచ్ఛాంధ్ర పనుల్లో జాప్యం వద్దు
- స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెల్లడి



**విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కాలుష్యం తగ్గించడం, స్వచ్ఛతను పెంచడం, వ్యర్థాలను సద్వినియోగం చేసుకుని సర్క్యులర్ ఎకానమీ దిశగా అడుగులు వేయడం అనే అంశాలు నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలు, పనులపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలుష్యాన్ని తగ్గించేందుకు.. స్వచ్ఛత పాటించేందుకు పెద్ద పీట వేసిందన్నారు. ప్రతీ నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారుప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచుతున్నామన్నారు. నెట్ జీరో, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై దృష్టి సారించామని, దీంట్లో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లు, స్కూళ్లు, అంగన్ వాడీ వంటి కేంద్రాల్లో ఈ అంశాలకు పెద్ద పీట వేస్తున్నామని సీఎం చెప్పారు. కాలుష్యం తగ్గించడంతోపాటు ఖర్చులను కూడా తగ్గించుకునేలా అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో ఇండక్షన్ స్టవ్ లు ఇస్తున్నామని... ఇప్పటికే మొదటి దశలో పట్టణ ప్రాంతాల్లో 11,400 ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలాఖరులోగా మిగిలిన 44,346 అంగన్వాడీ కేంద్రాలకు పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఇండక్షన్ స్టవ్స్ వల్ల నెలకు రూ. 247 మేర ఆదా అవుతోందని సీఎం చెప్పారు. వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణం విషయంలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న విశాఖ, గుంటూరు ప్లాంట్ల పనితీరుపై సీఎం ఆరా తీశారు. కడప, కర్నూలు జిల్లాల్లో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు శనివారం శంకుస్థాపనకు ఏర్పాట్లు చేసినట్టు అధికారులు వెల్లడించారు. తిరుపతి, నెల్లూరు, కాకినాడ విజయవాడలలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్రారంభ ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఈఆటోలు, కాంపాక్టర్స్, స్వీపింగ్ మిషన్లను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. వచ్చే నెలాఖరులోగా ఇఆటోలను, అక్టోబర్ నెలాఖరులోగా కాంపాక్టర్లను, స్వీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. మిద్దె తోటల విధానాన్ని ప్రొత్సహించాలని సీఎం అధికారులకు సూచించారు. గోబర్దన్ ప్లాంట్లు.. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్ల వంటి వాటి నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని స్పష్టం చేశారు. లెగసీ వేస్ట్ తొలగింపులో లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలో ఇప్పటికే 33 సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యాయని.. మరో 148 ఎస్టీపీల పనులు ప్రారంభించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు, అక్టోబరు మాసాల్లో ఎస్టీపీ ప్లాంట్లను అందుబాటులోకి తేవాలని సీఎం నిర్దేశించారు. మేజిక్ డ్రెయిన్లను లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం, కాకినాడ, విజయనగరం, అనంతపురం, పిడుగురాళ్ల, వినుకొండ, మచిలీపట్నంలలో పనులు ముమ్మరంగా జరిగాయని అధికారులు సీఎంకు తెలియచేశారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ వర్చువల్‌గా పాల్గొన్నారు. పురపాలక శాఖ, ఇతర శాఖల ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# రైతులకు శుభవార్త

## నేడు ఖాతాల్లోకి అన్నదాత, సుఖీభవ నిధులు




**విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద 2026-27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వంఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 46,69,817 మంది భూ యజమాని రైతులు కాగా 1,16,021 మంది టవీ మక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న రోఎఫ్ఆర్ రైతు కుటుంబాలు ఉన్నాయి రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.2,342.92 కోట్లు కాగా కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6560.18 కోట్లు కాగా , కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు ,పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమ చేయనున్నాయి.

**నేడు పల్నాడుకు సీఎం:** అన్నదాత సుఖీభ పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. రేపు ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రమాంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలు పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

# ఎసిబికి పట్టుబడ్డ జివిఎంసి ట్యాక్స్ కలెక్టర్



**విశాఖపట్నం, జూన్ 19 ప్రభాతవార్త:** మృతి చెందిన వ్యక్తి లీగల్ సర్టిఫికెట్ జారీ చేసేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పశ్చిమ జోన్ కార్యాలయంలో ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను అనే ఉద్యోగి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఫిర్యాదుదారుడి అత్తకు సంబంధించిన లీగల్ సర్టిఫికెట్లతో పాటు పెన్షన్ ఇతర బిల్లుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయడానికి రూ.30 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, పెందుర్తి మండలం శారదానగర్‌కు చెందిన కారకాన ప్రసన్న కుమార్ తన అత్త వెన్ను చిన్నతల్లి పెన్షన్, ఇతర ప్రయోజనాల బిల్లుల మంజూరు కోసం జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయాన్ని సంప్రదించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయాలంటే రూ.30 వేల ఇవ్వాలని ట్యాక్స్ కలెక్టర్ మురుగుటు శ్రీను డిమాండ్ చేసాడు. దీనితో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు.

శుక్రవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు జీవీఎంసీ పశ్చిమ జోన్ కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండ్‌గా మురుగుటు శ్రీనును పట్టుకున్నారు. లంచంగా స్వీకరించిన నగదును స్వాధీనం చేసుకున్నారు. మురుగుటు శ్రీను 2006లో కారుణ్య నియామకంతో పీహెచ్ వర్కర్‌గా ఉద్యోగంలో చేరి, అనంతరం పదోన్నతి పొంది 2024 ఫిబ్రవరి 1న ట్యాక్స్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం 2026 జనవరి నుంచి జీవీఎంసీ పశ్చిమ జోన్‌లో ట్యాక్స్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అవినీతి సొమ్ముతో దొరికిన నిందితుడిని అరెస్టు చేసి విశాఖ ప్రత్యేక ఎస్పీఈ అండ్ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పీ తెలిపారు.

# రెండేళ్ల కూటమి పాలనలో 'రెవెన్యూ'లో విప్లవాత్మక సంస్కరణలు

## రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్



**సచివాలయం, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పనితీరుపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమగ్ర వివరాలు వెల్లడించారు. ప్రజలకు భూ హక్కుల భరోసా కల్పించడం, రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడం, సాంకేతికతను వినియోగించి సేవలను సులభతరం చేయడం వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. భూమి అనేది ప్రతి కుటుంబానికి అత్యంత విలువైన ఆస్తి అని, అందుకే రెవెన్యూ శాఖను అత్యంత ప్రాధాన్యత ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి చెప్పారు. ప్రతి నెల 9వ తేదిన గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహిస్తూ శాఖ పనితీరును పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోనికి వచ్చిన వెంటనే రద్దు చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. ప్రజల భూ హక్కులకు ముప్పు కలిగించే అవకాశాలు ఉన్నందున ఆ చట్టాన్ని తొలగించామని చెప్పారు. గత ప్రభుత్వ హాయాంలో రీ-సర్వే ప్రక్రియలో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు రీ-సర్వే 2.0కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 4,331గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను తిరిగి నిర్వహించామని, భూ యజమానుల నుంచి కేవైసీ తీసుకొని వారి అంగీకారంతోనే కొత్త పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటివరకు 28లక్షల కొత్త పాస్‌బుక్స్ పంపిణీ చేశామని చెప్పారు. కొత్తపాస్‌బుక్స్‌లో ఫోటో, ఖాతానంబర్ క్యూఆర్ కోడ్ సహా 12 భద్రతా లక్షణాలు పొందుపరిచామని వివరించారు. గ్రామ సేవక భూముల సమస్యను పరిష్కరిస్తూ 1.33లక్షల ఎకరాలను విడుదల చేశామని, 33వేల శరతుగల పట్టాల సమస్యను కూడా పరిష్కరించామని తెలిపారు. మరో 1.90లక్షల ఎకరాల చుక్కల భూముల విడుదల ప్రక్రియ తుది దశకు చేరుకుందని చెప్పారు.

పర్యాటక రంగానికి ప్రత్యేక్క ప్రాధాన్యత ఇస్తున్నామని, సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ.100కోట్లతో పనులు చేపడుతున్నామని మంత్రి చెప్పారు. టూరిజం అభివృద్ధి కోసం 476ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి కోసం 12,042 ఎకరాల భూమిన అందుబాటులోనికి తీసుకొచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో భూ హక్కుల పరిరక్షణ, పారదర్శక పరిపాలన, సాంకేతిక ఆధారిత సేవలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన వంటి అంశాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ళలో గణనీయమైన ఫలితాలు సాధించిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని ఆయన స్పష్టంచేశారు.

# రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

- రెండు రోజుల్లో సబ్సిడీ వేరుసెనగ విత్తనాలు పంపిణీ • జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**చిత్తూరు, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్ని విషయాల్లో రైతులకు అండగా నిలిచి వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా శాఖ, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరులో శుక్రవారం జరిగిన 'రెండేళ్ళ నమ్మకం-అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం అనంతరం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో పంపిణీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి వాటిని అధిగమించేలా పని చేస్తోందన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు రైతు సంక్షేమానికి అనునిత్యం ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో జిల్లాలో వేరుసెనగ విత్తనాల పంపిణీ అంశంను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని వారికి అవసరమైన వేరుసెనగ విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుసెగన పంట సాగు చేసే రైతులందరికీ ప్రణాళికాబద్ధంగా విత్తనాల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుని విత్తనాల సరఫరా ప్రక్రియను జిల్లాలో వేగవతం చేయడానికి చర్యలు తీసుకుంటారన్నారు.

# మలేసియాలో మంత్రి నారాయణ పర్యటన

**విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** మలేషియాలో మంత్రి నారాయణ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. మలేషియాలో ఘన వ్యర్థాల నిర్వహణ, తక్కువ ధరలో ఇళ్ల నిర్మాణం వంటి ప్రాజెక్టుల్లో అమలు చేస్తున్న అత్యుత్తమ పద్ధతులను మంత్రి అధ్యయనం చేస్తున్నారు. సెలాంగోర్ రాష్ట్రంలోని బుకిత్ తగర్ ఎన్విరో పార్క్‌ను మంత్రి నారాయణ సందర్శించారు. మలేషియాలో అతిపెద్ద శానిటరీ ల్యాండ్ ఫీలింగ్ ప్రాంతంగా బుకిత్ తగర్ పేరొందింది. ఘన వ్యర్థాలను పర్యావరణానికి హాని లేకుండా శాస్త్రీయ పద్ధతిలో పూడ్చిపెట్టే విధానాన్ని మంత్రి అధ్యయనం చేశారు. భూమి, నీరు కలుషితం కాకుండా వ్యర్థాల నిర్వహణ ఏ విధంగా చేస్తున్నారో మంత్రికి అధికారులు వివరించారు.

# ఐపిఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ పొడిగింపు

**విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపిఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్ సెప్టెంబర్ 4 వరకు పొడిగించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఓ కేసులో విశాల్ గున్నిపై ఆరోపణలున్నాయి. అభియోగాలు ఎదుర్కొంటూ సస్పెండైన సంగతి తెలిసిందే. ఈకేసులో 2024 సెప్టెంబర్ నుంచి విశాల్ గున్ని సస్పెన్షన్‌లో ఉన్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో విషాదం

- తల్లీ ఇద్దరు చిన్నారుల ఆత్మహత్య • పలాస రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన



**పలాస, కోటబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), జూన్ 19 ప్రభాతవార్త:** ఇద్దరు చిన్నారులతో కలిసి ఓ తల్లి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడిన హృదయ విదారక ఘటన పలాస రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. మృతులను శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం తర్లిపేట పంచాయతీ చలమయ్యపేట గ్రామానికి చెందిన గేదెల పూజిత (35), ఆమె కుమారుడు కుశాంత్ (8), కుమార్తె దీక్షిత (6)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న కోటబొమ్మాళి ఎస్సై వంగపండు సత్యనారాయణ వారి నివాసానికి వెళ్లి ఘటనకు గల కారణాలపై ఆరా తీశారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గేదెల పాపమ్మ కుమారుడు వెంకటి, కోడలు పూజిత, వారి పిల్లలు కుశాంత్, దీక్షితతో కలిసి గత కొంతకాలంగా కుటుంబ పోషణ నిమిత్తం విజయవాడలో నివసిస్తున్నారు. ఇటీవల పిల్లలకు వేసవి సెలవులు రావడంతో స్వగ్రామమైన చలమయ్యపేటకు వచ్చారు. ఈ క్రమంలో వెంకటి తల్లి పాపమ్మ అనారోగ్యంతో మంచానికే పరిమితమై ఉండటంతో, తాను పనుల నిమిత్తం విజయవాడకు వెళ్లి వస్తానని, ఇంటి వద్ద ఉండి తన తల్లిని చూసుకోవాలని భార్య పూజితకు చెప్పాడు. అయితే తాను గ్రామంలో ఉండలేనని, విజయవాడకు వచ్చేస్తానని పూజిత భర్తకు ఫోన్‌లో తెలిపింది. ఈ విషయంలో దంపతుల మధ్య మాటామాట పెరిగింది. దీంతో పూజిత తన పుట్టింటి గ్రామమైన భావనపాడుకు వెళ్తానని చెప్పి గురువారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు పిల్లలను వెంట తీసుకుని చలమయ్యపేట నుంచి బయలుదేరింది. ఈ విషయాన్ని వెంకటి తన అత్త అన్నపూర్ణకు తెలియజేయగా, తమ కుమార్తె, మనవళ్లు ఇంటికి రాలేదని ఆమె తెలిపింది. అనంతరం గురువారం సాయంత్రం అన్నపూర్ణ కుటుంబ సభ్యులతో కలిసి చలమయ్యపేటకు వచ్చి, పూజిత, పిల్లల ఆచూకీ కోసం గాలించినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. అయితే భావనపాడుకు వెళ్తానని చెప్పి బయలుదేరిన పూజిత, ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని పలాస రైల్వే స్టేషన్‌కు చేరుకున్నట్లు తెలుస్తోంది.

గురువారం రాత్రంతా పిల్లలతో అక్కడే గడిపిన ఆమె, శుక్రవారం ఉదయం ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడింది. ఇద్దరు పిల్లలతో కలిసి పూజిత మృతి చెందిన వార్త శుక్రవారం ఉదయం గ్రామంలో దావానంలా వ్యాపించింది. ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే ఆ తల్లి, పిల్లలు ఒక్కసారిగా మృతి చెందారన్న వార్తను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. ముద్దుముద్దుగా ఉండే చిన్నారులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడంతో గ్రామమంతా శోకసంద్రంగా మారంది. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుపతిలో వైభవంగా మహాలక్ష్మీ దీప పూజ

**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణి శుక్రవారం మహాలక్ష్మీ ్మ దీప పూజ జరిగింది.


కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన **కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో** బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా **25.06.2026 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం వేసి** వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్ర.సం. | ఖతా నెంబర్లు | ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| **గుంటూరు బృందావన్ గార్డెన్స్ బ్రాంచ్ (13276), గుంటూరు జిల్లా, ఫోన్: 9440905117 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0013276** | | | |
| 1. | 164089863840 | మురికూడి మల్లిక, తండ్రి: జేమ్స్, హెచ్ నెం.4-62, కొత్తరెడ్డిపాలెం, చేబ్రోలు, ఆంధ్రప్రదేశ్-522235 | 6.00 గ్రా |
| **పర్చూరు బ్రాంచ్ (6755), బాపట్ల జిల్లా, ఫోన్: 8331015479 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం. 209272434, IFSC: CNRB0006755** | | | |
| 2. | 180150386400 | నీలవు అంజేశ్వరి, 9-257, నెహ్రూ కాలనీ, పర్చూరు గ్రామం మరియు పర్చూరు మండలం, ఆంధ్రప్రదేశ్. | 24.00 గ్రా |

**వేలం నియమనిబంధనలు:** (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా రుణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల **తేది.25.06.2026 గురువారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 3.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3)** వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును **తేది.24.06.2026 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు** చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. **(7) మరిన్ని వివరములకు ఫోన్: 99481 82222 నంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.**

తేది : 19.06.2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



Ref B1/25/2026 dt.17.06.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం.VII**

(2013వ సంవత్సరము 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు పోలవరం మండలం సింగన్నపల్లి గ్రామం, ఏలూరు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం అంతిర్వేధిగూడెం గ్రామములో అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు(భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంను అనుసరించి సంబందిత వ్యక్తులనుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూల్డు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థవారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2025-26 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంను అనుసరించి చేయుబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు(భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమండ్రి వారు 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్డు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనములకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాశితులు పోలవరం మండలం సింగన్నపల్లి గ్రామం, ఏలూరు జిల్లా నిర్వాశితులకు భూమికి భూమి కేటాయించు నిమిత్తం ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం అంతిర్వేధిగూడెం గ్రామములో అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ఏలూరు మండలం: బుట్టాయిగూడెం గ్రామం : అంతిర్వేధిగూడెం

| వ. సంఖ్య | సర్వే నెం. | వివరణ | మొత్తం విస్తీర్ణం | భూసేకరణ క్రింద విస్తీర్ణం | సంబంధించిన అసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | సరిహద్దులు: దక్షిణం | సరిహద్దులు: తూర్పు | సరిహద్దులు: పడమర | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 752 | స.పుంజ | 6.74 | 5.13 | మద్దిపాటి రాంబాబు తండ్రి భాస్కర రావు | రి.సం.నె. 748 | బుట్టాయిగూడెం గ్రామము | రి.సం.నె. 758 | రి.సం.నె. 749, 751 | వెదురు పొదలు- 19 తాడి- 11 టేకు- 4 జామాయిల్- 19 మామిడి- 7 ఎర్ర చందనం- 5 సండ్ర- 1 బోర్లు- 2 |
| 2 | | | | 1.61 | మద్దిపాటి సీతారామయ్య తండ్రి వెంకటేశ్వరరావు | | | | | -- |
| 3 | 753 | స.పుంజ | 11.19 | 4.20 | మద్దిపాటి హనుమంతరావు తండ్రి ప్రసాదరావు | రి.సం.నె. 748 | బుట్టాయిగూడెం గ్రామము | రి.సం.నె. 754 | రి.సం.నె. 752 | -- |
| 4 | | | | 3.20 | మద్దిపాటి కృష్ణ తండ్రి వెంకటేశ్వరరావు | | | | | -- |
| 5 | | | | 2.20 | మద్దిపాటి చంద్రరావు తండ్రి వెంకటేశ్వరరావు | | | | | -- |
| 6 | | | | 1.59 | మద్దిపాటి సీతారామయ్య తండ్రి వెంకటేశ్వరరావు | | | | | -- |
| మొత్తం | | | | 17.93 | | | | | | |

ఈ భూముల ప్లాను శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రదాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచటమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకొనవచ్చును. చట్టములో అంశములను అనుసరించి, ఈ ప్రతిపాదిత భూసేకరణ జరిగిన ఆర్ అండ్ ఆర్ గ్రామము నందు నూతన భూసేకరణ మరియు పునరావాస పునఃస్థాపన న్యాయమైన, పారదర్శక నష్టపరిహారం పొందే హక్కు చట్టం, 2013 అనుసరించి ఇంటింటికి వెళ్ళి సర్వే జరిపి ఇందు అర్హులైన నిర్వాశిత కుటుంబములు గాని, ప్రభావిత కుటుంబములు లేవని నివేదిక ఆధారంగా నిర్ధారించడమైనది.

బొగ్గుగనులు, ఇనుప రాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గానీ లేదా ఒక ప్రత్యేక భాగములో గానీ ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ చేయవలెను.

**కె.సతీష్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
కుడి ప్రధాన కాలువ యూనిట్ - 1,
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కొవ్వూరు

**వి.అభిషేక్** ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

20-6pg4_20-6pg4.qxd 19/Jun/26 10:49 PM Page 1



వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

న- పాస్కల్

# సంతకాలైపోయాయి..ఇక!


ప్రస్తుతానికైతే యుద్ధం ముగిసినట్లే. కానీ పశ్చిమాసియా మరోసారి రక్తసిక్తమయ్యే పరిస్థితులు పున మూలాలు ఎవరు చెల్లింపకోవాలో నిర్దిష్ట పరిష్కారాలు దొరక్కుండా అయిందంటే తాజా యుద్ధ విరమణకే చెల్లింది. చింత చచ్చినా పులుపు చావదంటారు. శరీరంలో చేవ చచ్చినా, చచ్చి చెడి రాజీ కోసం ఇరాన్ కాళ్లావేళ్లా పడి బతుకు జీవుడాని అనిపించే ఒప్పందంతో బయటపడినా, శ్వేతసౌధాధిపతి డొనాల్డ్ ట్రంప్ 'పరిస్థితి అలాగే ఉంది' 'అతడికేల యుద్ధామలరాని తెరిచే వాదన' రీతిలో 'యుద్ధము- శాంతి' అనగానే ఉవ్విళ్లూరే ఆయన తాజాగా కింద పడ్డా తానే గెలిచానంటున్నారు. జరిగిందేదో జరిగింది. అయిపోయిందేదో అయిపోయింది. అని సరిపెట్టుకునే వాడు కాదాయన. ఇరాన్‌పై తాను మెత్తపడ్డానని అనుకునే వారు 'ఫూల్స్' అని సరిపెట్టేసుకున్నారు. దాంతో ఆయన అహం తీరినట్లుంది. ఎవరేమన్నా, ఎవరేమనుకున్నా సంతకాల తతంగం పూర్తయిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఇరాన్ అమెరికాల మధ్య శాంతి ఒప్పందంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం నుంచి బయటపడేందుకు మార్గం సుగమమయినందుకు ఎల్లెడలా ప్రజలు సంతోషపడ్డున్నారు. కనుచూపు మేరలో పరిస్థితులు చక్కబడి నిత్యావసర వస్తువులపై పడిన అధిక రవాణా భారం తగ్గుతుందని ఆశిస్తున్నారు. అందుకు వడివడిగా ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయనే చెప్పాలి. ఇరాన్ ఓడరేవులపై నౌకాదళ దిగ్బంధాన్ని అమెరికా తొలగించింది. అమెరికాతో ఇరాన్ సంక్షిప్త స్థాయిలో తాత్కాలిక అవగాహన ఒప్పందమే కుదుర్చుకుంది. హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు రానున్న 60 రోజుల పాటు రవాణా రుసుములుండవు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకం చేసిన స్వల్ప వ్యవధిలోనే మూడు సౌదీ అరేబియా ట్యాంకర్లు, నౌకలు హార్ముజ్ జలసంధిని దాటాయన్న సమాచారం స్వాగతించదగినదే. మధ్యప్రాచ్య గల్ఫ్‌లో నిలిచిన నౌకలు గమ్యం చేరితే 85 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురు ప్రపంచ దేశాలకు అందనుంది. ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలు ఎత్తివేతతో చమురు సరఫరా మెరుగుపడి వాటి ధరలు తగ్గుముఖం పడతాయి. యుద్ధ సమయంలో వివిధ సందర్భాల్లో, వివిధ దేశాల్లో, వివిధ ప్రధాన సంస్థలు విధించిన ఆంక్షలన్నీ ఒక్కటొక్కటిగా ఎత్తివేస్తున్నారు. కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ తమ ఆయిల్ ఫీల్డ్‌లను ఉత్పత్తికి సిద్ధం చేస్తోంది. హార్ముజ్‌పై ఇరాన్ గుత్తాధిపత్యానికి ఎలాంటి ఇబ్బంది కలుగని విధంగానే ఒప్పందంలో అంశాన్ని చేర్చుకోగలిగారు. అమెరికా, ఇరాన్ అవగాహనలోని 14 అంశాల ఒప్పందానికి ఇస్లామాబాద్ మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ బిట్వీన్ ది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అండ్ ద ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్' అని పేరు పెట్టారు. ఇది దులో లెబనాన్‌ను ఒప్పందంలో భాగం చేసినా ఇజ్రాయెల్ 'ఒట్టు తీసి గట్టు మీద' పెట్టింది. తాజా ఒప్పందం అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు పెద్దఊరటనిచ్చే విషయం అనుకుంటున్నారు. కాని అలా ఒప్పందం అమల్లోకి వచ్చిన అతిస్వల్ప వ్యవధిలో ఇజ్రాయెల్, లెబనాన్‌పై కాలుదువ్వుతోంది. ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 16 మంది మృతి చెందారు. దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగిస్తోంది. లెబనాన్ అంశం కూడా తాజా ఒప్పందంలోని అంశాలే. మరి ఒప్పందం భవిత ఏమిటో ట్రంపే తేల్చాలి. అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసి తక్షణ అమల్లోకి ప్రవేశించిన అమెరికా ఇరాన్‌లు ఎవరి ధీమాతో వారు ఉత్తర బీరాలు పలుకుతున్నాయి. సంధి ఒడంబడికల్లో ఎన్ని అమలవుతాయి, ఎన్ని ఉల్లంఘనలకు గురవుతాయన్నది సందర్భంలో పడినప్పుడు పర్యవసానాల మాటేమిటో ఆలోచించాల్సిన అవసరం ఉంది. నష్టపోతే తాత్ అని ఇరాన్‌పై బాంబులు తప్పవని ట్రంప్ బహిరంగంగానే హెచ్చరికలు చేశారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7సదస్సులో ట్రంప్ చేసిన వ్యాఖ్యలివి. నిజంగా సంధికుదిరినాని ఉభయ పక్షాలూ గౌరవించే పరిస్థితి ఉంటే ఇలాంటి వ్యాఖ్యలు రాకూడదు. వచ్చే సాయి అంతేకాదు ఉల్లంఘనలు కూడా జరిగిపోతున్నాయి. ఇలాంటి పరిణామాలు పశ్చిమాసియాను ఏ దిశగా తీసుకెళ్తాయో గమనించాల్సిందే. ఇదే తరుణంలో అమెరికన్ ఇంటెలిజెన్స్ విడుదల చేసిన నివేదికను బట్టి చూస్తే ఇరాన్ యుఎస్ స్నేహ బంధం ఎంతకాలం నిలిచి ఉంటుందో చెప్పలేం. అంటే 'అణు'మానాలతో కొనసాగుతున్న ప్రయాణానికి మరికొన్ని అనుమానాలు వైరానికి ఊపిరిపోస్తున్నట్లే ఉంది. హార్ముజ్ జలసంధిపై ఇరాన్ నియంత్రణ అణ్వాయుధం కంటే శక్తివంతమైనదని యుఎస్ ఇంటెలిజెన్స్ చెబుతోంది. అది నిజమే. అమెరికాను ఎదిరించేందుకు ఏమాత్రం సత్తాలేని ఇరాన్ అమెరికా దాడాపు దాసోహం చేసుకోలేదు కూడా. ఇరాన్ పవర్ అదే. అందువల్లేమో ట్రంప్ కూడా యూటర్న్ తీసుకునేందుకు వీలైన వాక్యాలతో ముందస్తు హెచ్చరికలు చేసినట్లుగానే ఉంది. కాగా ఐరాస భద్రతా మండలి నిబంధనలకు లోబడి ఈ ఒప్పందం కుదుర్చుకోవాలనే సూత్రప్రాయమైన నిర్దేశకాలను పొందుపరుచుకున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్ నిర్ణయమే కొనసాగింపు కాగలదు. చిల్లర పేచీల నెవరు తీరుస్తారన్న ప్రశ్నకు ట్రంప్ తానే గార్డియన్ అంటున్నారు. ఒకే ఒక్క భరోసా సమాధానమిచ్చింది ఎదురు చూడాలి. లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సిందేనని అమెరికా అధ్యక్షుల వారే తేల్చారు.

దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



బి.ఆర్ అంబేద్కర్

మానవత్వాన్ని మించింది ఈ లోకంలో లేదు. మానవత్వం ఒక సముద్రం. అందులో రెండు చుక్కలు మలినం కలిసినంత మాత్రాన సముద్రం చెడిపోదు.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు

### ముఖ్యమంత్రి గారూ ఇదేనా మీ పాలన?

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో 20 సంవత్సరాలక్రితం దళితుల అస్సైన్డ్ భూములక్రమించి కల్కి గోల్డెన్ టెంపుల్ కట్టారు. కలెక్టరు నోటీసు ఇచ్చినా కల్కి కోర్టుకు వెళ్లారు. రెండు సంవత్సరాల క్రితం హైకోర్టు కల్కి పిటిషన్‌ను కొట్టేసింది. వెంటనే దళితులు వెళ్లి మా భూములు మాకు అప్పగించండి అని తిరుపతి కలెక్టర్‌ను, వరదయ్యపాలెం తహశీల్దారును కలవడం జరిగింది. కలెక్టరే మాస్తున్నారు. తహశీల్దార్ మాత్రం ఏలో అంటూ నాలుగులు అడుతున్నాడు. ముఖ్యమంత్రి గారూ మీరేమో భూములాక్రమిస్తే జైలుకు పంపుతాం అంటున్నారు. ఉత్తుత్తి ప్రగల్భాలుగా మీమాటలు మిగిలిపోతున్నాయి. మీ మాటలను అధికారులు పట్టించుకోవడం లేదు. పాలకుల మీద చర్యలు తీసుకోండి. ఇంకా ఎన్నాళ్ళు? హైకోర్టు కల్కి కేసును హైకోర్టు కొట్టేసింది. తరువాత కేసు ఉపసంహరించుకున్నారు. దళితులభూములు దళితులకు అప్పగించాల్సిన బాధ్యత జిల్లా అధికారులది.

- నాన్న వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### మనుషుల్లో మార్పు రావాలి

మనం, మన ఇల్లు వచ్చిగా వుంటే చాలు, మన చుట్టూ వున్న వారితో, పరిసరాలతో మనకు పని లేదు అనుకునే వాళ్ళు చాలామంది వున్నారు. వీళ్లు చదువుకోలేని అజ్ఞానులు అంటే అదీ కాదు. బాగా చదువుకున్నవాళ్ళే! మన ఇల్లు, గేటువరకే మనదని, దాని తర్వాత ప్రాంతం మనవి కాదని మన ఇంట్లో చెత్త చెదారాన్ని అక్కడ పడేస్తే, క్రిమికీటకాలు చేరి మన ప్రక్కవాళ్ళతో పాటు మనల్ని కుట్టి రోగాలను పుట్టిస్తాయని తెలుసు. అయినా వాళ్ళ పద్ధతి మార్చుకోరు. మనం తిరిగే ప్రతి ప్రాంతం మనదే అనుకుని పరిశుభ్రంగా వుంచడానికి ప్రయత్నించాలి. మన చుట్టూ వున్న పరిసరాల గురించి ఆలోచించాలంటే, ముందు మన మనసులో ఎలాంటి మాలిన్యాలు లేకుండా పరిశుభ్రంగా వుంచుకోవాలి.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నిధులను విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయి నిధులను సకాలంలో విడుదల చేయక పోవడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై వత్తిడి చేయడం వల్ల ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత లేని విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే ప్రమాదం ఉంది.

- బి. కృష్ణయాదవ్, హైదరాబాద్

### ఆర్‌టిఐ వ్యవస్థను బలోపేతం చేయాలి

భారత ప్రజాస్వామ్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) 21 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో ఈ చట్టం కీలకపాత్ర పోషించింది. అవినీతి వ్యవహారాలను వెలికితీయడం, ప్రజానిధుల వినియోగాన్ని పర్యవేక్షించడం, ప్రభుత్వ నిర్ణయాలపై సమాధానాలు రాబట్టడం వంటి అంశాల్లో ఆర్‌టిఐ శక్తివంతమైన ఆయుధంగా నిలిచింది. అయితే ప్రస్తుతం ఈ చట్టం అమలులో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. దేశవ్యాప్తంగా సమాచార కమిషన్లలో 4.1లక్షలకుపైగా అప్పీలు పెండింగ్‌లో ఉండగా, ఒక్క ఏడాదిలోనే 2.4 లక్షల కొత్త కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సమాచారం ఇవ్వడంలో ఆలస్యం లేదా నిరాకరణ ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ఆర్టీఐ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే పెండింగ్ కేసుల వేగవంతమైన పరిష్కారం,

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అక్రమ దత్తతలను అరికట్టాలి

తెలుగు రాష్ట్రాల్లో దత్తత పేరిట సాగుతున్న శిశు విక్రయాలను అడ్డుకోవడం సామాజికబాధ్యత. జీవితకాలంలో వెలుగు చూస్తున్న అక్రమ దత్తతలు, శిశు విక్రయ ముఠాల ఉదంతాలు ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతున్నాయి. సంతానలేని దంపతుల ఆరాటాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని దళారులు వ్యాపారం చేస్తున్నారు. సాంకేతికతను వాడుకుంటూ రహస్య సంప్రదింపుల ద్వారా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పిల్లల దత్తతకు చట్టబద్ధమైన మార్గం ఒక్కటే. కేంద్ర ప్రభుత్వ సంస్థ కారా మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ఈ ప్రక్రియ జరగాలి. అక్రమ దత్తతలను అనుమతిస్తే బాలల అక్రమ రవాణా విపరీతంగా పెరిగిపోతుంది.

- కె.రామారావు, హైదరాబాద్

### పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

పశ్చిమాసియా యుద్ధ ఘర్షణ కేవలం ఆ ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచ ఆర్థికవ్యవస్థ గుండెకాయను తాకుతున్నాయి. ఈ పరిణామాలు నేడు ప్రతి దేశ వంటింటి బడ్జెట్‌ను, సామాన్యుడి రవాణా ఖర్చులను ప్రభావితం చేస్తున్నాయి. సాధారణ చమురు నిల్వలు నిలిచిపోవడంతో సహజ వాయువు, చమురు ధరలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్కసారిగా పెరిగాయి. భవిష్యత్తులో రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి సంకేతం.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి... ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సకాలంలో ప్రచురణకు అనుమతించాలని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# విస్తరిస్తున్న వికృత క్రీడ!

**దేశంలో ఈ రాక్షస క్రీడ చాపకింద నీరులా విస్తరిస్తూనే ఉన్నది. సంఘటనలు జరిగినప్పుడు పోలీసుల హడావుడి, నాలుగైదు రోజుల పాటు నేతల పత్రికా ప్రకటనలు, ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఈ రాక్షసక్రీడ ఇంత వికృత రూపం దాలుస్తున్నా నిందితులను సాక్ష్యాలతో న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారంటే ఏమనుకోవాలి. ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న వింత పశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికైనా తీరుతుందా? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవాలి. ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి మాటలతో కాకుండా చర్యల ద్వారా తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ర్యాగింగ్ భూతాన్ని దేశం నుంచి పారద్రోలగలుగుతాం. చట్టాన్ని అమలు చేసే చిత్తశుద్ధి లేనప్పుడు, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయలేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, అన్నీ నిష్ప్రయోజనమే.**

దామెర్ల సాయిబాబ

ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని పాలకులు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి కూడా వెనుకాడడం లేదు. ఇంతకాలంగా ఇంతలా కొనసాగుతున్న ర్యాగింగ్ కారకులపై పాలకులు నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు స్పష్టమైన సాక్ష్యాధారాలతో వెలుగు చూసినప్పుడు కూడా వాటిని న్యాయస్థానం ముందుబెట్టి నిందితులకు శిక్షలు వేయించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమవుతున్నది. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలేందుకు తీసుకువచ్చిన చట్టం, నిబంధనలు, నియమించుకున్న కమిటీలు అన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. చట్టాలకు సామాన్యులు లోకువ అయితే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నట్లు కారకులు ఏదో రకంగా బయటపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ర్యాగింగ్‌ను నిరోధించడానికి ఏర్పాటు చేసిన కమిటీల్లోని సభ్యులు, కాలేజీల యాజమాన్యాలు సంఘటనలు వెలుగు చూడకుండా చేస్తున్నారు. కాలేజీలకు చెడ్డపేరు వస్తుందనే భయంతో పెదవులు విప్పడంలేదు. అందుకే ఎన్నో దారుణ సంఘటనలు వెలుగు చూడడం లేదు. ర్యాగింగ్ అనండి, వేధింపులు అనండి, టార్చర్ అనండి వీటి కారణంగా ఎందరో విద్యార్థినీవిద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న ఉస్మానియా వైద్య కళాశాల వసతి గృహంలో కొందరు సీనియర్లు ర్యాగింగ్ పేరుతో జూనియర్లపై ర్యాగింగ్ చేసిన ఉదంతం వెలుగు చూసింది. ర్యాగింగ్ చేయొద్దని కొందరు సీనియర్లు చేసిన సలహాలు పెడచెవిన పెట్టడమే కాదు వారిపై దాడి చేసిన సంఘటనతో మొత్తం బయట పడింది. ఈ విషయం వెలుగు చూడకుండా చేయాలనే ప్రయత్నాలు ఫలించలేదు. ఎట్టకేలకు పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసు నమోదు చేసి డజను మంది సీనియర్లపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొన్నారు. కాలేజీ యాజమాన్యం ఆ పన్నెండు మందిని ఆరు నెలల పాటు సస్పెండ్ చేసింది. వాస్తవంగా ఎంతో కాలంగా ఈ ర్యాగింగ్ కొనసాగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. ఈ నెల ఎనిమిదో తేదీన పధ్నాలుగు మంది బిడిఎస్‌కు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థులను చివరి సంవత్సరం విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో మానసిక ఒత్తిడికి గురి చేస్తుండగా గమనించిన ఇంటర్న్‌షిప్ చేస్తున్న కొందరు సీనియర్లు అడ్డుకున్నారు. ఈ విషయం కాలేజీ యాజమాన్యం దృష్టికి వెళ్లడంతో మరుసటి రోజు సమావేశం నిర్వహించి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే తమపై ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా భావించిన ర్యాగింగ్ చేసిన నిందితులు మళ్లీ ఈ నెల 11వ తేదీన మరోసారి జూనియర్లపై తమ ప్రతాపం చూపారు. దీంతో పరిస్థితి చేతులు దాటుతుండడంతో యాజమాన్యం ఈ నెల 16న సుల్తాన్ బజారు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని ర్యాగింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణకు

### ఒక్క మాట

గురైన పన్నెండు మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నట్లు సంబంధిత డిసిపి వెల్లడించారు. వారందరిని ఆరు నెలలపాటు సస్పెండ్ చేసినట్లు ప్రిన్సిపల్ ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ ర్యాగింగ్ భూతం విస్తరిస్తూనే ఉంది. మొన్న ఆ మధ్య గుజరాత్‌లోని పాటణ్ జిల్లాలో ఒక వైద్య కళాశాలలో కొందరు సీనియర్లు జూనియర్ విద్యార్థినిని మూడుగంటలపాటు నిలబెట్టి పైశాచిక ఆనందం పొందడంతో ఆ విద్యార్థి అపస్మారక స్థితిలోకి వెళ్లిప్రాణం విడిచారు. తెలంగాణలోని ఖమ్మంలోని ఒకవైద్య కళాశాలలో కొత్తగా చేరిన వైద్య విద్యార్థినిని తన హెయిర్ స్టైల్ బాగాలేదంటూ సీనియర్లు ర్యాగింగ్ చేశారు. ఆ విషయం తెలుసుకున్న బాధ్యత కలిగిన ఒక ఉద్యోగి సీనియర్లను మందలించడానికి బదులు జూనియర్లపై ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆ విద్యార్థికి గుండు కొట్టించేప్రయత్నం చేసి పవిత్ర వృత్తికే కళంకం తెచ్చారు. గతంలో ఎంతో మంది ఈర్యాగింగ్ కారణంగా తనువులు చాలించిన సందర్భాలున్నాయి. మరెందరో ఏకంగా విద్యా భ్యాసానికి స్వస్తి చెప్పిన సంఘటనలు కూడా చోటు చేసు కున్నాయి. ఈ ర్యాగింగ్ అనేది ముందుగా కేవలంమెడికల్, ఇంజినీరింగ్ వంటి ప్రొఫెషనల్ కళాశాలల్లో 19వ శతాబ్దం ఆరంభంలో మొదలైనట్లు చెప్తారు. ఇది రానురాను అన్ని కాలేజీలకు విస్తరించింది. ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్‌ను ఊహించుకుంటూ కాలేజీల్లోకి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు, భయం పోగొట్టి నలుగురితో కలిసి మెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయ వినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఆ తర్వాత శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనా రహితంగా చేస్తున్న ఈర్యాగింగ్‌ను లేత మనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీలసాహిత్యం, నీలిచిత్రాలు, మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్ఠకు చేరింది. దేశవ్యాప్తంగా ఇప్పటికే ఎంతోమంది మెరికల్లాంటి విద్యార్థులు బలైపోయారు. మరెందరో ర్యాగింగ్‌కు భయపడి ఏకంగా చదువులకే స్వస్తి చెప్తున్నారు. రికార్డుల పరంగా కొంతమేరకు తగ్గినట్లు కన్పిస్తున్నా చాలావరకు వెలుగు చూడడం లేదేమోనని పిస్తున్నది. ఈ ర్యాగింగ్‌ను అదుపు చేయడానికి ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. పటిష్టమైన చట్టాన్ని తీసుకువచ్చారు. జరిమానాలతోపాటు జైలు శిక్షలు కూడా విధించే చట్టాన్ని ప్రవేశపెట్టినా ఫలితం లేకుండాపోతున్నది. వీటన్నింటికి మించిర్యాగింగ్ చేసిన విద్యార్థులను ఆయా విద్యాసంస్థల నుండి సస్పెండ్ చేయడమేకాదు వారిని మరో చోట ఎక్కడా చేర్చుకోరాదని కూడా చట్టంలో చాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఈచట్టం వచ్చిన తర్వాత ర్యాగింగ్ కనుమరుగవుతుందని పాలకులు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించారు. కానీ చేసిన చట్టాలను అమలు చేసే త్రికరణశుద్ధి ప్రభుత్వానికి లోపించడం వల్లనే చట్టం వచ్చినప్పుడు కొంత భయం ఏర్పడినా ఆతర్వాత క్రమేపీ యధాస్థితికి చేరుకున్నదనే చెప్పొచ్చు. అందుకే దేశంలో ఈ రాక్షసక్రీడ చాపకింద నీరులా విస్తరిస్తూనే ఉన్నది. సంఘటనలు జరిగినప్పుడు పోలీసుల హడావుడి, నాలుగైదు రోజులపాటు నేతల పత్రికా ప్రకటనలు, ఆతర్వాత మరిచిపోతున్నారు. ఈ రాక్షసక్రీడ ఇంత వికృతరూపం దాలుస్తున్నా నిందితులకు సాక్ష్యాలతో న్యాయస్థానం ముందు నిలబెట్టి శిక్షలు వేయించలేకపోతున్నారంటే ఏమనుకోవాలి. ప్రాణ సమానంగా పెంచుకున్న తమబిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృతచేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్నిఊహించగలమా? అదిఎప్పటికైనా తీరుతుందా? పాలక పెద్దలు ఇప్పటికైనా మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా చర్యలుతీసుకోవాలి. ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి మాటలతోకాకుండా చర్యల ద్వారా తిరుగులేని హెచ్చరికలు అందించాలి. అప్పుడే ర్యాగింగ్ భూతాన్ని దేశంనుంచి పారద్రోలగలుగుతాం. చట్టాన్ని అమలు చేసే చిత్తశుద్ధిలేనప్పుడు, త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయలేనప్పుడు ఈ చట్టాలు, చర్చలు, అన్నీ నిష్ప్రయోజనమే. ●

# శరణార్థులకు కనీస మానవ హక్కులు వర్తించవా!

బి. మధుసూదన్

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణు కోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులు లేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరే వారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందిన వారు, ఏ దేశానికి చెందని వారు, అనేక ఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరిన వారందరూ శరణార్థుల జాబితాలోకి వస్తారు. శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏటా 20 జూన్ రోజున ప్రపంచ శరణార్థి దినోత్సవాన్ని 2001 నుంచి పాటించడం జరుగుతోంది. మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారిలో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2026 ప్రపంచ శరణార్థి దినోత్సవం ఇతివృత్తంగా 'అందరు సురక్షితంగా ఉండే వరకు శరణార్థులకు సంఘీభావం ప్రకటిద్దాం' అనే అంశాన్ని నిర్ణయించారు. 2026 శరణార్థి వారం ఇతి వృత్తంగా 'సూపర్ పవర్‌గా పౌర సమాజం' అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించవద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీసమానవ



హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారి జీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారి పట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి. భారత్‌లోకి శ్రీలంక, మయాన్మార్, అఫ్ఘానిస్థాన్, టిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేల మంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రోహింగ్యాలు, టిబెటన్లు, చక్మాహజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్నిసార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా అవుతున్నారు. 2022 వివరాల ప్రకారం, భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రోహింగ్యాలు కూడా శరణార్థులు నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7 శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87 శాతం శరణార్థులు అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినోత్సవ వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సహానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి. ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల

# ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత నేతిబీర చందమేనా?



పాపని నాగరాజు

అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎన్నికను చెల్లదని 1975 జూన్ 12న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జగ్మోహన్ లాల్ సిన్హా ప్రకటించారు. మన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అది ఒక అసాధారణ ఘట్టం. దేశ అత్యున్నత రాజకీయ నాయకురాలి అధికారాన్ని ఒక న్యాయమూర్తి తీర్పు ప్రశ్నించింది. అనంతర రాజకీయ పరిణామాలు ఎమర్జెన్సీకి దారితీశాయి. ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయంగా నిలిచినా, అలహాబాద్ హైకోర్టు తీర్పుమాత్రం ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రతకు చారిత్రక నిదర్శనంగా మిగిలిపోయింది. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు మాత్రమే సరిపోవు. అధికారాన్ని ప్రశ్నించగల, నియంత్రించగల, రాజ్యాంగ పరిమితుల్లో ఉంచగల సంస్థలు కూడా అంతే అవసరం. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థ, దర్యాప్తు సంస్థలు, సమాచార వ్యవస్థలు, ఇవన్నీప్రభుత్వానికి అనుబంధ విభాగాలు కాదు. ప్రజాస్వామ్య సమతుల్యతను కాపాడే రాజ్యాంగబద్ధ వ్యవస్థలు. అయితే గత కొన్నేళ్లుగా ఈ సంస్థల స్వతంత్రతపై దేశవ్యాప్తంగా చర్చజరుగుతోంది. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజ సంస్థలు, మాజీ ఎన్నికల కమిషనర్లు ఆందోళనలు వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణ, ఎన్నికల నిబంధనల అమలు, అధికార పక్షం ప్రతిపక్షాల పట్ల వ్యవహరించే తీరుపై ప్రశ్నలు లేవనెత్తబడ్డాయి. దర్యాప్తు సంస్థలైన ఈడీ, సీబీఐల విషయంలో కూడా ఇలాంటి విమర్శలే వినిపిస్తున్నాయి. అవినీతి నిరోధక చర్యలు అవసరమే అయినప్పటికీ, ఈ సంస్థల చర్యలు ప్రతిపక్ష నేతలపైనే ఎక్కువగా కేంద్రీకృతమవుతున్నాయనే అభిప్రాయం దేశ రాజకీయ చర్చలో పదేపదే వ్యక్తమవుతోంది. అధికార పక్షానికి చేరిన కొందరు నేతలపై విచారణల వేగం మారడం వంటి పరిణామాలు ఈ విమర్శలకు మరింత బలం చేకూర్చాయి. అన్నింటికంటే ముఖ్యమైనది న్యాయవ్యవస్థ. ఎందుకంటే మిగతా అన్ని వ్యవస్థలు విఫల మైనా ప్రజాస్వామ్యానికి చివరి ఆశ్రయం న్యాయస్థానాలే. అయితే ఇటీవలి కాలంలో న్యాయవ్యవస్థ స్వతంత్రతపై కూడా ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి. న్యాయమూర్తుల నియామకాల వ్యవహారం, కీలక రాజకీయ కేసుల విచారణ సమయం, ఎన్నికల బాండ్ల వ్యవహారం, ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన విచారణ, పౌరహక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛలకు సంబంధించిన కొన్ని కేసుల పరిణామాలు దేశంలో విస్తృత చర్చకు దారితీశాయి.



యూఏపీఏ కింద అరెస్టయిన కార్యకర్తలు, భీమా కోరేగావ్ కేసు నిందితులు, రాజకీయ అసమ్మతిని వ్యక్తం చేసిన వ్యక్తుల దీర్ఘకాల నిర్బంధం వంటి అంశాలపై పౌరహక్కుల సంఘాలు వ్యక్తం చేసిన ఆందోళనలు కూడా ఈ చర్చలో భాగమయ్యాయి. ఎమర్జెన్సీ అనంతరం మన దేశ ప్రజాస్వామ్యం కొన్ని కీలక పాఠాలు నేర్చుకుంది. అధికారాన్ని ఒకే వ్యక్తి లేదా ఒకే కేంద్రంలో కేంద్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర మని దేశం గుర్తించింది. అందుకే 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఎమర్జెన్సీ అధికారాలపై కొన్ని పరిమితులు విధించబడ్డాయి. ప్రాథమిక హక్కులకు అదనపు రక్షణలు కల్పించబడ్డాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికార కేంద్రీకరణను నియంత్రించే ప్రయత్నాలు జరిగాయి. అయితే చరిత్రలో తరచుగా జరిగే విధంగానే, ఒక దశలో అధికార దుర్వినియోగాన్ని నిరోధించేందుకు రూపొందించిన వ్యవస్థలనే తరువాతి పాలక వర్గాలు తమ అవసరాలకు అనుగుణంగా మలుచుకునే ప్రయత్నాలు చేస్తుంటాయి. చట్టాలు, సంస్థలు, రాజ్యాంగ పరిమితులు యథాతథంగా ఉన్నప్పటికీ, వాటి అమలు పద్ధతుల ద్వారా అధికార కేంద్రీకరణ మళ్లీ పెరగవచ్చు. అధికార కేంద్రీకరణ పెరిగే కొద్దీ సామాజిక వైవిధ్యానికి, ప్రాంతీయ స్వరాలకు, అట్టడుగు వర్గాల రాజకీయ ప్రాతినిధ్యానికి ఎదురయ్యే సవాళ్లు కూడా పెరుగుతాయి. ఈ పరిస్థితిని 1975 ఎమర్జెన్సీతో యథాతథంగా పోల్చడం సరైందికాదు కానీ అప్రకటితమైనది. అప్పట్లో ఎమర్జెన్సీ అధికారికంగా ప్రకటించబడింది. పత్రికలపై సెన్సార్ విధించబడింది. ప్రతిపక్ష నాయకులు జైలుకు పంపబడ్డారు. రాజ్యాంగ హక్కులు నిలిపివేయబడ్డాయి. ప్రజాస్వామ్యంపై దాడి ప్రత్యక్షంగా కనిపించింది నేడు పరిస్థితి భిన్నంగా ఉంది. ఎన్నికలు జరుగుతున్నాయి. పార్లమెంట్ పనిచేస్తోంది. కోర్టులు ఉన్నాయి. మీడియా ఉంది. ఎన్నికల సంఘం ఉంది. కానీ ఈసంస్థలు రూపంలో మాత్రమే స్వతంత్రంగా ఉన్నాయా? లేక వాస్తవంగా కూడా అధికారాన్ని ప్రశ్నించే స్థితిలో ఉన్నాయా? అనే ప్రశ్న దేశ రాజకీయ చర్చలో ప్రధాన అంశంగా మారింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారాన్ని పరిమితం చేసే శక్తులు బలపడుతున్నాయా, బలహీనపడుతున్నాయా అన్నదే కీలకం. చరిత్ర చెబుతున్న పాఠం ఏమిటంటే, ప్రజాస్వామ్య సంస్థలు ఒక్కసారిగా కూలిపోవు. ముందుగా వాటి స్వతంత్రత క్షీణిస్తుంది. తరువాత వాటి ప్రతిష్ఠ దెబ్బతింటుంది. చివరికి అవి ప్రజల కన్నా అధికారానికి ఎక్కువ జవాబుదారీగా మారే ప్రమాదం ఏర్పడుతుంది. 1975లో ఒక హైకోర్టు న్యాయమూర్తి తీర్పు దేశ ప్రధానమంత్రిని సవాలు చేయగలిగింది. నేడు ఎన్నికల సంఘం, దర్యాప్తు సంస్థలు, న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు అధికారాన్ని అదే స్థాయిలో ప్రశ్నించగలవా? ఇదే భారత ప్రజాస్వామ్యం ముందున్న కీలక ప్రశ్న. ఎందుకంటే ప్రజాస్వామ్యానికి అసలు రక్షణ ఎన్నికల్లో కాదు అధికారాన్ని జవాబుదారీగా ఉంచగల

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసి తీరతాం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 19, (ప్రభాతవార్త): స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర, అన్నదాతా సుఖీభవపీఎం కిసాన్ యోజన, నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం (నేడు) ఉదయం 11 గంటలకు చిలకలూరిపేటకు రానున్నట్లు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. ముఖ్యమంత్రి పర్యటనను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ముఖ్యమంత్రి కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ , మరియు స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. సభావేదిక ఏర్పాటు, జనసమీకరణపై నాయకులతో సమీక్షించిన అనంతరం, సీఎం కార్యక్రమాల నిర్వహణ, హెలిప్యాడ్.. వేదిక నిర్మాణాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వాతావరణం అనుకూలించని పరిస్థితులు ఏర్పడితే, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని




సూచించారు. సీఎం అనుకున్న సమయానికే వచ్చి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటారని, అందుకు తగిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ప్రత్తిపాటి ఆదేశించారు. అనంతరం ప్రత్తిపాటి



స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల్లో ఎలాంటి మార్పు లేదు.. గురువారం రాత్రి వర్షం కురిసినందున హెలిప్యాడ్ నిర్మాణం కోసం మరో స్థలాన్ని ఎంపిక చేసినట్టు ప్రత్తిపాటి చెప్పారు. వాతావరణం అనుకూలించని పక్షంలో కార్యక్రమానికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్టు, ఎట్టి పరిస్థితుల్లో అనుకున్నవిధంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని, వాయిదా ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. ముఖ్యమంత్రితో పాటు.. మంత్రులు అచ్చెన్నాయుడు, నారాయణ, గొట్టిపాటి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ సహా, పలుకీలక నేతలు హాజరవుతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 6.30 వరకు సీఎం చిలకలూరిపేటలో ఉంటారు.. శనివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చిలకలూరిపేటకు వస్తారని, సాయంత్రం 6.30 గంటల వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రత్తిపాటి చెప్పారు. తొలుత స్థానిక అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు..గర్భిణులకు అందుతున్న సేవలను స్వయంగా పరిశీలిస్తారని ప్రత్తిపాటి చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని నూనె గానుగ కేంద్రాన్ని, గోశాలను పరిశీలించిన అనంతరం భోజన విరామం ఉంటుందన్నారు. అనంతరం నియోకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం ఉంటుందని, టీడీపీ అధినేత వారి అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకొని, ప్రతిఒక్కరితో ఫోటోలు దిగుతారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమంతో పాటు. రెండేళ్లలో కూటమిప్రభుత్వం చేసిన అభివృద్ధిని సీఎం ప్రజలకు వివరిస్తారన్నారు. 47 లక్షల మందికి అన్నదాతా సుఖీభవ నిధుల జ మసాయంత్రం 4 గంటలకు స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అన్నదాతా సుఖీభవపీఎం కిసాన్ యోజన ప్రజావేదికలో ముఖ్యమంత్రి పాల్గొంటారని ప్రత్తిపాటి చెప్పారు. లింగంగుంట్లలో జరిగే కార్యక్రమం సాక్షిగా రాష్ట్రంలోని సుమారు 47 లక్షల మంది రైతులకు ముఖ్యమంత్రి అన్నదాతా సుఖీభవ నిధులు జమచేస్తారన్నారు. ముఖ్యమంత్రి ప్రజావేదిక కార్యక్రమానికి కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో జేసీ సంజన సిన్హా, ఎస్పీ సంతోష్, ఆర్డీవో బాలకృష్ణ, డీఎస్పీ హనుమంతరావు, నియోజకవర్గ అబ్జర్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితుల అరెస్ట్

### - 26 కిలోల డ్రై గంజాయి స్వాధీనం

గుంటూరు క్రైమ్, జూన్19, ప్రభాతవార్త: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న గుంటూరు జిల్లా పోలీస్ శాఖ, ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ సంయుక్త బృందాలు శుక్రవారం తిరుపతి–పూరి ఎక్స్‌ప్రెస్ (రైలు నెం.17479) రైలులో నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి మొత్తం 26 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ విభాగ ఐజీ ఆకే రవికృష్ణ, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి. రమణమూర్తి పర్యవేక్షణలో "ఆపరేషన్ ట్రైన్స్" కార్యక్రమంలో భాగంగా రైళ్లలో మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక



తనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం గుంటూరు జిల్లా పోలీసులు, ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్ అధికారులతో కూడిన సంయుక్త బృందం విజయవాడ నుండి నిడుబ్రోలు వరకు "తిరుపతి–పూరి ఎక్స్‌ప్రెస్"లో విస్తృతంగా తనిఖీలు చేపట్టింది. తనిఖీల సందర్భంగా ఠీ6 రిజర్వేషన్ కోచ్‌లో ప్రయాణిస్తున్న బాణీ రావత్ (42), భర్త సత్య రావత్, నివాసం కోడాల, గంజాం జిల్లా, ఒడిశా రాష్ట్రం వద్ద రెండు ప్లాస్టిక్ సూట్ కేసుల్లో దాచిపెట్టిన 12 ప్యాకెట్లలో మొత్తం 24 కిలోల డ్రై గంజాయి గుర్తించారు. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా, రైలులోని జనరల్ బోగీలో ప్రయాణిస్తున్న సంగం రాజేష్ (26), తండ్రి ప్రభాకర్, నివాసం శ్రీనగర్ కాలనీ, నల్గొండ, తెలంగాణ రాష్ట్రం వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌లో 2 కిలోల డ్రై గంజాయి ప్యాకెట్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని, అతడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ రెండు ఘటనల్లో మొత్తం 26 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను తదుపరి దర్యాప్తు, చట్టపరమైన చర్యల నిమిత్తం విజయవాడ రైల్వే పోలీస్ అధికారులకు అప్పగించారు. ఈ తనిఖీలలో మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం "సింబా" కీలక పాత్ర పోషించింది. జాగిలం పర్యవేక్షకుడు ఏఆర్ కానిస్టేబుల్ వేణు ఆధ్వర్యంలో సింబా గంజాయి సంచులను అత్యంత సమర్థవంతంగా గుర్తించి పోలీసులకు సహకరించింది. గంజాయి రవాణాను అడ్డుకుని నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఈగల్, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ బృందాలను, అలాగే ఈ ఆపరేషన్‌కు సమర్థవంతంగా నాయకత్వం వహించిన జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జి.వి.రమణమూర్తిని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఈగల్ ఎస్పీ అభినందించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన పక్షంలో ప్రజలు వెంటనే పోలీసులకు లేదా ఈగల్ విభాగానికి తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఈగల్ సీఐ విక్టర్, ఈగల్ ఆర్ఎస్ఐ సునీల్, పెదకాకాని ఎస్సై రామకృష్ణ, ఆర్.పి.ఎఫ్ ఎస్సై ధనుంజయ బాబు, జీఆర్పీ, ఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి సుమారు 40 మంది పాల్గొన్నారు.

### ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన సిఐ




గుంటూరు క్రైమ్, జూన్19, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ సురేష్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. 2009 బ్యాచ్‌కు చెందిన సి.హెచ్ వెంకట సురేష్ గతంలో ఎస్ఐ గా నగరంపాలెంలో, స్పెషల్ బ్రాంచ్ లో విధులు నిర్వహించారు. 2026 సంవత్సరంలో పదోన్నతి పొంది ఇన్స్పెక్టర్ నియమితులై నేడు గుంటూరులో స్పెషల్ బ్రాంచ్ విభాగం లో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ 1 మల్లిఖార్జున రావు స్పెషల్ బ్రాంచ్ సీఐ 2 మల్లిఖార్జున రావు, సిబ్బంది సి.హెచ్ వెంకట సురేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గుంటూరు వార్త






శుక్రవారం బాపట్లలో జరిగిన సభలో మంత్రులు పార్థసారధి, అనగాని, ఎమ్మెల్యే వేగేశన (బాపట్ల-ప్రభాతవార్త ప్రతినిధి)

# కూటమి పాలనలో ప్రగతి పథం.. రెండేళ్ల నమ్మకం... విజయవంతం! : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వానికి రెండు కళ్లు

వివరాలు 8లో

## ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

గుంటూరు కార్పొరేషన్, జూన్ 19 ( ప్రభాతవార్త ): గుంటూరు: ప్రతిభకు పేదరికం అడ్డు కాదని ప్రముఖ డాక్టర్ అలా వెంకటేశ్వర్లు అన్నారు. చదువుల సరస్వతి బందెల జాహ్నవి కుటుంబ సభ్యులకు శుక్రవారం శ్రీకృష్ణ యాదవ సేవా సమితి ఆధ్వర్యంలో 25 వేల రూపాయల ఆర్థిక సాయం



చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ సరస్వతి కటాక్షం ఉన్న జాహ్నవికి తమ భవిష్యత్తులో కూడా చేయూతను అందిస్తామని తెలిపారు .డాక్టర్ చదువుతున్న జాహ్నవి అక్క వెంకట గౌతమి కి కూడా గతంలో తాము సహాయం చేశామని ఇప్పుడు చెల్లికి కూడా తోడ్పాటు అందించడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ సేవా సమితి ఉపాధ్యక్షులు దాసరి శివ కుమార్, కోశాధికారి తాడిపోయిన శ్రీనివాసరావు, కవయిత్రి లంకా మాధవి, జాహ్నవి అక్క డాక్టర్ వెంకట గౌతమి, తల్లి శారద తదితరులు పాల్గొన్నారు

## యావజ్జీవ కారాగార శిక్ష

గుంటూరు క్రైమ్, జూన్19, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులోని ముగ్గురు నిందితులకు న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష, 1.8లక్షల జరిమానా విధించింది. 03.07.2018 తేదీన సాయంత్రం నుండి ది.04.07.2018 తేదీ ఉదయం మధ్య కాలంలో గుంటూరు రూరల్ మండలంలోని వెంగళాయపాలెం గ్రామ పరిధిలోని సాంబిరెడ్డి ప్లాట్స్ వద్ద రామావత్ శివుడు నాయక్ హత్యకు గురయ్యాడు. ఈ ఘటనపై నల్లపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసును అప్పటి గుంటూరు జిల్లా ఎస్సీ/ఎస్టీ సెల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. సీతారామయ్య శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానంలో బలమైన అభియోగాలను నిరూపించారు. ఈ కేసులో నిందితులు ఉప్పుతోళ్ల సత్యనారాయణ అలియాస్ సత్యం (ఏ1), రామావత్ సరస్వతీ బాయి (ఏ2), బండి సైదారావు (ఏ4)అనే ముగ్గురు నిందితులను దోషులుగా నిర్ధారించిన నాలుగవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి, ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం, గుంటూరు న్యాయమూర్తి వూసా శ్రీనివాసరావు శుక్రవారం తీర్పు వెలువరించారు. నిందితులు ఠి1, ఠి2, ఠి4లను భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 302 కింద దోషులుగా నిర్ధారించి, ఒక్కొక్కరికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.60,000/ చొప్పున జరిమానా విధించారు. మొత్తం జరిమానా రూ.1,80,000/గా నిర్ణయించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మూడు నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించారు.
ఈ కేసులో ప్రభుత్వ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.కె. ముబీనా బేగం సమర్థవంతంగా వాదనలు వినిపించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. అలాగే కోర్టు లైజన్ విభాగానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఐ. శేషు కుమార్, కానిస్టేబుల్ ఎస్.కె. షంషుద్దీన్ కోర్టు లైజన్ ఇన్‌స్పెక్టర్ ఆర్. ధర్మేంద్ర బాబు కేసు విచారణలో సమన్వయంతో పనిచేశారు. నిందితులకు చట్ట ప్రకారం న్యాయస్థానాల్లో శిక్షలు పడుటలో విశేషకృషి చేసిన న్యాయశాఖ పోలీస్ శాఖ అధికారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందనలు తెలిపారు.

## భావి భారత పౌరులుగా ఎదగాలి

### ..ప్రముఖ కవయిత్రి లంక మాధవి

గుంటూరు కార్పొరేషన్, జూన్ 19 ( ప్రభాత వార్త ) : ప్రతీ విద్యార్థిని విద్యార్థులు అబ్దుల్ కలాం, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతూ మంచి పౌరులుగా ఎదగాలని ప్రముఖ కవయిత్రి లంక మాధవి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక ఏటి అగ్రహారం లోని ఎస్ కే బి ఎం స్కూల్ను మంత్రి చంద్రశేఖర్ ఎమ్మెల్యే, గల్లా మాధవి తో కలిసి సందర్శించారు. విద్యార్థినీ విద్యార్థులు



ధైర్యంతో అడుగులు వేస్తూ చెడు అలవాట్లకు లోను కాకుండా మంచి అలవాటుతో చక్కని భావాలతో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేర్చాలని తల్లిదండ్రుల ఆశయాలకు అడుగులు వేస్తూ అలా విద్యార్థులు ఎదిగి రేపటి భవితకు మీరు ఒక స్ఫూర్తిగా నిలవాలన్నారు రాష్ట్రాన్ని పాలించే సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఒక సామాన్యమైన కుటుంబంలో పుట్టి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని, ఎంఎల్ ఏ గల్లా మాదవి, ఇలా అనేక మంది పెద్దలు కష్టంపడి ఎదిగిన వారేనన్నారు. అటువంటి పెద్దల ఆశీస్సులు మీకు అవసరమని గుర్తించి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరుతూ కవయిత్రి లంక మాధవి కవితలతో ధైర్యం చెప్పారు.

### డిప్యూటీ సీఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్పీ



గుంటూరు క్రైమ్, జూన్19, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన రాష్ట్ర కార్యాలయం "అరణ్య రామం" భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ని శుక్రవారం గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరఫున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, హరితాభివృద్ధికి ప్రతీకగా జిల్లా ఎస్పీ ఉప ముఖ్యమంత్రికి ఒక మొక్కను అందజేశారు.

## ఉద్యోగుల బదిలీలకు సన్నాహాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్19, ప్రభాతవార్త: ఏఎన్‌యులో రెగ్యులర్ ఉద్యోగుల అంతర్గత విభాగాల బదిలీలకు వర్సిటీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో పదోన్నతులు పొందిన ఉద్యోగులను బదిలీలు చేయాలి. ఆ క్రమంలో బదిలీలపై అధికారులు దస్త్రం సిద్ధం చేసి కుదిరితే రేపు లేకుంటే సోమవారం బదిలీలపై ఉత్తర్వులు వచ్చే అవకాశం ఉంది.




### బియిడి హాల్‌టికెట్‌లు విడుదల

వర్సిటీ పరిధిలో బియిడి కోర్సు 2వ సెమిస్టర్ థియరీ పరీక్షలకు హాల్‌టికెట్‌లను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఈ పరీక్షలు 22నుంచి 25వరకు జరుగుతాయి. మొదటి రెండు పరీక్షలు ఉదయం 10గం. నుంచి 1గం.వరకు, తరువాత రెండు పరీక్షలు 10గం. నుంచి 11.30 వరకు జరుగుతాయి. కాగా పరీక్షల నిర్వహణపై విద్యార్థుల విన్నపాలను వర్సిటీ పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది. తరగతుల జరుగకుండ పరీక్షల నిర్వహణపై ఉన్నత విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఉపయోగం లేదని పలువురు వాపోయారు.

### 21న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్, జూన్ 19, ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభల్లో భాగంగా ఈ ఆదివారం దంతవైద్యం, ఫిజియోథెరపీలపై ఆరోగ్య అవగాహన సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. జూన్ 21 ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభకు దంత వైద్య నిపుణులు డాక్టర్ డి.ప్రియాంకరెడ్డి, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ లక్ష్మీలావణ్య లు ప్రధాన వక్తలుగా పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

### శాంతికి నాంది పలుకుతూ అమెరికా,ఇరాన్‌లు సంతకాలు చేయడంపై అవగాహన సంస్థ హర్షం

గుంటూరు కల్చరల్, జూన్ 19, ప్రభాతవార్త : ఎట్టకేలకు అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం ఖరారు దిశగా తొలి అడుగు పడటం పట్ల 'అవగాహన' సంస్థ హర్షం ప్రకటిస్తుంది. ఫ్రాన్స్‌లోని ప్యాలెస్ ఆఫ్: వెర్సాయ్ లో ఈ ఒప్పందానికి సంబంధించిన అవగాహన పత్రంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌లు డిజిటల్ పద్ధతిలో సంతకాలు చేసి దీర్ఘకాల ఉద్రిక్తతలను ముగించే దిశగా కీలక ముందడుగు వేశారని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది. మొత్తం మీద అమెరికాకు గర్వభంగం మైందని, పాక్షికంగా ఇరాన్ విజయం సాధించిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

## ఫ్లై ఓవర్. హైవేలు.. బ్రిడ్జిలపై ఏర్పాటు చేసిన ఫ్లవర్ పాట్స్ ధ్వంసం చేస్తే కఠిన చర్యలు

### ..నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ హెచ్చరిక

గుంటూరు కార్పొరేషన్, జూన్ 19 ( ప్రభాతవార్త) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నగరాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా నాటిన మొక్కలను, నగర సుందరీకరణలో భాగంగా ఫ్లై ఓవర్ హైవేలపై, బ్రిడ్జిలపై ఏర్పాటు చేసిన విలువైన ఫ్లవర్ పాట్స్ (పూల కుండీ)లను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ హెచ్చరిక లు జారీ చేశారు. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయాలలో ధ్వంసం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ ఆస్తులను, నగర సౌందర్యాన్ని పాడుచేయడం చట్టరీత్యా నేరమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇటువంటి కార్యకలాపాలకు, సుందరీకరణ ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్న వ్యక్తులను నగర ప్రజలు ఎవరైనా గమనించి నట్లయితే వెంటనే గుంటూరు నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగం సూపర్‌వైజర్ జాలాది విజయ్ కుమార్ (మొబైల్ నెంబర్: 9440931197) కి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నిందితులపై సమాచారం అందిన వెంటనే సదరు వ్యక్తులకు




నోటీసులు జారీ చేసి భారీ జరిమానా విధించడం జరుగుతుందని, వారిచే నగరపాలక సంస్థకు చలానా కట్టించబడుతుందని, ఒకవేళ నిర్ణీత సమయంలోగా చలానా కట్టని వారిపై, ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచిన వారిపై వాల్టా యాక్ట్ 2002 (ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల చట్టం) నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, తగిన న్యాయపరమైన, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి


చిలకలూరిపేట, జూన్ 19, ప్రభాతవార్త: వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) నగదు చెక్కుల్ని మాజీమంత్రి ప్రత్తిపాటి స్వయంగా లబ్ధిదారులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు.



చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో 30 మందికి రూ.22 లక్షల విలువైన నగదు చెక్కుల్ని ఆయన స్వయంగా అందించారు. చెక్కుల తీసుకున్నవారితో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనారోగ్య సమస్యలతో ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడటానికి వీల్లేదని, ప్రజల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమిప్రభుత్వం అత్యధిక ప్రాదాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరిముల్లా , బేరింగ్ మోలాలి, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలిసిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట, జూన్ 19, ప్రభాతవార్త: సింగపూర్ పర్యటన ముగించుకొని వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఏపీ సచివాలయంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం మర్యాద పూర్వకంగా కలిశారు.18062026 గురువారం రాత్రి తొమ్మిది గంటలకు కలిసిన ఆయన కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధికి, సంక్షేమ పాలనకు చేస్తున్న కృషి ప్రజలకు సంతృప్తి ఇచ్చిందని తెలిపారు.గొడ్డలి పార్టీ నిమజ్జనం స్థానికసంస్థల ఎన్నికల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ జాతీయ



ఉపాధ్యక్షులు టి డి జనార్ధన్ చొరవతో సార్వత్రిక ఎన్నికల్లో మద్దతుగా నిలిచిన నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యంను ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు.2006 -2026 చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలో గల లింగంగుంట్ల పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేశారు.చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని రావు సుబ్రహ్మణ్యం చంద్రబాబుకి వివరించారు.

## లింగంగుంట్లలో సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన



చిలకలూరిపేట, జూన్ 19, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం లింగంగుంట్లలో శనివారం సీఎం చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కృత్తికా శుక్ల, ఎస్పీ కృష్ణారావు హెలిప్యాడ్, అంగన్‌వాడీ కేంద్రం, సభా ప్రాంగణాలను పరిశీలించి భద్రతను సమీక్షించారు. పర్యటనలో భాగంగా సీఎం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, రైతులతో ముఖాముఖి మాట్లాడతారు. అనంతరం అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ. 7,000 జమ చేయడం, ఖిస్వచ్ఛ్ ఆంధ్రఖి ప్రారంభం, కూటమి రెండేళ్ల విజయోత్సవ సభలో సీఎం పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు ఆయన తిరుగుపయనమవుతారని అధికారులు తెలిపారు.

## రైతాంగ సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు .. ఛలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించిన సిపిఐ, రైతు సంఘాల నేతలు

చిలకలూరిపేట, జూన్ 19, ప్రభాతవార్త: రైతుల సమస్యలపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. సీపీఐ కార్యాలయంలో ఈ నెల 30వ తేదీ రైతులు, కౌలు రైతుల సమస్యలపై విజయవాడలో నిర్వహించనున్న చలో విజయవాడ కరపత్రాలను శుక్రవారం పార్టీ నేతలు, రైతు సంఘ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు కనీస మద్దతు ధర దక్కడం లేదని, సిండికేట్ మార్కెట్ మాయాజాలంలో చిక్కుకుని రైతులు నష్టపోతున్నారని బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల ఊబిలో



కూరుకుపోయి అన్నదారులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, కౌలు రైతుల పరిస్థితి మరీ వర్ణనాతీతంగా మారిందని, వారికి ఏ ఒక్క బ్యాంక్ కూడా వ్యవసాయ రుణాలు కానీ, ఉద్యాన పథకాలు కానీ అందజేయడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాలకుల కళ్ళు తెరిపించడానికి, రైతాంగ హక్కులను సాధించుకోవడానికి ఈ నెల 30వ తేదీ ఉదయం 10:00 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న ఙఛలో విజయవాడ్డ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు పెరిగిన సాగు ఖర్చులకు అనుగుణంగా ఖిస్కేల్ ఆఫ్ ఫైనాన్స్ఖి పెంచి పంట రుణాలు ఇవ్వాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతుకు నెలకు రూ. 10,000 చొప్పున సామాజిక పింఛను ఇవ్వాలని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా: వ్యవసాయ సంక్షోభం, అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకున్న సుమారు 200 మంది బాధిత రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 7 లక్షల చొప్పునతక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.


## ప్రజాసమస్యలకు తక్షణ పరిష్కారం: సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే 'కన్నా'



సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: సత్తెనపల్లి నియోజకవర్గం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్మే కన్నా లక్ష్మీనారాయణ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. గుంటూరు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను ఎమ్మెల్యే కన్నా స్వీకరించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు ... ఈ సందర్భంగా ప్రజలు. తన దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారని, సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలు పరిష్కరిస్తామని కన్నా హామీ ఇచ్చారు .

## ఎన్ఎస్పి కట్టతో సహా బఫర్ జోన్ కబ్జా : చోద్యం చూస్తున్న అధికారులు ...

సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం ముప్పాళ్ళ గ్రామంలో ప్రవహిస్తున్న నాగార్జునసాగర్ పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్ కుడి ఎడమ వైపున బఫర్ జోన్ను ఆక్రమించిన ప్రదేశాలను సందర్శించి స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ నందు వినతి పత్రం అందించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గారు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సుధీర్ భార్గవ రెడ్డి గారు మాట్లాడుతూ యధా రాజా తథ నాయకులు, నాడు చంద్రబాబు నాయుడు కరకట్ట ఆక్రమిస్తే నేడు కూటమి నాయకులు నాగార్జునసాగర్ పరిధిలోని పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్ బఫర్ జోనులను, కాలువకట్టలను, చెరువులను ఆక్రమించారని ఈ విషయం పక్కనే ఉన్న ఎన్ఎస్పి అధికారులకు తెలియనట్టే వ్యవహరిస్తున్నారని నిన్న సాక్షి పత్రికలో ప్రచురితమైన వార్తను చూసి అప్పటికప్పుడు అప్రమత్తమై ఎడమవైపున ఆక్రమనకు గురైన ఎన్ఎస్పి బఫర్ జోన్ ప్రదేశంలో బోర్డు పెట్టడం జరిగిందని విచిత్రం ఏమిటంటే






కాలువకు కుడి పక్కన ఆక్రమణకు గురైన ప్రదేశానికి ఈ రూల్స్ వర్తించదనే ఆలోచనలో అధికారులు ఉన్నారేమోనని ప్రజలకు ఉపయోగపడే నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని పెదనందిపాడు బ్రాంచ్ కెనాల్ ను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని కాలువకు ఇరువైపులా బఫర్ జోన్ ముఖ్యమైనదని ప్రజలకు మంచి చేయాలి తప్ప ఇలాంటి చిల్లర పనులు కూటమి నాయకులు మానుకోవాలని మీరు చేస్తున్న అవినీతి పనులను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఇరిగేషన్ అధికారులు మేల్కొని ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని లేనిపక్షంలో చట్టపరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెళుతుందని ఇరిగేషన్ ఆఫీసుకు పక్కనే కబ్జా జరిగితే అధికారులు పట్టించుకోరా స్థలాన్ని ఆక్రమించి ముప్పాళ్ళ చెరువు నుంచి పది అడుగుల మేర గుంతలు తీసి ఆ మట్టిని ఇక్కడకు తరలించి చదును చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ఈ చర్యలను నియంత్రించకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలియజేశారు.కూటమి నాయకులు ప్రజలకు ఉపయోగపడే ఎన్ఎస్పి స్థలాన్ని ఆక్రమించి పార్టీ ఆఫీస్ నిర్మించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వైయస్ఆర్సీపీ నాయకులతో కలిసి ముప్పాళ్ళ చెరువులో మట్టి కోసం తీసిన గుంతలను ముప్పాళ్ళ ఇరిగేషన్ ఆఫీస్ వద్ద కాలువ కుడి, ఎడమ వైపున ఆక్రమణకు గురైన ఎన్ఎస్పి ప్రదేశంను పరిశీలించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఘనంగా శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వార్షికోత్సవం
### స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : పట్టణంలోని 12వ వార్డులో కొలువైయున్న శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి వారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తన



సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు హామీ ఇచ్చారు . వార్షికోత్సవం సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే స్వామివారికి అభిషేకం, అలంకరణ, సహస్రనామార్చన, హోమం తదితర వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 2 వేల భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్, సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావేదిక...నిర్వహించిన ఎమ్మెల్యే డా.చదలవాడ

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : నరసరావుపేట శాసనస భ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తమ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మొత్తం 26 ఫిర్యాదులు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే అరవింద బాబు ప్రతి సమస్యను ఓపికగా విని తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డు సమస్యలు, మురుగునీటి పారుదల, రోడ్ల మరమ్మతులు వంటి



అంశాలపై ప్రజల నుంచి వినతులు అందాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని, పీజీఆర్ఎస్ ద్వారా ప్రతి పౌరుడికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందిన ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దాచేపల్లి వైన్ షాపులపై ఎక్సైజ్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట క్రైమ్ , జూన్ 19 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ చమకూరి శ్రీధర్ శుక్రవారం పల్నాడు జిల్లాలోని గురజాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దాచేపల్లి మండలంలోని దాచేపల్లి వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా వైన్ షాపుల్లో ఉన్న మద్యం నిల్వలను ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా పరిశీలించారు. అలాగే వినియోగదారులు యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించి అవగాహన కల్పించారు.



నౌకర్‌నామాలు, లైసెన్సీదారులకు మద్యం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.వినియోగదారులు మద్యం సేవించే విషయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పబ్లిక్ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా పర్మిట్ రూములలోనే సేవించేలా చూడాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం గురజాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పొందుగల చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచనలు ఇచ్చారు.ఈ తనిఖీలలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కె. మణికంఠ, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె. రవీంద్ర, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీ అమ్మాయితో ..... పల్నాటి కుర్రోడి పెళ్లి

నరసరావుపేట, జూన్ 19 ప్రభాతవార్త : నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన యాంపాటి శ్రీనివాసరావు, బంగారమ్మ ల కుమారుడు యాంపాటి వెంకటేశ్వర్లు కొన్నేళ్ల క్రితం చదువుకోవడం కోసం జర్మనీ కాలేజీకి చేరగా, అదే కళాశాలలో చదువుతున్న జర్మనీ దేశానికి చెందిన పలీనా తో పరిచయం అయ్యింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. చదువు తర్వాత జర్మనీ దేశంలో ఆపిల్ సంస్థలో వెంకటేశ్వర్లుకి ఉద్యోగం వచ్చింది. జర్మనీ దేశస్తురాలు అయిన సర్గే జోరిన్, ఎలీనా జోరీనా పెద్ద కూతురైన పలినా, ఇరువురి పెళ్లికి పెద్దలు కూడా అంగీకరించడంతో వారి పెళ్లికి మార్గం సుగమం అయింది. పెళ్లి కుమారుడు



వెంకటేశ్వర్లు కుటుంబం కొన్నేళ్ల క్రితం నకరికల్లు మండలం దేచవరం గ్రామం నుండి నరసరావుపేటలో స్థిర పడ్డారు. నరసరావుపేటలోని ఏ1 కన్వెన్షన్ హాలులో శుక్రవారం వెంకటేశ్వర్లు, పలినా పెళ్లికి ఇరు కుటుంబాలకు చెందిన బంధువులు అటు రష్యా, ఇండియానే కాక ఇటు జర్మనీ నుండి వచ్చిన బంధువుల సమక్షంలో .... ఇటు హిందూ, అటు క్రిస్టియన్ సాంప్రదాయంలో పెళ్లిని ఘనంగా నిర్వహించారు.

## జిల్లాస్థాయి పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు

నరసరావుపేట, టౌన్, జూన్ 19, ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి పోస్టర్ ఏజెంటేషన్ పోటీలు స్థానిక శంకర భారతిపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పివిజే రామారావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి యోగ పట్ల అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఎంతో మానసిక ఉల్లాసాన్ని శారీరక పట్టుత్వాన్ని పొందగలుగుతారని తెలియజేశారు..జిల్లా సైన్స్ అధికారి ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ యోగము అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని, అష్టాంగ మార్గాన్ని అనుసరించి జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలని తెలియజేశారు. విజేతలకు డిఈఓ గారు బహుమతి ప్రధానోత్సవం చేశారు. అచ్చంపేటకు చెందిన జి అమూల్య ప్రథమ బహుమతి, సంతగుడిపాడు కేజీబీవీ కి చెందిన ఆర్ వెంకట రాధిక ద్వితీయ బహుమతి, లింగారావు పాలెం జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన మేఘ మంజరి తృతీయ బహుమతిని సాధించారు. ఈ కార్యక్రమంనకు పోలేరు డైట్ లెక్చరర్, నాగ దుర్గా డైట్ లెక్చరర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పి పార్వతి , వి శ్రీనివాసరావు హెడ్మాస్టర్లు, వి. సీతారామయ్య,అకడమిక్ కోఆర్డినేటర్, సురేష్, పద్మావతి గేమ్స్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరం : ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్



సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి. విజయ్ కుమార్ హెచ్చరించారు.ఈ మేరకు సత్తెనపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న 2024-2026 మద్యం పాలసీ ప్రకారం మద్యం వినియోగదారులకు ఎ4 మద్యం దుకాణాల్లో పర్మిట్ రూమ్ సౌకర్యం, అలాగే 2బి బార్లలో మద్యం సేవించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు.అయితే కొందరు వ్యక్తులు ప్రభుత్వ ఖాళీ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, దేవాలయాలు, విద్యాసంస్థలు వంటి పరిసరా ప్రాంతాల్లో మద్యం సేవిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై ఎక్సైజ్ శాఖ చట్ట నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, న్యాయస్థానం ద్వారా శిక్షలు విధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత, చట్ట నిబంధనలను పాటించి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని ఎక్సైజ్ సీఐ విజ్ఞప్తి చేశారు.

## నేడు అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు విడుదల
### ..2026,27వ ఆర్థిక సంవత్సరంలో తొలివిడత నిధులు జమ చేయనున్న ప్రభుత్వం
### లింగంగుంట్ల నుంచి శనివారం నిధులు విడుదల చేయనున్న సీఎం

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2026-27 సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 45,69,817 మంది భూ యజమాని రైతులు కాగా, 1,16,021 మంది అటవీ హక్కుల చట్టం కింద సాగు చేస్తోన్న



గిరిజన రైతు కుటుంబాలు ఉన్నాయి. రూ.3,125.47 కోట్లను రేపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2,342.92 కోట్లు కాగా... కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లుగా ఉంది. గతేడాది ఈ పథకానికి రూ.8,985.41 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.6,560.18 కోట్లు కాగా, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.2425.23 కోట్లు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అమలవుతోన్న ఈ పథకంతో అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తోంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6 వేలు సమకూరుస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేస్తున్నారు. ఈ ఏడాది తొలి విడతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు కలిపి ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేయనున్నాయి. ..ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఇలా...అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11.55 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు లింగంగుంట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలిస్తారు. అనంతరం 12.50 గంటల నుంచి 1.20 గంటల వరకు రైతులతో ముఖాముఖి అవుతారు. 2.15 గంటల నుంచి 3.45 గంటల వరకు పార్టీ కార్యకర్తలతో సమావేశం అవుతారు. సాయంత్రం 3.50 గంటలకు ప్రజావేదిక సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు లింగంగుంట్ల నుంచి బయలుదేరి రాత్రి 6.20 గంటలకు క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు.

## ప్రకృతి వ్యసాయ క్షేత్రాలను పరిశీలించిన బంగ్లాదేశ్ బృంధం

యడ్లపాడు, జూన్ 19, ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ విధానాలను విస్తృతంగా ఆచరించడం ద్వారానే గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడి పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె అమలకుమారి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం బంగ్లాదేశ్ రూరల్ అడ్వాన్స్మెంట్ సెంటర్ ప్రతినిధులు ఉషారాణి, శ్వేతా బెనర్జీ, అభిషేక్ సింగ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. సందర్భంగా రైతు పేరుమానం శ్రీకాంత్ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన శ్వేతా బెనర్జీ మాట్లాడుతూ మునగ పంటలో దొండ, గోంగూర, తోటకూర, క్యారెట్ వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతు ప్రధాన పంట ఖర్చులను తిరిగి పొందడమే కాకుండా చీడపీడల ఉధృతిని కూడా తగ్గించగలిగారని తెలిపారు. ఈ విధానాన్ని రైతులు అనుసరిస్తే అదనపు ఆదాయం లభించి పేదరికం నుంచి బయటపడే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మహిళా కౌలు



రైతు గల్లా మల్లేశ్వరి సాగుచేస్తున్న 20 సెంట్ల ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఉషారాణి మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, దుంపజాతి, తీగజాతి పంటలు, పండ్ల మొక్కల సమగ్ర సాగు ద్వారా ఏడాది పొడవునా నిరంతర ఆదాయం పొందవచ్చని చెప్పారు. ప్రతి కుటుంబం ఈ విధానాన్ని అవలంబిస్తే వలసల అవసరం తగ్గి జీవనోపాధి భద్రత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం నిర్వహించిన గ్రామ సంఘం సమావేశంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు ఆచరించాలని, అవసరమైన వనరులను గ్రామ సంఘాల ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సంఘ సభ్యులు వినియోగించుకుని మిగిలిన ఉత్పత్తులను సమిష్టిగా మార్కెటింగ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కె అమలకుమారి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అమలు చేస్తే కుటుంబాల ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్య ఖర్చులు తగ్గుతాయని, తద్వారా ఆర్థికంగా బలోపేతం కావచ్చని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, జిల్లా సిబ్బంది అప్పలరాజు, మేరీ, సౌజన్య, శ్రీవల్లి, సైదయ్య, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్-2026పై ప్రజలకు అవగాహన

సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: సర్-2026 భాగంగా సత్తెనపల్లి మున్సిపల్ పరిధి 24 వార్డ్ 62 వ బూత్ లో ఇంటి ఇంటి కి వెళ్లి వారి కి వివరాలు చెప్పి ఓటర్లకు ఫామ్స్ అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ తో కలిసి ఇంచార్జీ చౌట శ్రీనివాసరావు పనిదేరపు నరసింహరావు, జింకా లోకేశ్వరరావు, బొజ్జా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లిలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినవేడుక


సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు దేశ్ కి నేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సత్తెనపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని గత 12 సంవత్సరాలుగా



పరిపాలిస్తున్న బిజెపి, మరియు కూటమి శక్తులు దేశ ప్రజలను కులమతాలతో విభజించి, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యం అంతమయ్యే దిశగా, రాష్ట్రాలలో ఉన్న వివిధ రాజకీయ పార్టీలను, చీల్చి, డబ్బు ప్రలోభ పెట్టి వారిలో చేర్చుకుంటూన్నారు ఇది ప్రజాస్వామ్యం మనుగడకు ఎంతో ప్రమాదకరం, ప్రజాస్వామ్యం బలపడాలంటే బలమైన ప్రతిపక్షం అనేది అవసరం, కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ వెలుసుకొనటం జరుగుతుందని బిజెపి పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పతనం అంచుగా ఉండి భారతదేశ సార్వభౌమాధికారాన్ని,కోల్పోయింది. కాబట్టి ప్రజలంతా సంఘటితంగా ఉండి బిజెపికి చరమగీతం పాడి, తద్వారా దేశ ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యానికి, బాటలు ఏర్పరచుకొన వలసిందిగా కోరారు యువత అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషిని కొనియాడారు. దేశ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్త లక్ష్మయ్య,షేక్ చాన్ బాషా, సిద్దెల మోహన్ రావు, మంగళపూరి శంకర్, పద్మారావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద రోగులకు, నిరాశ్రయులకు భోజనం సంచులు అందజేత

సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: భరతమాత అన్నప్రసాధ వితరణ పథకం 812 రోజు శుక్రవారం మధ్యాహ్నం 1గంటకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నిరుపేద రోగులకు మరియు నిరాశ్రయులు అయి బయట ఉన్న నిరుపేదలకు సత్తెనపల్లి పట్టణంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం సాంబశివరావు ఆర్థిక సహాయంతో భోజనం ప్యాకెట్లను వీరి తరుపున దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దివ్వెల



శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనాటి దాతకు మరియు సేవలు అందించిన ధమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## 21న సత్తెనపల్లిలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: ఈనెల 21న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య సంఘం నేతలు ప్రకటన చేశారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్న పాఠశాలలో వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈమేరకు ఉచితంగా ఆయుర్వేద వైద్యసేవలు, పరీక్షలు, వైద్యసలహాలు , సూచనలు అందజేస్తామని అర్హులకు మందులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రకటన చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కమిటీ సభ్యుడు నామాల శ్రీనివాసరావు, గుంటూరులో అరండల్‌పేటలోని శ్రీ ఆయుర్వేద నిలయం నిర్వాహకులు ఉన్నారు,.

## అనధికార మద్యం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

పెదకూరపాడు, జూన్ 19, నప్రభాతవార్త: ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ పరిధిలోని అమరావతి మండలం 14వ మైలు,లేమల్లె వై జంక్షన్ వద్ద అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న వారిపై ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అకస్మిక దాడులు నిర్వహించారు. పెదకూరపాడు గ్రామం శివారు లో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి పాదచారులకు, వాహనదారులను ఇబ్బంది పెట్టడం నేరమని ఆయన అన్నారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయించడం చట్టపరమైన చర్యలకు కారణమని ఆయన అన్నారు. పర్మిట్ ఉన్న ప్రదేశాల్లోనే మద్యం సేవించాలని బహిరంగ ప్రదేశాల్లో కానీ, అనుమతులు లేని కిరాణా షాపులు ఇతర దుకాణాల్లో మద్యం సేవించడం నేరమన్నారు. ఈ దారులలో ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై పీర్ హుస్సేన్, సిహెచ్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు

## నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు జమ..

ప్రత్తిపాడు, జూన్ 19, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడత 2026 27వ సంవత్సరం, పిఎం కిసాన్ 23వ విడత నిధులు నేడు విడుదల చేస్తున్నట్లు గుంటూరు వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు శుక్రవారం తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు, గుంటూరు రూరల్, పెదనందిపాడు, కాకుమాను మండలాలకు అన్నదాత సుఖీభవ



కింద 30,428మంది లబ్ధిదారులకు రూ.15.21 కోట్లు, పిఎం కిసాన్ క్రింద 23802 మంది లబ్ధిదారులకు రూ. 4.76 కోట్లు మొత్తం రూ.1997.44 లక్షలు నిధులు లబ్ధిదారుల ఖాతాలోకి జమ కానున్నట్లు తెలిపారు.

## నూతన సిఐగా సుబ్బారావు బాధ్యతల స్వీకరణ

ప్రత్తిపాడు, జూన్ 19, ప్రభాతవార్త : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని నూతన ఇన్స్పెక్టర్ సుబ్బారావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా అత్యంత బాధ్యతాయుతంగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ సిబ్బంది నూతన సీఐకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ..స్థానిక ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించినా, అసాంఘిక పనులను వెనకనుండి ప్రోత్సహించినా వారిపై తక్షణమే రౌడీషీట్ ఓపెన్ చేసి జైలుకు పంపుతామని తేల్చిచెప్పారు. అలాంటి వారిపై 24/7



నిరంతరం నిఘా ఉంటుందని, ముఖ్యంగా యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి విక్రేతలు, వినియోగదారులతో పాటు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే బ్లేడ్ బ్యాచ్, మద్యం, జూదగాళ్ల పై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు ఎవరైనా సరే తమ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు, బ్లేడ్ బ్యాచ్, మద్యం, జూదగాళ్ళు, అనుమానిత నూతన వ్యక్తులు సంచారం లేదా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనించినా వెంటనే ఏమాత్రం భయపడకుండా ..86888 31383.. మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించగలమని వివరించారు. ప్రస్తుతం నేను ప్రకాశం జిల్లా మార్కాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేరి, బాధ్యతలు స్వీకరించినట్లు తెలియజేశారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం

అచ్చంపేట జూన్ 19 (ప్రభాత వార్త): అచ్చంపేట మండలం పెదపాలెం గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, డిలిజెంట్ ఇండస్ట్రీస్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి ఎన్. సురేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, అధిక దిగుబడులు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, నాటే విధానం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, తెగుళ్ల మరియు పురుగుల నివారణ చర్యలపై రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ మొక్కలను చతురస్రాకార (స్క్వేర్) పద్ధతిలో నాటడం, డ్రిప్ ఇరిగేషన్ వినియోగం, అంతర పంటల సాగు, దిగుబడి పెంపు పద్ధతులపై రైతులకు



సూచనలు అందించారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాల వివరాలను తెలియజేస్తూ, ఆయిల్ పామ్ మొక్కలను 100 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. హెక్టారుకు చతురస్రాకార పద్ధతిలో 125 మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సాగు ప్రోత్సాహకంలో భాగంగా నాలుగు సంవత్సరాలకు గాను హెక్టారుకు గరిష్ఠంగా రూ.21 వేల వరకు 50 శాతం రాయితీ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర పంటల సాగుకు కూడా నాలుగు సంవత్సరాల కాలానికి రూ.21 వేల వరకు రాయితీ అందుబాటులో ఉందన్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా 30 ఎకరాల వరకు ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ రాయితీలు వర్తిస్తాయని వెల్లడించారు. డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ వివరాలను వివరిస్తూ, ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు 90 శాతం, ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు 70 శాతం రాయితీ అందజేస్తున్నట్లు తెలిపారు. డిలిజెంట్ ఇండస్ట్రీస్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వి. పృథ్వి మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఉద్యాన శాఖ 1000 హెక్టార్ల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని నిర్దేశించిందని, ఆ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎన్. సురేష్, కంపెనీ ఎండీ వి. పృథ్వి, ఏరియా మేనేజర్ మణికంఠ, ఫీల్డ్ ఆఫీసర్లు అంబేద్కర్, శౌరి, గ్రామ ఉద్యాన సహాయకులు ప్రభాకర్, నాగమణి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సి.హెచ్. సునీత, పెదపాలెం గ్రామ నీటి సంఘం అధ్యక్షుడు ఎన్. శ్రీనివాసు, గ్రామ నాయకులు బొంతు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మెచ్చిన నాయకుడు ప్రవీణుడు గుంజ గంగారావు



పెదకూరపాడు,జూన్ 19 (ప్రభాత వార్త): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి జనం మెచ్చిన ప్రజ నాయకుడు ప్రవీణుడు అని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గురించి నియోజకవర్గ బీసీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజ గంగారావు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే చేపట్టిన వంద రోజులు 100గ్రామాలు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమ సక్సెస్ గురించి గంగారావు ప్రత్యేకంగా మాట్లాడారు. వంద రోజులు ప్రజలలో ఉంటూ ప్రజల కష్టాలు చూసినా ఆయనను పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలు మరువలేరన్నారు.ఈ కార్యక్రమం వెనుక ఆయన నిరంతరం పడ్డ కృషి ఒక మహా అద్భుతం అని తెలియజేశారు . ఒక ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ ప్రజల్లో ఒకటిగా ఉండటం గొప్ప విషయం అని, వంద రోజుల కార్యక్రమం ద్వారా అనేక ప్రజా సమస్యలు పరిష్కారం ఎమ్మెల్యే చుపియారన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మంచి పదవులు అలంకరించాలని మనసారా కోరుకున్నారు.

## క్వాంటం కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలపై అవగాహన

ప్రత్తిపాడు, జూన్ 19, ప్రభాతవార్త : క్వాంటం కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలపై అధ్యాపకులు అవగాహన పెంపొందించాలని విశాఖపట్నం గాయత్రీ విద్యా పరిషత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్ పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్టీయూకే సహకారంతో నిర్వహిస్తున్న ఐదు రోజుల అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం గాయత్రి విద్యా పరిషత్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీధర్ హాజరై మాట్లాడుతూ..క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాథమిక అంశాలపై సమగ్రంగా మరియు ఆసక్తికర అంశాలు, క్యూబిట్స్, సూపర్పొజిషన్, ఎంటాంగిల్మెంట్, క్వాంటమ్ గేట్స్ వంటి ముఖ్య భావనలను వివరించడంతో పాటు, సంక్లిష్ట గణన సమస్యల పరిష్కారంలో క్వాంటమ్ సాంకేతికతల వినియోగ అవకాశాలను వివరించారు. ఈ సదస్సులో




పాల్గొన్న వారికి క్వాంటమ్ కంప్యూటింగ్ పై బలమైన పునాది ఏర్పడటమే కాకుండా, భవిష్యత్తు మేధో వ్యవస్థల రూపకల్పనలో విప్లవాత్మక పాత్రపై అవగాహన పెరిగిందని తెలియజేశారు. ఆచరణాత్మక ఉదాహరణలు, పరస్పర చర్చలతో కూడిన బోధన విధానాన్ని పాల్గొన్నవారు ఎంతో ప్రశంసించారు. ఎఫ్డీపీ కోఆర్డినేటర్ డా.ఎస్.రాధాకృష్ణన్ శ్రీ వల్లభదేవ్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధస్సు మరియు క్వాంటం కంప్యూటర్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాలపై అవగాహన కల్పించారు వాటి సమన్వయం ద్వారా భవిష్యత్తులో మేధో వ్యవస్థలపై కలిగే ప్రభావాన్ని చర్చించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన కళాశాల యాజమాన్యం, జేఎన్టీయూకే ముఖ్య వ్యక్తులకు మరియు పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల ఛైర్మన్ డా.కోయ సుబ్బారావు, కార్యదర్శి కోయ శేఖర్, ప్రిన్సిపల్ డా.పి.బాబు, అకాడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు, విభాగ అధిపతి డా.మురళీ పాల్గొన్న వారిని అభినందించారు.

## అరణ్యారామం భవన ప్రాంగణానికి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా భూమి పూజ

మంగళగిరి, జూన్ 19, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖల పరిశోధన, శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షణ భవనం అరణ్యారామానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సమీపంలో, బ్రహ్మానందపురం వద్ద సూమారు రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ , అటవీ శాఖ ఉన్నతాధికారులతో కలసి పవన్ కళ్యాణ్ నూతన భవన ప్రాంగణానికి భూమి పూజ చేశారు. ఈ అరణ్యారామం అటవీ, పర్యావరణ శాఖలకు సంబంధించి పరిశోధనలు, శిక్షణా కార్యక్రలాపాలతోపాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదిక నుంచి సమన్వయం చేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ గా సేవలు అందించనుంది. క్షేత్ర స్థాయిలో అమలు చేసే కార్యకలాపాలన్నింటినీ ఒకే చోటు నుంచి పర్యవేక్షించే పరిపాలనా కేంద్రంగా నిలవనుంది.



### హనుమాన్ గ్యాలరీల పరిశీలన

శంకుస్థాపన అనంతరం అరణ్యారామం భవన నమూనా, నిర్మిస్తున్న ప్రదేశానికి సంబంధించిన వివరాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. మానవ, వన్యప్రాణి ఘర్షణలను నిలువరించేందుకు తీసుకువచ్చిన హనుమాన్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్స్ వివరాలతో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, అటవీ శాఖ పీసీసీఎఫ్ వి చలపతి రావు, రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, పీసీబీ ఛైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య, బయో డైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ ప్రొ.కె శరత్ కుమార్, అటవీశాఖ ఐటీ సలహాదారు పి.నాగబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు రేవతి, రాహుల్ పాండే, గుంటూరు జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుళ్ జిందాల్, ఇతర అటవీశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

మంగళగిరి, జూన్ 19, ప్రభాతవార్త : మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్)లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్గా నిలిచిన మధిర సాయి 580/600 ప్రియకు రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు.



అలాగే 576/600 మార్కులతో స్కూల్ సెకండ్గా నిలిచిన బండి యోగ్యతకు రూ.5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు.ఈ విద్యార్థులు ఐఐటీ ప్రవేశాలకు అర్హత సాధించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు...ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో నూతన సంస్కరణలను అమలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో2 బాబు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, జాలాది సందీప్, కట్టా దుర్గారావు, పిడుగు రవి, హెచ్ఎం శైలజతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుక

పెదకూరపాడు,జూన్ 19, ప్రభాతవార్త : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ 56వ జన్మదినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో సుమారు 100 మొక్కలు నాటడం జరిగింది, తదనంతరం జండా చెట్టు సెంటర్ వద్ద కేక్ కట్ చేసి



శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా గంటా గోపి మాట్లాడుతూ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాల్సినటువంటి ఆవశ్యకతను తెలియజేశారు దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం పెరుగుతున్న ధరలను నియంత్రించాలన్న, రైతులకు గిట్టుబాటు ధర కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో వస్తేనే జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పర ఉదయ శంకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రహీం, షేక్ షరీఫ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొల్లారం సుభాని, కోపూరు సుభాని తదితరులు పాల్గొన్నారు

## మండల ఏపీ రైతు సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా పసుపులేటి



పెదనందిపాడు జూన్ 19 (ప్రభాతవార్త)ఏపీ రైతు సంఘం పెదనందిపాడు మండల ఏపీ రైతు సంఘం అధ్యక్షులుగా పసుపులేటి శేషగిరిరావు, కార్యదర్శిగా కొత్త వెంకటశివరావు, ఉపాధ్యక్షులు గా పోపూరి సుధీర్, సహాయ కార్యదర్శిగా కాపు వెంకట సుబ్బారావు, కోశాధికారిగా బండి వెంకట సుబ్బారావు, సభ్యులుగా ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, శాఖమూరి రంగనాయకులు, కాపు దామోదర్ రావు, గల్లా శ్రీనివాసరావు, మదమంచి వెంకటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఏపీ రైతు సంఘం కార్యదర్శి కంచు మాటి అజయ్ కుమార్ తెలిపారు. ౦రైతు సంఘ నాయకులుగా ఎన్నికైన వారు రైతుల సమస్యల పరిష్కారానికి . వారిసంక్షేమం పట్ల కృషి చేయాలని పేర్కొన్నారు.

## పోరాటాల ద్వారానే వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి మార్గం

పెదనందిపాడు జూన్ 19 (ప్రభాతవార్త)వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి కంచు మాటి అజయ్ కుమార్ అన్నారు. పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన రైతు సంఘం మండల మహాసభలో ముఖ్యఅతిథిగా వారుపాల్గొన్నారు.ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంఘం అనునిత్యం రైతుల పక్షాన పనిచేస్తుందని, జిల్లాలోనూ, స్థానికంగా రైతాంగ సమస్యలపై ప్రభావాత్మక ఉద్యమాలు చేపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో రైతాంగం చేపట్టిన ఆందోళన మద్దతుగా జిల్లా నుంచి వేలాది మంది రైతు సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొత్త వెంకటశివరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, సిఐటియు నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, లావు వెంకట నాగేశ్వరరావు లు మాట్లాడుతూ రైతులకు ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని, ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, రెవెన్యూ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం వాటిని పరిష్కరించాలని కోరారు.

## కెఎల్యులో ఘనంగా యోగా డే

తాడేపల్లి, జూన్15, ప్రభాతవార్త, అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శుక్రవారం నాడు కెఎల్ యూనివర్సిటీ లో వాల్యు ఎడ్యుకేషన్ సెల్, ఎఫ్ ఇడి ఆధ్వర్యంలో వ్యాయామ విభాగం, సాక్ యోగ క్లబ్, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ సహకారం తో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ



యోగా గురు రవి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి.. ముఖ్య ఆసనాలను విద్యార్థులచేత సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా హాజరయిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ రియాన్ భాష మాట్లాడుతూ యోగా విద్యార్థుల అభ్యున్నతికై ఎంతో దోహద పడుతుందని ప్రతీ ఒక్కరు యోగా సాధన చేయాలని తెలియ జేశారు.. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు.. యోగా గురు రవిశంకర్ తో.. ముఖాముఖీ గా మాట్లాడి.. యోగా గురించి విలువైన విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్ధసారథి వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎన్. వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ ఎస్. ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, ఎఫ్ ఇడి ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణారెడ్డి, సాక్ డైరెక్టర్ సాయి విజయ్, ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. రూత్ రమ్య, వాల్యూ ఎడ్యుకేషన్ సెల్ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్, వ్యాయామ విభాగం డైరెక్టర్ సాంబ శివరావు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ విజయరత్నం, సైకాలజీ కౌన్సిలర్స్ శ్రీనాథ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 21న జడ్పీ పాఠశాలలో అసెంబ్లీ హాల్ ప్రారంభోత్సవం


ప్రత్తిపాడు, జూన్ 19, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 21వ తేదీన నూతనంగా నిర్మించిన అసెంబ్లీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుంటూరు పట్టణంలోని 16వ డివిజన్ ఏటుకూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతన అసెంబ్లీ హాలును కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు టెలి కమ్యూనికేషన్ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చే ప్రారంభించ బడుతుందని తెలియజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి సీడ్స్ సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగాను, స్థానిక ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు విశిష్ట ఆధితిగాను కార్యక్రమానికి హాజరుకానున్నట్లు వివరించారు. విద్యపై తనకున్న అపారమైన మక్కువతో రూ.6 లక్షలు తన సొంత



నిధులతో జడ్పీ పాఠశాల ప్రాంగణంలో అసెంబ్లీ హాల్ నిర్మించినట్లు తెలియజేశారు. వీరే కాకుండా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర క్రిష్టియానా, ఏపీఎల్ డిసి చైర్మన్ దేగల ప్రభాకర్, జిడిసిఎంసి చైర్మన్ వడ్రాణం హరిబాబు, ఇస్రో మాజీ శాస్త్రవేత్త చందు సాంబశివరావు, 16, 47 డివిజన్ల మాజీ కార్పొరేటర్లు దాసరి లక్ష్మీదుర్గ, యర్రంశెట్టి పద్మావతి, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఆర్జేడి లింగేశ్వరరెడ్డి, డిఇఒ షేక్ సలీం భాషా, జడ్పీహెచ్ఎం వాణి, జనసేన పార్టీ నేతలు కొర్రపాటి నాగేశ్వరరావు, గాదె వెంకటేశ్వర్లు అథితులుగా హాజరుకానున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, విద్యాశాఖా ధికారులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై నూతన అసెంబ్లీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బాలాజీ గుప్తా జన్మదినోత్సవ వేడుకలు

తాడేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త : మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం లో తెలుగుదేశం పార్టీ నాయకులు సంక బాలాజీ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు పొట్టి గిరిజా ఆధ్వర్యంలో బాలాజీ గుప్తాకు ఘన సన్మానం, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రతినిధులు ఈ పావని పార్వతి, సంకా రాధిక, పొట్టి కీర్తి, మాజేటి మీనా, ఎం పద్మజ, ఆర్యవైశ్య సంఘం నాయకులు మద్దుల శివ శంకర ప్రసాద్, కె.తాండవ, కొలిశెట్టి రాము, శ్రీను, కిషోర్, సంకా భాస్కరరావు, వి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం..

ప్రత్తిపాడు, జూన్ 19, ప్రభాతవార్త : ఆరోగ్యం ఉన్నచోటే సంపద ఉంటుందని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగ అత్యుత్తమ మార్గమని కిట్స్, కిట్స్ అక్షర ఇంజనీరింగ్ కళాశాలల ఛైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల సందర్భంగా మండలంలోని వింజనంపాడు గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రత్యేక



యోగా కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ప్రకృతి సోయగాల మధ్య నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ సుబ్బారావు హాజరై మాట్లాడుతూ..ఈషా ఫౌండేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో గంటపాటు సాగిన యోగ కార్యక్రమంలో సుమారు 1,000 మంది పాల్గొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారు ఉత్సాహంగా యోగాసనాలు అభ్యసించాలని చూచించారు. ప్రస్తుత కాలంలో చిన్నా, పెద్దా అందరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అలాంటి పరిస్థితులను అధిగమించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగను భాగం చేసుకోవాలని సూచించారు. గత ఏడాది నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని గుర్తుచేశారు. ప్రపంచ యోగా దినోత్సవానికే పరిమితం కాకుండా ప్రతిరోజు యోగ చేయడంవల్లా మంచి ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతోందని పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ..యోగ భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. ఒత్తిడిని ఆందోళనను అధికమించడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. యోగాతో పాటు సైక్లింగ్ వంటి ఆరోగ్యకర అలవాట్లను ప్రజలు, విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయడం వల్ల సమతుల్యం, శ్రద్ధ, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. ప్రారంభంలో యోగ శాస్త్ర పితామహులు మహర్షి పతంజలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, వివిధ శాఖల హెచ్ఓడి లు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కె.చంద్రారెడ్డి, ఎన్సిసి ఆఫీసర్ ఎం.నవీన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి పట్టని కార్మికుల సంక్షేమం

రేపల్లె, జూన్ 19, ప్రభాతవార్త:కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నదని ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సాంబశివరావు విమర్శించారు.రేపల్లెలో జరిగిన ఎఐటియుసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలకులు అనాదిగా కార్మికులను సమస్యల కూపంలోకి నెడుతున్నారని ఆరోపించారు.ధనవంతులకే ఎన్నికలలో పోటీ చేసే అవకాశంతో



పాటు పదవులు లభిస్తున్నాయని చెప్పారు.గతంలో చట్టసభల్లో కమ్యూనిస్టు నాయకులు ప్రశ్నించే గొంతుకగా నిలిచేవారన్నారు.దీంతో ప్రజల సమస్యలకు పరిష్కార మార్గం లభించి ప్రజల సంక్షేమం నెరవేరుతుండేదని ఆయన గుర్తు చేశారు.కార్మికుల హక్కుల సాధనకు లేబర్ కోర్టుకు వెళ్ళే అవకాశం లేకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం చట్టవ్యతిరేకమని స్పష్టం చేశారు.ఎఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ ప్రసంగిస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆందోళన తీవ్రతరం చేస్తున్నట్లు చెప్పారు.ఈ నెల 20వ తేదీ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు.24వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.అప్పటికీ సమస్యలకు పరిష్కారం లభించకుంటే జూలై 7వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని శామ్యూల్ వెల్లడించారు.ఎఐటియుసి ఆవిర్భవించి 106 సంవత్సరాలు పూర్తయ్యాయని చెప్పారు.మున్సిపల్ కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని,కార్మికుల సంక్షేమం కోసం ఎఐటియుసి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు.సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.కార్మికుల సంక్షేమం,ఉద్యోగ భద్రత,వేతనాల పెంపు,సామాజిక భద్రత వంటి అంశాలపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.నూతనంగా ఎన్నికైన ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కోన శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.ఈ సందర్భంగా ఎఐటియుసి నాయకులను మున్సిపల్ కార్మికులు,హమాలీ వర్కర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు,సహాయ కార్యదర్శులు జి.బ్రహ్మయ్య,బి.పైడయ్య,పి.కమలాకర్,కోశాధికారి బి.వెంకటేశ్వర్లు,సిపిఐ జిల్లా సీనియర్ నేత కన్నెగంటి రమేష్‌బాబు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు పడమటి బిక్షాలు,బెజ్జం ముఖర్జీ,సింగం వాణిశ్రీ,కొక్కిలగడ్డ దుర్గ,ఆవుల సాంబశివరావు,మేకతోటి మోక్షానందం,జి.సురేష్,నాంచారయ్య,మద్దాల నాంచారమ్మ ,చుక్కాల శ్రీనివాసరావు,పడమటి అనూరాధ,మార్తమ్మ,సముద్ర వేణి,భూపతి గిరి,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు: సిఐ దివాకర్



రేపల్లె, జూన్ 19, ప్రభాతవార్త:బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని రేపల్లె ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.దివాకర్ చెప్పారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ మద్యం షాపులకు కేటాయించిన రూమ్స్‌లో మాత్రమే మద్యం సేవించేలా చూసుకోవాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి ప్రజల శాంతికి భంగం కలిగించిన వారిపై,అనధికారికంగా బెల్ట్‌షాపుల ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణ యజమానులు మద్యం విక్రయాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

## వాడరేవులో అత్యాధునిక మెరైన్ పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రారంభం

బాపట్ల, జూన్19,ప్రభాతవార్త,ప్రతినిధి: బాపట్ల జిల్లా ప్రముఖ పర్యాటక కేంద్రం వాడరేవు సముద్రతీరంలో అత్యాధునిక మెరైన్ పోలీస్ అవుట్‌పోస్ట్‌ను శుక్రవారం ప్రారంభించారు. కోస్టల్ ఐజీ గోపీనాథ్ జెట్టి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్య, ఆధ్యాత్మికవేత్త రమానంద సరస్వతి స్వామి పాల్గొన్నారు. అనంతరం అధికారులు అవుట్‌పోస్ట్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు.



**72 కి.మీ. తీరప్రాంతానికి మరింత నిఘా**

ఈ సందర్భంగా ఐజీ గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ కొత్తపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 72 కిలోమీటర్ల మేర విస్తరించి ఉండటంతో ఒకే స్టేషన్ ద్వారా తీరప్రాంత భద్రతను సమర్థంగా పర్యవేక్షించడం సవాలుగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖుల సహకారంతో అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ తీరప్రాంతంలో పర్యాటకుల భద్రత, సిబ్బందికి అవసరమైన మౌలిక వసతుల కల్పనపై కోస్టల్ ఐజీతో చర్చించామన్నారు. వాడరేవులో రిసార్ట్‌ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో స్థానిక పోలీసులు, సంబంధిత సిబ్బంది, రిసార్ట్‌ల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులతో త్వరలో సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మెరైన్ సౌత్ డీఎస్పీ బాలి రెడ్డి, కొత్తపట్నం మెరైన్ సీఐ రమేష్‌బాబు, రామాయపట్నం మెరైన్ సీఐ శివన్నారాయణరెడ్డి, నిజాంపట్నం మెరైన్ సీఐ సురేష్‌కుమార్, సూర్యలంక మెరైన్ సీఐ లక్ష్మారెడ్డి, చీరాల రూరల్ సీఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎల్. సుధాకర్

బాపట్ల, జూన్19,ప్రభాతవార్త,ప్రతినిధి: ఏపీలో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఎల్.సుధాకర్ శుక్రవారం బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఎస్పీ జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ అంశాలపై అడిషనల్ ఎస్పీతో చర్చించారు.



## రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం



బాపట్ల, జూన్19,ప్రభాతవార్త,ప్రతినిధి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బాపట్ల పట్టణంలోని తూర్పు సత్రంలో 2 ఏళ్ళ నమ్మకం అభివృద్ధి సంక్షేమం విజయోత్సవ సభ అంగరంగ వైభవంగా జరిగింది. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజలు, మహిళలు, కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.సభ ప్రారంభానికి ముందు వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతి, సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముఖ్య అతిథులు ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా ఇన్ ఛార్జ్, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మసభలో మాట్లాడుతూ, గత రెండేళ్ల కూటమి పాలన రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వందకు వంద శాతం నిలబెట్టుకుంటూ 'అభివృద్ధి సంక్షేమం' రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అలాగే యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురావడంలో చూపిస్తున్న వేగం అద్భుతమన్నారు. ఈ విజయగర్జన సభలో జిల్లా అధికారులు, నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు

## మహిళా సంక్షేమంలో బాపట్ల టాప్!

### రెండేళ్లలో రూ. 6,801.8 కోట్ల లబ్ధి: 29 శాఖల ద్వారా 42 పథకాల అమలు



బాపట్ల, జూన్19,ప్రభాతవార్త,ప్రతినిధి: బాపట్ల జిల్లాలో మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గత రెండేళ్ల కాలంలో జిల్లాలోని 29 శాఖల పరిధిలో 42 సంక్షేమ పథకాల ద్వారా మహిళా లబ్ధిదారులకు రూ. 6,801.8 కోట్ల విలువైన ఆర్థిక లాభాన్ని చేకూర్చామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం బాపట్ల జిల్లా కేంద్రంలోని తూర్పు సత్రం మైదానంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన 2 ఏళ్ల పాలన నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సాధించిన ప్రగతి గణాంకాలను కలెక్టర్ వివరించారు.

# తరలిపోతున్న అటవీ సంపద!

## పట్టించుకోని అటవీ శాఖ అధికారులు

కారంపూడి, జూన్ 19 ప్రభాతవార్త: ఈశ్వరుని ఆజ్ఞలేనిదే చీమైనా కుట్టదు అన్న చందాన అటవీశాఖ అధికారుల అనుమతి లేకుండా అటవీ సంపద బయటకు పోదన్నది కూడా సత్యమే. ఈ నేపథ్యంలో కారంపూడి, బొల్లాపల్లి మండలాల సరిహద్దుల్లో దట్టమైన అడవి ప్రాంతం ఉంది. అడవిలో ఉండే చెట్లను నరికి కారంపూడి నుంచి పిడుగురాళ్ళ, వినుకొండ కలప కోత మిషన్లకు తరలిస్తున్నారు. కలపను తరలించే వ్యక్తులు అటవీ శాఖ అధికారుల అనుమతి ఉండాలి కానీ, అలాంటి అనుమతులు లేకుండా స్వేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నా అటవీశాఖ అధికారులు మౌనంగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజూ అటవీ సంపద తరలిస్తున్నా అధికారులు మాత్రం కనుచూపు మేర కూడా కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. ముందస్తుగానే అక్రమార్కులు అధికారులకు సమాచారం ఇవ్వడం, వారికి ముడుపులు కూడా అందించడంతో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం. అటవీశాఖ ఉన్నతాధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో కింది అధికారులు ఆడింది ఆట పాడింది పాటలా ఉంది.

**వనమహోత్స వానికి తూట్లు**

చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అటవీశాఖ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి కూటమి నేతలు, అధికారులు చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం కార్యాలయాలు, పాఠశాలల్లో మొక్కలు నాటే మహోత్తర కార్యక్రమం చేశారు. అడవి ప్రాంతంలో కూడా లక్షల రూపాయలు ఖర్చుతో మొక్కలు నాటిస్తున్నా అక్రమార్కులు మాత్రం అడవిలో ఉండే చెట్లను నరికించి యథేచ్ఛగా కోతమిషన్లకు తరలిస్తున్నారు.

**అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోరు**



అడవీ సంపద క్రమంగా తరలిపోతుందని అధికారులకు సమాచారం అందిస్తున్నా పట్టించుకోని వైనం కనిపిస్తుంది. సమీప నల్లమల అటవీ ప్రాంతం నుంచి వాహనాలలో కలప కారంపూడి నుంచి కోతమిషన్లకు తరలిస్తున్నారని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా జవాబు నిల్. ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా తరలిపోతున్న కలపను అరికట్టాలని, అడవి సంపదను రక్షించి, అడవి పచ్చగా ఉండేలా చూడాలని పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# కూటమి పాలనలో ప్రగతి పథం.. రెండేళ్ల నమ్మకం... విజయవంతం!

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వానికి రెండు కళ్లు

బాపట్ల,జూన్19,ప్రభాతవార్త,ప్రతినిధి: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పురోభివృద్ధిలోకి తీసుకువెళ్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, రాష్ట్ర గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలపై రెండేళ్ల నమ్మకం పేరుతో బాపట్ల





పట్టణం తూర్పు సత్రం మైదానంలో జిల్లా యంత్రాంగం శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభ జయప్రదంగా సాగింది. రెండేళ్ల పాలనలో జిల్లా ప్రగతి నివేదికను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ప్రకటించడంతో ప్రజల కరతాల ధ్వనులు, ఈలలు, కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగింది. హర్షధ్వానాలతో ప్రభుత్వానికి ప్రజలు అభినందనలు తెలిపారు. అభివృద్ధిని చాటుతూ ఆయా పథకాలపై అవగాహన కల్పించేలా ఏర్పాటుచేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ పథకాలు పొంది ఆర్థికంగా ఎదిగిన మల్లేశ్వరి, రమ్య సరస్వతి, పద్మజలు తమ అనుభవాలను పంచుకున్నారు.



అనంతరం డి ఆర్ డి ఏ సెర్ప్ ద్వారా 1,05,015 మంది డ్వాక్రా మహిళలకు రూ.195 కోట్ల రుణాలు, మెప్మా ద్వారా 1,837 మంది డ్వాక్రా మహిళలకు రూ.34.13 కోట్లు, తదితర యూనిట్లను ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

**మహిళా సాధికారతే లక్ష్యం: మంత్రి పార్థసారథి**

మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు. మన పిల్లలకు గౌరవప్రదమైన మంచి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆహ్వానిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. స్త్రీ పేరుతో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ.కోట్లు ఖర్చులు మిగిల్చామన్నారు. మహిళలను లక్ష్యాధికారులు,వ్యాపారవేత్తలను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మీ ఓటు చాలా విలువైనదని, ఐదేళ్ల జీవితాన్ని ప్రభావితం చేస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

**సుభిక్షంగా రాష్ట్రం: మంత్రి అనగాని సత్యప్రసాద్**

ప్రజలు సుభిక్షంగా, రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని కుటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కేంద్రంలో 12 ఏళ్ల మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో రెండేళ్లుగా సాగుతున్న నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వివరించారు. పకడ్బందీగా రీ సర్వే తో 14 భద్రత ప్రమాణాలతో రాజముద్ర వేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు రెండేళ్ల పాలనలోనే వస్తున్నాయని, సూర్యలంక బీచ్ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి కానుందన్నారు.

**రూ.18 వేల కోట్ల కేంద్ర నిధులు: ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్**

స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాల్గవ స్థానానికి చేరిందన్నారు. బాపట్ల జిల్లాలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.12 వేల కోట్లు, జాతీయ రహదారులకు మరో రూ.6000 కోట్లు కేంద్ర నిధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఇంటి నుంచి లక్షాధికారులు రావాలని ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.

**ప్రజా రంజిత పాలన:బిటి నాయుడు (ఎమ్మెల్సీ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో పాలన సాగిస్తున్నాయని చెప్పారు.

**పోతుల సునీత (ఎమ్మెల్సీ):** పర్యాటక రంగంగా బాపట్ల, చీరాల పట్టణాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

**ఎం ఎం కొండయ్య (చీరాల ఎమ్మెల్యే):** కేంద్ర నిధుల కేటాయింపులతో రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందన్నారు.

**ఏలూరి సాంబశివరావు (పర్చూరు ఎమ్మెల్యే):** చంద్రబాబు నాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవంతో సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందన్నారు. సాగునీటి సంఘాలు జీవం పోసుకోవడంతో వ్యవసాయ రంగం గాడిలో పడిందన్నారు.

**నక్కా ఆనందబాబు (వేమూరు ఎమ్మెల్యే):** పొదుపు మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదుగుతున్నారని వివరించారు.

**వేగేశన నరేంద్ర వర్మ (బాపట్ల ఎమ్మెల్యే):** రాష్ట్రంలో 1.50 కోట్ల మందిని పారిశ్రామికవేత్తలను చేయాలనే యజ్ఞంతో సీఎం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

**గంజాయిపైఆపరేషన్ వజ్రా: ఎస్పీ ఉమామహేశ్వర్**

:పజల నమ్మకం, సంక్షేమం, భద్రత అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. చిన్నారులు, బాలికల భద్రతకు ఒక లక్షకు పైగా శక్తి టీమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఆపరేషన్ వజ్రా పేరుతో గంజాయిని అరికట్టామని, నేరాలకు పాల్పడే 50 మంది పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షలు విధించామన్నారు. రహదారుల ప్రమాదాలను అరికట్టడానికి శిరో రక్షపేరుతో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠరాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి శ్రీనివాసరావు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్ పాపారావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ సోమయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు మంపాటి అంద్రేయ,కూటమి నాయుకులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ల దంపతులు



పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన స్వామివారి శాంతి కళ్యాణం, పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులు పాల్గొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర వ్వహించారు. పూజల్లో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దంపతులు పాల్గొని అగ్నిదేవునికి హోమ ద్రవ్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొని మొక్కులు తీర్చుకున్నారు. వేదపండితులు, అర్చకస్వాములు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ దంపతులకు వేదాశీర్వచనం చేశారు. భక్తులందరికీ తీర్థప్రసాద గోష్ఠి జరిగింది.

## సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: ప్రతి ఓటరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎందేటి వెంకట సుబ్బయ్య అన్నారు. 19వ వార్డు, ఎస్టీ కాలనీలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎందేటి పాల్గొని పలు సూచనలు చేశారు. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫారాన్ని పూర్తి చేసి బిఎల్వోలకు మళ్ళీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేర్పులు, మార్పులు, తీసివేతలు తదితర ఆప్షన్లు ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా తయారు చేయడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో తట్టా సుబ్రహ్మణ్యం, మన్నెం గోపికృష్ణ, అద్దూరి మణికంఠ తదితరులున్నారు.



## సంగం డెయిరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి


పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: పాడి రైతులు సంగం డెయిరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంగం డెయిరీ బాపట్ల ఏరియా జోనల్ మేనేజర్ టి.వీరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సంఘం భవనంలో పాడ ఇరైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేంద్రకుమార్ మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధితోపాటు, పాడి రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం కూడా డెయిరీ పనిచేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. పడ్డ దూడల నిర్వహణపై పలు సూచనలు చేశారు. పడ్డ దూడలు పుట్టే సార్టెడ్ సెమన్ వినియోగంపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. ఇప్పటికే పుట్టినటువంటి దూడలకు వాడాల్సిన కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఆఫీసర్ నవీన్, గ్రామ పెద్దలు, డెయిరీ అధికారులు పాల్గొన్నారు.



## నాణ్యమైన సేవలు అందించాలి

### నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయలక్ష్మి-మండలంలో ప్రత్యేకాధికారి సుడిగాలి పర్యటన

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: వైద్యశాలకు వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని, తద్వారా ప్రజల మెప్పు పొందాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ విజయలక్ష్మి ఆదేశించారు. మండల పరిధిలోని మన్నవ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న వైద య సేవలను అడిగి తెలుసుకొన్నారు. వైద్యశాలలో వసతులు త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితరాలను ఆమె పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ ఉర్దూ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల పిల్లల హాజరు, ఇతర రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ ఏడాది కొత్త విద్యార్థులు ఎంత మంది చేరారు, విద్యార్థులకు ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు తదితర సామాగ్రి ఏ మేరకు అందించారన్న విషయాలను అడిగి తెలుసుకొన్నారు.మధ్యాహ్న భోజన పథకం సాగుతున్న తీరును అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులందరూ పాఠశాలలోనే భోజనం చేస్తున్నారా.?లేదా..? అనే విషయాలపై ఆరా తీశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామాన్ని సందర్శించి అక్కడ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలోని యూరియా, డిఏపి నిల్వలను పరిశీలించారు. గ్రామంలో ఎంత మంది కౌలు రైతులు ఉన్నారన్న విషయాన్ని అడిగి తెలుసుకొన్నారు. ప్రత్యేకాధికారి వెంట ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, ఎపిఎం జోయిబాబు, సీసీ బ్లూలా కిరణ్, సీసీ విజయబాబు తదితరులు పాల్గొన్నారు.



## రసాయనిక ఎరువుల వల్ల భూమి చౌడుబారుతుంది

పొన్నూరు, జూన్ 19,ప్రభాతవార్త: రైతులు భూముల్లో రసాయనిక ఎరువులను అధిక మోతాదులో ఉపయోగించడం వల్ల భూములు చౌడుబారిపోతాయని లాంఫారం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎం.గంగాదేవి సూచించారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాదేవి మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించుకొని భూమి యొక్క స్వభావం ద్వారా మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. మరో శా స్త్రవేత్త సీహెచ్ శ్రీలత మాట్లాడుతూ రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను ఎకరాకు ఒకటి రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. భూమిలో భాస్వరము యొక్కకు సరిగా అందుటకు ఫాస్పరస్ సాల్యుబుల్ బ్యాక్టీరియా ఎకరాకు 500ఎంఎల్ భూమిలో వినియోగించాలన్నారు. బయో ఫెర్టిలైజర్స్ వనిఇయోగించాలని సూచించారు. దీని ద్వారా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి భూసారం పెరుగుతుందని చెప్పారు. ఎడిఎ వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులకు ఏపిఏఐఎంఎస్-2.0యాప్ ద్వారా యూరియా, డిఏపి అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు గత ఖరీఫ్ పంట ఈ క్రాప్ ద్వారా నమోదు అయిన రైతులకు యాప్ ద్వారా నేరుగా ఎరువులు అందుతాయన్నారు. కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా ప్రతినిధులు పాల్గొని నానో యూరియా, డిఏపి వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి రాజ్‌వంశీ, పచ్చలతాడిపర్రు పిఏసిఎస్ చైర్మన్ గంధం సురేంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# అమెరికా, ఇరాన్ చర్చలకు బ్రేక్



## లెబనాన్‌పై ఆగని ఇజ్రాయెల్ దాడులు

## యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ పర్యటన రద్దు

## తుది ఒప్పందం కోసం 60 రోజుల ప్రక్రియ ఆరంభం

## చర్చల కొత్త తేదీ త్వరలో ప్రకటించే అవకాశం

**వాషింగ్టన్/దుబాయ్/జురిచ్, జూన్ 19:** లెబనాన్‌లో ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో, శనివారం స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన అమెరికా– ఇరాన్ చర్చలు రద్దయ్యాయి. ఇదిలా ఉండగా, స్విస్ పర్యాటక ప్రాంతంలోని బ్యూర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ప్రారంభం కానున్న సాంకేతిక చర్చల సన్నాహాలు చాలా వరకు పూర్తయ్యాయని, అయితే తాను హాజరయ్యే ప్రణాళికలను విరమించుకున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఏర్పాట్లకు సంబంధించిన సమస్యలు కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. శ్వేతసౌధం ప్రతినిధి మాట్లాడుతూ, 'ఉపాధ్యక్షుడు ఇప్పటికే చెప్పినట్లుగా సాంకేతిక చర్చల ప్రణాళికలు ఇంకా తుది రూపం దాల్చలేదు. అది పూర్తి కాగానే వెంటనే అమెరికా ప్రతినిధి బృందం బయలుదేరేందుకు సిద్ధంగా ఉంది. అయితే ఇలాంటి చర్చల ఏర్పాట్లు ఎప్పుడూ సంక్లిష్టంగానే ఉంటాయి. ప్రస్తుతం ఉపాధ్యక్షుడు ఈ రాత్రి స్విట్జర్లాండ్‌కు వెళ్లడం లేదు' అని తెలిపారు. అంతకు ముందు, టెహ్రాన్ ఆలోచనా విధానం తెలిసిన ఒక మూలం, ఇరాన్ ప్రధాన సంధానకర్త మొహమ్మద్ బాకర్ ఖాలిబాఫ్ హాజరయ్యే ప్రణాళికలో లేరని చెప్పింది. చర్చలు వాయిదా పడ్డాయని, చర్చలకు సహకరించేందుకు స్విట్జర్లాండ్ సిద్ధంగా ఉందని, సంబంధిత సన్నాహక పనులు కొనసాగుతున్నాయని స్విస్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దీంతో, మధ్యంతర ఒప్పందాన్ని మరింత శాశ్వతమైన మధ్యప్రాచ్య శాంతి ఒప్పందంగా మార్చేందుకు జరగాల్సిన చర్చల సమయంపై కొత్త అనిశ్చితి నెలకొంది. స్విట్జర్లాండ్‌లో జరగాల్సిన సమావేశం వాయిదా పడటంపై ఇరాన్ నాయకులు వెంటనే స్పందించలేదు. అయితే, సమగ్ర కాల్పుల విరమణ అమల్లోకి వస్తేనే తదుపరి చర్చలు సాధ్యమవుతాయని ఇరాన్ చెప్పినట్లు హిజ్బుల్లా శాసనసభ్యుడు హసన్ ఫద్లల్లా పేర్కొన్నారు. లెబనాన్‌లో వైమానిక దాడుల్లో 18 మంది, హిజ్బుల్లా మిలిటెంట్ల చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మరణించడంతో అక్కడ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఈ పరిణామం చర్చలపై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ఎందుకంటే విస్తృతమైన అమెరికా–ఇరాన్ ఒప్పందంలో ఆ ఘర్షణలను ముగించడం ఒక షరతు. సమగ్ర కాల్పుల విరమణ లేకుండా అమెరికాతో చర్చలు కొనసాగలేవని, ఇజ్రాయెల్ తన దాడులను నిలిపివేసేలా చూడాల్సిన బాధ్యత వాషింగ్టన్‌దేనని ఇరాన్ తమ బృందానికి చెప్పిందని హిజ్బుల్లా సీనియర్ వర్గాలు ఒకరు తెలిపారు. అమెరికా– ఇరాన్ మధ్య కుదిరిన 14 అంశాల అవగాహన ఒప్పందం (ఎంఓయు) అమలుకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయడమే లక్ష్యంగా శుక్రవారం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఈ చర్చలు జరగాల్సి ఉంది. అయితే ప్రయాణంపై వాన్స్ సందేహాలు వ్యక్తం చేయడంతో సమావేశం తేదీ ఇంకా ఖరారు కాలేదని ఇరాన్ ప్రతినిధులు తెలిపారు.

**తుది ఒప్పందం కోసం నిర్దేశించిన 60రోజుల ప్రక్రియ ప్రారంభం:** అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ గురువారం వైట్ హౌస్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంలోని తొలిదశ అంశాలకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. అవగాహన ఒప్పందంలో పేర్కొన్న 60రోజుల గడువు గురువారం నుంచే ప్రారంభమైందని చెప్పారు. ఈ కాలంలో ఇరుపక్షాలు అణుకార్యక్రమం, ఆంక్షల సడలింపు, భద్రతాఏర్పాట్లు తదితర అంశాలపై సాంకేతిక స్థాయిలో చర్చలు జరుపనున్నట్లు తెలిపారు.

**ట్రంప్ కీలక వ్యాఖ్యలు:** ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి స్థాపనకు అమెరికా పూర్తిగా కట్టుబడి ఉందని, జరుగుతున్న చర్చలు విజయవంతం కావాలంటే పశ్చిమాసియాలోని అన్ని పక్షాలు తమ నిబద్ధతను కొనసాగించాలని కోరారు. లెబనాన్, హిజ్బుల్లా, ఇజ్రాయెల్ సహా అన్ని రంగాల్లో సంపూర్ణ కాల్పుల విరమణ అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ట్రంప్, ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పోస్టు చేశారు.

**ఉల్లంఘిస్తే తీవ్రంగా స్పందిస్తాం: ఇరాన్** ఈ నేపథ్యంలో అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరికలు జారీచేసింది. డీలకు సంబంధించిన చర్చల నేపథ్యంలో అమెరికా దాని మిత్రపక్షాలు దురుద్దేశంతో వ్యవహరించినా, ఒప్పందాన్ని ఉల్లంఘించినా, మితిమీరిన డిమాండ్లు చేసినా తమ స్పందన తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. యుద్ధంలో ఇప్పటికే గట్టి దెబ్బ తిన్నారు. మళ్లీ అదే దారిలో నడిస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు.





# లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి: 18 మంది మృతి

## అటు హిజ్బుల్లా చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు హతం


**టెల్‌అవీవ్/టెహ్రాన్, జూన్ 19:** ఇజ్రాయెల్ గురువారంరాత్రి దక్షిణ లెబనాన్‌పై జరిపిన వరుస వైమానిక దాడుల్లో 18 మంది మరణించారు. అదే సమయంలో హిజ్బుల్లా చేతిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు కూడా మరణించారు.
ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ సంస్థ హిజ్బుల్లాకు సంబంధించిన 80 లక్ష్యాలపై దాడి చేసి, దానిలోని "దజన్ల కొద్దీ" సభ్యులను హతమార్చినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) తెలిపాయి. మధ్యప్రాచ్యంలో సంఘర్షణను అంతం చేసే లక్ష్యంతో, లెబనాన్‌లో శాశ్వత శత్రుత్వ విరమణతో సహా, అమెరికా–ఇరాన్ ఒక ఒప్పందంపై సంతకం చేసిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఒప్పందం ప్రకటించినప్పటి నుండి ఇజ్రాయెల్, హిజ్బుల్లా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని నబాటియే జిల్లాలో గురువారం రాత్రి జరిగిన బాంబు దాడులు యుద్ధంలోనే అత్యంత తీవ్రమైనవని లెబనాన్ ప్రభుత్వ వార్తా సంస్థ అభివర్ణించింది. ఈ దాడుల్లో కనీసం 18 మంది మరణించగా, 33 మంది గాయపడ్డారు. అనేక భవనాలు దెబ్బతిన్నాయి. దక్షిణ లెబనాన్‌లో ఒక ఇజ్రా యెల్ బృందంపై తాము మెరుపుదాడి చేశామని, గైడెడ్ క్షిపణులతో మూడు ట్యాంకులను ధ్వంసం చేశామని, అలాగే సైనికులను రాకెట్, ఫిరంగి కాల్పులతో లక్ష్యంగా చేసుకున్నామని హిజ్బుల్లా తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నలుగురు సైనికుల మృతికి సంతాపం తెలిపారు. "హిజ్బుల్లాపై పూర్తి శక్తితో దాడి చేయాలని" తాను ఇజ్రాయెల్ రక్షణ దళాలను ఆదేశించినట్లు శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్లడిం చారు. "నా ఆదేశం స్పష్టం: మా సైనికులపై గానీ, మా భూభాగంపై గానీ దాడులను ఇజ్రాయెల్ సహించదు. ఈ దాడులకు హిజ్బుల్లా నుండి చాలా భారీ మూల్యం వసూలు చేస్తుంది" అని ఆయన అన్నారు. "ఇజ్రాయెల్ దాడుల విస్తరణ ఒక ప్రమాదకరమైన, ఖండించదగిన ఉద్రిక్తతను పెంచడమే" అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్‌ఔన్ అన్నారు. "వీలైనంత త్వరగా సమగ్ర కాల్పుల

# అర్ధరాత్రి చత్తీస్‌గఢ్ సిఎం అత్యవసర కేబినెట్ సమావేశం

## కేబినెట్ శాఖల్లో మార్పులు,చేర్పుల కోసమేనన్న ప్రచారం

**రాయ్‌పూర్,జూన్ 19:** ముఖ్యమంత్రి ఆకస్మిక పిలుపుతో పలువురు మంత్రులు ఆయన అధికార నివాసానికి చేరుకున్నారు. అర్ధరాత్రి వరకు కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. దీంతో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరుగనున్నదా మంత్రుల శాఖలు మారబోతున్నాయా అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి, గురువారం సాయంత్రం ఆకస్మిక ఆదేశాలు జారీ చేశారు. మంత్రులందరిని తన అధికారిక నివాసానికి పిలిపించారు. దీంతో పలువురు మంత్రులు ముందుగా నిర్ణయించుకున్న తమ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. హుటాహుటిన రాయ్‌పూర్‌కు తిరిగి వచ్చారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో సీఎం విష్ణుదేవ్ సాయి అధికార నివాసంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. శుక్రవారం తెల్లవారు జామున 1:40 గంటల వరకు ఇది కొనసాగింది. ఈ అసాధారణ మంత్రివర్గ సమావేశంలో ఉప ముఖ్యమంత్రులు, సీనియర్ మంత్రులతో పాటు బీజేపీ సంస్థాగత అగ్ర నాయకులు కూడా హాజరయ్యారు. దీంతో రాజకీయ వదంతులు జోరందుకున్నాయి. బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరుగనున్నదా శాఖలు మారబోతున్నాయా పదవీకాలం మధ్యలోనే ప్రభుత్వ పనితీరుపై బీజేపీ నాయకత్వం అసంతృప్తిగా ఉన్నదా అన్న ఊహాగానాలు వెల్లువెత్తాయి. ఈ అత్యవసర మంత్రివర్గ సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ మీడియాతో మాట్లాడారు. ఈ ఊహాగానాలకు తెరదించేందుకు ఆయన ప్రయత్నించారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అసలు చర్చ జరుగలేదని తెలిపారు. మరోవైపు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరసంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పనితీరును సమీక్షించుకున్నామని, భవిష్యత్ పాలనకు సంబంధించిన ప్రాధాన్యతలపై చర్చించినట్లు బీజేపీవర్గాలు తెలిపాయి. ప్రభుత్వం ,బీజేపీ మధ్య సమన్వయ బలోపేతంతో పాటు ప్రధాని మోడీ అధికారంలోకివచ్చి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సమావేశంలో సమీక్షించినట్లు వెల్లడించాయి.

# అమెరికా కోసం ఇరాన్ 'కోవర్ట్ సెల్స్'



**టెహ్రాన్, జూన్ 19:** అమెరికా–ఇరాన్ యుద్ధానికి సంబంధించి ఓ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఉద్రిక్తతల సమయంలో గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడుల కోసం ఇరాన్ పక్కా ప్రణాళికతో కోవర్ట్ సెల్స్‌ను ఉపయోగించుకున్నట్లు తెలిసింది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఓ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. ఉద్రిక్తతల వేళ ఇరాక్‌లో ఈ కోవర్టు సెల్స్‌ను ఐఆర్‌జిసి ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఒక్కో యూనిట్‌లో దాదాపు 10 మంది ఇరాకీ ఫైటర్లను నియమించుకుందట. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకోవడమే వీరి పని. ఈ సెల్స్‌ను ఉపయోగించే ఏప్రిల్ 20 నుంచి మే 15 మధ్య కువైట్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని యుఎస్ బేస్‌లపై దాడులు చేసినట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ కోవర్ట్ యూనిట్ సభ్యులు బస్రా, సమావా నగరాల సమీపంలోని ఎడారి ప్రాంతాల నుంచి కనీసం ఏడుసార్లు డ్రోన్ దాడులు జరిపినట్లు పేర్కొన్నాయి. సాధారణంగా ఇరాక్‌లోని మిలీషియా గ్రూప్‌లతో టెహ్రాన్‌కు సత్సంబంధాలున్నాయి. ఇరాక్‌తోపాటు గాజా, లెబనాన్, యెమెన్ వంటి దేశాల్లో ఈ గ్రూప్ విస్తరించింది. గల్ఫ్‌దేశాల్లో ఐఆర్‌జిసి ఆపరేషన్లకు ఈ ముఠాలు కీలకంగా వ్యవహరిస్తాయి. అయితే, అమెరికా స్థావరాలపై దాడులకు మాత్రం ఈ మిలీషియా నెట్‌వర్క్‌ను ఇరాన్ ఉపయోగించుకోకుండా కోవర్ట్ సెల్స్‌ను ఏర్పాటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇరాక్‌లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్ గ్రూప్ సభ్యులను టెహ్రాన్ కోవర్టులుగా నియమించున్నట్లు సదరు కథనం వెల్లడించింది. ఈయూనిట్లలో ఇద్దరు ఇరాకీ మిలిటరీ అధికారులు, భద్రదతా సిబ్బంది, ఐదుగురు మిలీషియా కమాండర్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# గెలుపు నాది.. ఓటమి వాన్స్‌ది: ట్రంప్ స్టైల్ క్లెయిమ్



**వాషింగ్టన్, జూన్ 19:** ఇరాన్‌తో ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో ఒప్పందం విఫలమైతే ఏం చేస్తారని మీడియా అడిగిన ప్రశ్నకు 'ఒప్పందం సఫలమైతే ఆ ఘనత నా ఖాతాలో వేసుకుంటా, విఫలమైతే ఆ నింద జెడి వాన్స్‌పై వేస్తా'నంటూ నవ్వుతూ బదులిచ్చారు. కాబట్టి ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఉపాధ్యక్షుడికి సూచించారు. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంలో టెహ్రాన్ ఎలాంటి షరతులు విధించకుండానే లొంగిపోయిందని పేర్కొన్నారు. హర్మూజ్ మూసివేతతో ప్రపంచ వాణిజ్య మార్గాలకు అంతరాయం ఏర్పడడంతో ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభం బారి నుంచి కాపాడేందుకు తానే చర్చలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. ఈ ఘర్షణ మరింత విస్తృత ఆర్థిక విపత్తుగా మారకుండా నివారించడానికే ఒప్పందం కుదుర్చుకున్నట్లు ట్రంప్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. తన శక్తికి, అధికారానికి పరిమితులు లేవని వ్యాఖ్యానించారు. మరోవైపు అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇజ్రాయెల్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఇజ్రాయెల్‌పై సాను భూతి ఉన్న ఏకైక దేశాధినేత ట్రంప్ మాత్రమేనని పేర్కొన్నారు. అమెరికా డబ్బుతోనే ఇజ్రాయెల్ అభివృద్ధి చెందుతోందన్నారు. తమ అతిపెద్ద సమస్య అమెరికా అధ్యక్షుడే అని ఇజ్రాయెల్‌లో ఎవరైనా అనుకుంటే వారు ఇప్పటికైనా మేల్కొని తమ దేశం ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితిని గ్రహించాలని సూచించారు.ఇరాన్–అమెరికా చేసుకున్న ఒప్పందంలోని నిబంధనలను పాటించాల్సిన అవసరం లేదని ఇజ్రాయెల్ క్యాబినెట్‌లోని జాతీయ భద్రతా మంత్రి ఇటామర్ బెన్–గ్విర్ పేర్కొన్న నేపథ్యంలో జెడి వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు.



భార్యపై క్రూరమైన దాడి

# బలవంతంగా మూత్రం తాగించిన భర్త

**రాయ్‌పూర్,జూన్ 19:** విడిగా నివసిస్తున్న భార్యకు పలువురితో సంబంధం ఉన్నట్లు భర్త అనుమానించాడు. ఆమె ఇంటికి చేరుకుని పిల్లల ముందే దారుణంగా హింసించాడు. కాళ్లు, చేతులు కట్టేసి కొట్టాడు. జుట్టు కత్తిరించాడు. ఆమెతో బలవంతంగా మూత్రం తాగించాడు. ఛత్తీస్‌గఢ్‌లోని కోరియా జిల్లాలో తార, జితేంద్ర ఘసియా 15ఏళ్ల కిందట ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నారు. వీరికి నలుగురు పిల్లలు ఉన్నారు. వైవాహిక విభేదాలు, భర్త వేధింపుల కారణంగా తార విడిగా జీవిస్తున్నది. ఇళ్లల్లో పనులు చేస్తూ పిల్లలను పోషిస్తున్నది. కష్టకాలంలో సహాయం చేసిన ఒక వ్యక్తి ఇంట్లో ఆమె నివసిస్తున్నది. ఈనెల 14న భార్య తార నివసిస్తున్న ఇంటికి భర్త జితేంద్ర చేరుకున్నాడు. మద్యం సేవించి వచ్చిన అతడు ఆమెను ఇంటి నుంచి బయటకు పిలిచి దూషించాడు. ఇతర వ్యక్తులతో సంబధాలున్నాయని ఆరోపించాడు. భార్య కాళ్లు, చేతులు కట్టేసి కొట్టాడు. పిల్లల ముందే ఆమెను హింసించాడు. జుట్టు కత్తిరించాడు. ముఖానికి నల్లరంగు, ఇంజిన్ ఆయిల్ పూశాడు. తన పిల్లలతో కూడా భార్య చెంపలపై కొట్టించాడు. పిల్లల్లో ఒకరితో మూత్రం తాగించాడు. అలాగే తన మూత్రాన్ని కూడా భార్యతో తాగించాడు. ఆమెను సజీవంగా తగులబెడతానని బెదిరించాడు. మరోవైపు భర్త దాడిలో తీవ్రంగా గాయపడిన తార పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు న్యాయం కావాలని, భర్తకు శిక్ష పడాలని డిమాండ్ చేసింది. దీంతో పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. జితేంద్రను అరెస్ట్ చేశారు. అతడ్ని కోర్టులో హాజరుపర్చిన తర్వాత రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. జితేంద్ర తన భార్యను దారుణంగా కొట్టి హింసించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## అయోధ్య విరాళాల్లో అవకతవకలు రుజువైతే

# ఎవరినీ వదిలిపెట్టం: యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**అయోధ్య,జూన్ 19:** ఉత్తర ప్రదేశ్, అయోధ్యలోని రామ మందిరంలో విరాళాలకు సంబంధించి అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. నిందితులు ఎలాంటివారైనా, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం అయోధ్యలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. రామ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రజలు ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆయన కోరారు. ఈ అంశంపై సిట్ దర్యాప్తు జరుపుతోందని, దీనికి సంబంధించి ఎవరివద్దనైనా ఆధారాలుంటే సిట్‌కు సమర్పించాలని ఆయన సూచించారు. ఆలయ ట్రస్ట్ వినతి మేరకు ఈ అంశంపై దర్యాప్తు జరిపేందుకు సిట్ ఏర్పాటు చేశామని, ఈ అంశంలోని విషయాల్ని సిట్ వెలుగులోకి తెస్తుందని భావిస్తున్నామని యోగి అన్నారు. భక్తులు కూడా ఆలయంపై జరుగుతున్న అనేక దుష్ప్రచారాలను నమ్మకుండా సహనంతో ఉండాలని, ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నాలకు దూరంగా ఉంటూ, రాముడికి సంబంధించి గౌరవం, సహనం కలిగి ఉండాలని భక్తులను కోరారు. రామాలయ ఉద్యమాన్ని కాంగ్రెస్, ఎస్పీలు అడ్డుకుంటున్నాయని, గత ప్రభుత్వాలు రామ భక్తులకు, కర సేవకులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్నారని యోగి గుర్తుచేశారు. గతంలో అయోధ్యలో రామాలయ నిర్మాణాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇక్కడి ఆలయంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు నటిస్తోందని, ఇది ఆ పార్టీ ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనం అన్నారు. రామాలయ ఉద్యమాన్ని కూడా కోర్టులో కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందన్నారు. రామభక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటున్న సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) గతంలో కరసేవకులపై కాల్పులు జరపాలంటూ ఆదేశించిందని, జై శ్రీరామ్ అన్నవారిపై దళాల్ని ప్రయోగించిందంటూ యోగి విమర్శించారు. అయోధ్యలోని రామ మందిరానికి వచ్చిన విరాళాల విషయంలో అవకతవకలు, అక్రమాలు జరిగాయనే విషయం తాజాగా వెల్లడైంది. భక్తులు సమర్పించిన కానుకలు దేవాలయానికి చెందకుండా కొందరు సిబ్బంది కాజేశారని తేలింది. దీనిపై ప్రస్తుతం సిట్ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ విషయంలో కొన్ని ప్రాథమిక ఆధారాలు కూడా లభించాయి.


# కర్ణాటక ఎమ్మెల్సీ మొత్తం స్థానాలు కాంగ్రెస్‌కే

## పట్టు నిరూపించుకున్న సిఎం డికెశివకుమార్



**బెంగళూరు,జూన్ 19:** కర్ణాటక రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మరోసారి తన పట్టును నిరూపించుకుంది. ఈనెల 18న జరిగిన శాసనమండలి ద్వైవార్షిక ఎన్నికల్లో ప్రతిపక్ష బీజేపీ, జేడీఎస్ కూటమికి కోలుకోలేని షాక్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ఐదు స్థానాలను కైవసం చేసుకుంది. 30వ తేదీతో ఖాళీ అవుతున్న 7 ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఈ ఎన్నికల్లో విపక్ష ఎన్డీఏ కూటమికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు భారీగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడి కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయడం సంచలనం సృష్టిస్తోంది. ఈ విజయంతో 75 స్థానాలున్న కర్ణాటక శాసనమండలిలో (ఎగువ సభ) కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీని సాధించి, తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. ఈ ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు తిప్పన్నప్ప కంకన్నూర్, పీవీ మోహన్, బీకే హరిప్రసాద్, శివన్న బీఎస్, వినయ్ కార్తీక్ ప్రకాశ్ అందరూ మొదటి రౌండ్‌లోనే ఘన విజయం సాధించారు. బీజేపీ తరఫున లింగరాజ్ పాటిల్, రఘు ఆర్ విజయం సాధించగా, జేడీఎస్ అభ్యర్థి గోవిందరాజు తీవ్ర పోటీ నడుమ ఓటమి పాలయ్యారు. అసెంబ్లీలో 135 మంది ఎమ్మెల్యేల బలం ఉన్న కాంగ్రెస్ పార్టీ, స్వతంత్రుల మద్దతుతో కలిపి సులభంగానే తన అభ్యర్థులను గెలిపించుకుంటుందని భావించారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులకు ఏకంగా 151 ఓట్లు వచ్చాయి. బీజేపీకి చెందిన ముగ్గురు నుంచి ఏడుగురు, అలాగే జేడీఎస్‌కు చెందిన నలుగురు నుంచి ఏడుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ఓటు వేసినట్లు తెలుస్తోంది. దీనివల్ల ఎన్డీఏ కూటమి ఆశించిన దానికంటే 12 ఓట్లు తక్కువగా నమోదయ్యాయి. ఈ ఘన విజయం నూతన ముఖ్యమంత్రి డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్దరామయ్య నాయకత్వానికి దక్కిన పెద్ద విజయంగా కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఫలితాల అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రజాదరణ చూసి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు తమ మనస్సాక్షి ఓటును కాంగ్రెస్‌కు వేశారని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎస్టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బార్ వంటి నాయకులు తమకు మద్దతు ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. తమ కూటమిలో జరిగిన ఈ వెన్నుపోటుపై బీజేపీ, జేడీఎస్ అగ్రనాయకత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతర్గతంగా దర్యాప్తు జరిపి, క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# చేతబడి చేస్తోందని పనిమనిషిని చంపేసిన డాక్టర్..



**న్యూఢిల్లీ,జూన్ 19:** దేశరాజధాని ఢిల్లీలో దారుణం జరిగింది. చేతబడి చేస్తుందనే అనుమానంతో ఒక డాక్టర్ తన ఇంట్లో పనిచేసే మహిళను దారుణంగా హత్య చేశాడు. హంతకుడైన డాక్టర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం ఢిల్లీలో డా.మనీష్ గుప్తా డెర్మటాలజిస్ట్‌గా పని చేస్తున్నాడు. అతడి భార్య టీనా గుప్తా కూడా డాక్టరే. వారి ఇంట్లో మీనా అనే మహిళ చాలాకాలంగా పని చేస్తుండేది. ఇటీవల ఆ ఇంట్లో కొన్ని మనస్పర్థలు తలెత్తాయి. మనీష్ గుప్తా మాటల్ని అతడి భార్య, కుటుంబ సభ్యులు పట్టించుకోవడం మానేశారు. కుటుంబ సభ్యులు తనను లెక్కచేయకుండా ఉండేందుకు, వారి ప్రవర్తన మారేందుకు పనిమనిషి మీనానే కారణం అని అతడు భావించాడు. ఇదే సమయంలో మీనాను పనిలోంచి తీసేయాలని కొంతకాలంగా భార్య, కుటుంబసభ్యులకు చెబుతూ వచ్చాడు. కానీ, వారు మనీష్ గుప్తా మాటల్ని పట్టించుకోలేదు. ఆమెనే పని మనిషిగా కొనసాగించారు. దీనంతటికీ పని మనిషి మీనానే కారణం అని భావించాడు. కుటుంబ సభ్యులు తన మాట వినకుండా ఆమె చేతబడి చేస్తోందని, ఇంట్లోకి ఆమె నెగెటివ్ ఎనర్జీని తెస్తుందని మనీష్ భావించాడు. దీంతో అతడు మీనాపై కోపం తెచ్చుకున్నాడు. మనీష్ గుప్తా భార్య టీనా గుప్తా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అదే సమయంలో పని మనిషి మీనా ఇంటికివచ్చింది. ఇంట్లో బట్టలు ఉతికి, ఆరేసేందుకు మేడపైకి వెళ్లింది. అప్పుడు ఇంట్లో మనీష్ ఒక్కడే ఉన్నాడు. అప్పటికే మీనాపై ఆగ్రహంతో ఉన్న మనీష్ మేడపై బట్టలు ఆరేస్తున్న మీనా వద్దకువెళ్లి బ్యాట్‌తో ఆమె తలపై బలంగా కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడి కిందపడి గిలగిలా కొట్టుకోసాగింది. అయినా, ఆగకుండా ఆమెను పలుమార్లు కత్తితో పొడిచాడు. అటు తలకు గాయమై రక్తం కారడం,ఇటు అతడు కత్తితో పొడవడంతో మీనా రక్తపుమడుగులో పడిపోయింది. కొంతసేపటికి ఆమె మరణించింది. పోలీసులు వచ్చి అరెస్టు చేసేవరకు ఆమె మృతదేహం వద్దేఉండిపోయాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మనీష్ గుప్తాను అరెస్టు చేశారు.మీనా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# సంక్షిప్త వార్తలు

## రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,జూన్ 19:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రధాని మోడీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడు ఆయనకు మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. శుక్రవారం రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు జరుపుకొంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్‌లో ప్రత్యేక సందేశం పోస్టు చేశారు. లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థిస్తున్నాను అని మోదీ పేర్కొన్నారు. రాజకీయంగా తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. 1970 జూన్ 19న జన్మించిన రాహుల్ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2004లో అమేథీ నుంచి తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

## పాక్‌పై అఫ్ఘాన్ దాడి: పలు ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం



**కాబూల్, జూన్ 19:** పొరుగు దేశమైన పాకిస్థాన్‌లోని ఐసిస్ లక్ష్యాలపై తాము వైమానిక దాడులు జరిపినట్లు తాలిబన్ రక్షణ మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది. బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రావిన్సులలోని పలు స్థావరాలపై దాడులు జరిపినట్లు పేర్కొంది. బలూచిస్తాన్ ప్రావిన్సులోని ఖిలా అబ్దుల్లా జిల్లాలోని గులిస్తాన్ ప్రాంతంలో, చాగై జిల్లాలోని షకరాబ్ ప్రాంతంలో ఉన్న ఐసిస్‌ఖొరాసన్ (ఐసిస్‌కె) స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్ లోపల దాడులకు ప్రణాళికలు రచించడానికి ఈ స్థావరాలను ఉపయోగిస్తున్నారని మంత్రిత్వ శాఖ ఆరోపించింది. పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాప్రావిన్సులోని ఒరక్జాయ్ జిల్లాలోని కంబర్ ఖేల్ ప్రాంతంలో కూడా అదనపు లక్ష్యాలపై దాడులు జరిపినట్లు, అవి ఐసిస్‌కెకు చెందినవని పేర్కొంది.

## మేకేదాటు ప్రాజెక్టుకు తమిళనాడు వ్యతిరేకం



**చెన్నై,జూన్ 19:** కావేరీ నదీ జలాల పంపిణీ విషయంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సాగుతున్న వివాదం మేకెదాటు డ్యామ్ ప్రతిపాదనతో మరోసారి తీవ్రరూపం దాల్చింది. కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద కొత్త డ్యామ్ నిర్మాణానికి జరుపుతున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శుక్రవారం తమిళనాడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి విజయ్ ఒక కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి అధికార పక్షంతో పాటు కాంగ్రెస్, వీసీకే, ఇతర రాజకీయ పక్షాలు పూర్తి మద్దతు ప్రకటించడంతో అసెంబ్లీ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించింది. అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టినసందర్భంగా విజయ్ మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మేకెదాటు ప్రాజెక్ట్ చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కావేరినదీ జలాల వివాదాల ట్రైబ్యునల్ ఇచ్చిన తుదిఅవార్డుతో పాటు, ఈ విషయమై గతంలో దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ఆయన స్పష్టం చేశారు.


## చీలికదిశగా శరద్‌పవార్ ఎన్సీపీ..

**ముంబై,జూన్ 19:** మహారాష్ట్రలో శివసేన (యూబీటీ) చుట్టూ రాజకీయ దుమారం రేగుతుండగా తాజాగా శరద్ పవార్ ఎన్‌సీపీఎస్పీ సైతం ఆ దిశగానే వెళ్తున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. శరద్ పవార్ వర్గానికి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు అజిత్ పవార్ నేషనలిస్ట్ పార్టీ బాంబు పేల్చింది. దీంతో ప్రస్తుతం శివసేన ఎదుర్కొంటున్న పరిస్థితినే ఎన్‌సీపీ ఎస్పీ ఎదుర్కొనే అవకాశం ఉందంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శరద్ పవార్ పార్టీకి చెందిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ పార్టీతో సంప్రదింపులు జరుపుతున్నట్టు ఎన్‌సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా ధర్మారావు ఆత్రం వెల్లడించారు.

20-6Pg6exHMNWJQE_20-6Pg6exHMNWJQE.qxd 19/Jun/26 11:04 PM Page 1



# రెండేళ్ల కూటమి పాలనలో ఆత్మకూరుకు అగ్రస్థానం




**ఆత్మకూరు (నెల్లూరు), జూన్ 19 ప్రభాతవార్త:** రెండేళ్ళ ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వ పాలనలో ఆత్మకూరును అభివృద్ధి, సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో నియోజకవర్గ ప్రజల ఆనందోత్సాహాల మధ్య రాష్ట్రంలో ఎన్‌డిఎక ఊటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా 'నమ్మకం.. అభివృద్ధి.. సంక్షేమం' విజయోత్సవ సంబరాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ రెండేళ్ళ పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలితాలను మంత్రి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గానికి సంక్షేమ కార్యక్రమాలకు 3,467.17 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు 3,084.53 కోట్లు వెచ్చించామని, మొత్తం 6,545.70 కోట్లతో రికార్డు స్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. రైతుల హక్కులను కాపాడేందుకే గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్, పింఛన్లు, ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2 , తల్లికి వందనం వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరిందన్నారు.

దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేయడం తనకు మహా భాగ్యంగా భావిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి దేవాదాయ శాఖకు సంబంధించి నిర్దేశించిన 11ప్రధాన వాగ్దానాల్లో ఇప్పటికే 10 వాగ్ధానాలను అమలు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో 800లకు పైగా పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపడుతూ భగవత్ సంకల్పంతో ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, సోమశిల హైలెవల్ కెనాల్ పనులను పూర్తిచేసి మర్రిపాడు వరకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. సోమశిల రిజర్వాయర్, సంగం బ్యారేజ్, ఎఎస్‌ఆర్ హైలెవల్ కెనాల్, కావలి కాలువ, కనిగిరి రిజర్వాయర్ వంటి కీలక ప్రాజెక్టుల పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు.

ఆత్మకూరు మెట్టప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. మర్రిపాడులో 300ఎకరాల విస్తీర్ణంలో 500కోట్ల పెట్టుబడితో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని దీంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

ఎంఎస్ఎంఈ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు ద్వారా పారిశ్రామిక వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఆత్మకూరు పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆటోనగర్, నగరవనం, క్రీడాప్రాంగణం వంటి ప్రాజెక్టులను మంజూరు చేశామని, మున్సిపాల్టీ పరిధిలో 75కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. గ్రామీణాభివృద్ధికి పల్లె పండుగ కార్యక్రమం కింద భారీ నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు.

గత రెండేళ్లలో ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని మంత్రి పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ఆత్మకూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టంచేశారు. తొలుత ఆర్డీఓ పావని, డిఎల్‌డిఓ రమణయ్యలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. పలువురు సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమకు జరిగిన మంచిని వివరించారు. అనంతరం 28 మంది లబ్ధిదారులకు సుమారు 30లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులనఉ మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోడీతోనే మౌలిక సదుపాయాల పురోగతి



**తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12ఏళ్ళ ప్రగతి జాతీయభద్రత, మౌలిక సదుపాయాల కల్పించబడ్డాయని బిజెపి నాయకులు తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 12ఏళ్ళ ప్రగతి సాధించిన సందర్భంగా తిరుపతి ఆర్టీసి బస్టాండ్‌లో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి మోడీ దేశ పగ్గాలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, దేశం సాధించిన అభివృద్ధి, సంక్షేమం, జాతీయ భద్రత, మౌలిక సదుపాయాల పురోగతిని ప్రజలకు వివరించే ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడంతో సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వృక్షిరెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్ మస్తాన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక్ ప్రభాకర్ నాయుడు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెకాపులకు త్వరలో పట్టాలు పంపిణీ




**ముత్తుకూరు (నెల్లూరు), జూన్ 19 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలో వున్న పిడతా పోలూరులో గత 70 సంవత్సరాల నుంచి పంటలు సాగు చేసుకుంటున్న పల్లెకాపులకు త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల హామీ ఇచ్చారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన పల్లె వీక్షణం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముత్తుకూరు మండలం పిడతా పోలూరు గ్రామంలో నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘం ద్వారా సహజ ఎరువులను తయారు చేస్తున్న కళ్యాణికి ప్రభుత్వం తరపునుంచి ఆర్థిక సహాయం చేయనున్నామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.పిడతా పోలూరులోని కొన్ని కాలనీలలో లో విద్యుత్తును అధిగమించి రానున్న రెండు నెలలలో సరైన విద్యుత్తును అందించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం స్థానిక సచివాలయం వద్ద ప్రజల నుండి అర్జులను స్వీకరించారు. అధికారులు గ్రామంలో గుర్తించిన పలు సమస్యల గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ పలువురు గ్రామస్తులు తెలిపిన గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం పలువురు లబ్ధిదారులయిన పెంచలమ్మ, శీనయ్య తదితరులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. వెంకటమ్మకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ను అందజేశారు. తొలుత సచివాలయం వద్ద డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్‌ని తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్వయ సహాయక గ్రూపు సంఘాలకు 4 లక్షల చెక్కు అందజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పిఎండిఎస్ విత్తనాలను అందజేశారు. అనిమల్ హస్బెండ్రీ శాఖ ద్వారా ఫీడర్ కిట్లను లబ్బిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి నాగ అనూష, డిఆర్‌డిఎపిడి నాగరాజ కుమారి, ఐటీడీఏ పీవో శ్రీనివాసరావు, జిల్లా వైద్యశాఖ అధికారి సుజాత, వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ రాఘవేంద్ర, డీఈవో బాలాజీ రావు, వివిధ శాఖల అధికారులు, మండల రెవెన్యూ అధికారి స్వప్న, మండల పరిషత్ అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల దుర్మార్గాలపై పోరాటం ఆపం

● మాజీ మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం, అలాగే క్రాంతికుమార్ అనుమానాస్పద మృతి కేసులపై సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించాలని వైసిపి సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సాగుతున్న పోలీసుల దుర్మార్గాలపై తమ పోరాటం ఆగే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సాయికృష్ణ ఇంటికి వైసీపీ అధినేత జగన్ వెళ్లి పరామర్శించే వరకు ఈ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. గత నెల 28వ తేదీనే అడ్వకేట్ కనకదుర్గ పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. అయినా సరే బాధ్యులైన పోలీసులపై ఎందుకు కేసు నమోదు చేయలేదు? జగన్ ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు వెళ్తే తప్ప సీఐ మీద కేసు నమోదు చేయరా? అంటే రాష్ట్రంలో లాకప్ డెత్ జరిగిందని ప్రభుత్వం పరోక్షంగా అంగీకరించినట్లే కదా" అని ప్రశ్నించారు. సాయికృష్ణ పిన్ని కనకదుర్గ హైకోర్టులో పిల్ దాఖలు చేసిన తర్వాతే అసలు కథ ప్రారంభమైందని, కేవలం సిఐ నాగరాజును సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటే సరిపోదని మండిపడ్డారు. పేరిపోగు క్రాంతికుమార్ కూడా సదరు సిఐ పెట్టిన థర్డ్ డిగ్రీ టార్చర్ భరించలేకే ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ రెండు మరణాల వెనుక సీఐతో పాటు ఇంకా చాలా మంది ఉన్నతాధికారుల హస్తం ఉందని, వారందరినీ ఈ కేసులో నిందితులుగా చేర్చాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

సాయికృష్ణ మృతదేహానికి సంబంధిం చిన ఫొటోలు, కాళ్లపై ఉన్న గాయాల దృశ్యాలు ఫేక్ అంటూ జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేస్తున్న ప్రచారాన్ని అంబటి రాంబాబు తీవ్రంగా తప్పుపట్టారు. "అవి ఫేక్ ఫొటోలు అయితే సాయికృష్ణను బతికుండగా చూపిం చండి. ఒకవేళ నేను చూపించిన ఆధారాలు తప్పు అయితే నాపై లీగల్‌గా కేసు పెట్టుకోండి. సాయికృష్ణ కేసులో తెరవెనుక ఉన్న పాత్రధారులంతా బయటకు రావాలని, అలాగే దళిత యువకుడు క్రాంతికుమార్ కుటుంబానికి కూడా ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని అంబటి రాంబాబు డిమాండ్ చేశారు.

## రాహుల్ నాయకత్వంలో దేశ ప్రగతి సాధ్యం

● అలిపిరిలో కొబ్బరికాయలు కొట్టిన కాంగ్రెస్ నేతలు



**తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్ష యువ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని దేశ ప్రగతి, సుస్థిరిత సాధ్యమని కాంగ్రెస్ పార్టీ తిరుపతి అర్బన్ జిల్లా అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అలిపిరి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి తమ నేత రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రజా సమస్యలపై అధికార పార్టీని నిలదీసే శక్తి సామర్థ్యాలు కలగజేయాలని ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. 2029లో ప్రజాభిమానంతో భారతదేశ ప్రధానిగా రాహుల్ దేశ పగ్గాలు చేపడతారని విశ్వాసం వెలిబుచ్చుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు కంభంపాటి మురళీకృష్ణ, సుప్రజ, పార్టీ సీనియర్ నాయకుడు చిత్తూరు శివశంకర్ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముసీనా బేగం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆమూరి కృష్ణమూర్తి, పాల మండల శివకుమార్, కార్యదర్శులు తవన్ కుమార్, మోహన్, ఉపాధ్యక్షుడు గొడుగుచింత గోపి, కార్యవర్గ సభ్యుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం



### శ్రీవారి సేవలో హైకోర్టు జడ్జి గోపాలకృష్ణారావు

**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారావు కుటుంబంతో శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.



### కర్ణాటక అభివృద్ధికి శ్రీవారి ఆశీస్సులు కోరా

**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కలియుగ ప్రత్యక్షదైవం ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరానని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డికె శివకుమార్ తెలిపారు. అందరికి శుభాలు కలగాలని, స్వామివారి కటాక్షాలతో కర్ణాటక సస్య శ్యామలం కావాలని వేడుకున్నారు. కర్ణాటక సిఎం హోదాలో డికె శివకుమార్ శుక్రవారం వేకువజామున కుటుంబంతో కలసి ఆలయం వద్దకు చేరుకున్నారు. వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ మీదుగా ఆలయ మహాద్వారం వద్దకు రాగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ మురళీకృష్ణ, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. అనంతరం ఆనందనిలయంలో శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయంలో శివకుమార్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు.

# 'తిరుమల విజన్ -2047'
# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధిపై దృష్టి



**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను "మోడల్ టౌన్"గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించేందుకు "తిరుమల విజన్ -2047"టిటిడి అమలుచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో "స్వర్ణాంధ్ర విజన్-2047"కి అనుగుణంగా పుణ్యక్షేత్రం తిరుమలను అన్ని విధాలా మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు అమలుచేయనున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాంలోని, తిరుపతికి దగ్గరగా ఉన్న చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లికి చెందిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిన్నప్పటినుండే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్ల భక్తివిశ్వాసాలు కలిగి ఉన్నాడు. అదే విశ్వాసంతో దేవుని దర్శనం కోసం వచ్చే భక్తులకు మరింత ఆధ్యాత్మిక భావన కలిగించేలా తిరుమలను తీర్చిదిద్దాలనే సంకల్పం బలంగా ఉంది. ఇప్పటికే కొండపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించకూడదని ఆదేశాలిచ్చారు. అంతేగాక రాజకీయ నాయకులకు ప్రత్యేక ప్రోటోకాల్, హంగు ఆర్భాటం ఉండకూడదని, తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ఇప్పటికే స్పష్టంగా తెలిపారు. తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సి న అవసరాన్ని చంద్రబాబు తెలియజేశారు. తిరుమల ఆధ్యాత్మికం, పవిత్రత, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించి ముందు చూపుతో భక్తులకు సౌకర్యాలు, వసతి, దర్శనాలను మెరుగుపరిచారు.

**విజన్‌డాక్యుమెంట్ -2047 లక్ష్యాలు:** ఆధునిక పట్టణ ప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొందించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళిక లు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్యతలకు ప్రాధాన్యతనివ్వడం, ప్రపంచ వ్యాప్తంగా తిరుమలను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది.

**ప్రణాళిక లక్ష్యాలు:** తిరుమల విజన్ -2047 ప్రణాళిక లక్ష్యాలను మోడల్ టౌన్‌తో మిళితం చేసి ఒక బృహత్తరమైనభవిష్య ప్రణాళికలను రూపొందించడం, తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా నిర్దేశించారు.

ఇప్పటికే తిరుమల పట్టణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టిన టిటిడి విజన్ డాక్యుమెంట్ అవసరాన్ని గుర్తించింది. టిటిడిలో ప్రత్యేకంగా అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. తిరుమలలో నిర్మితమవుతున్న భవనాలను టౌన్‌ప్లానింగ్ నిబంధనల ప్రకారం నిర్మించేలా చూస్తున్నారు. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధంచేయడంలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు. వివరణ్మాతక నివేదికలు (డిపిఆర్‌లు), ప్రాముఖ్యత కలిగిన మౌళిక సదుపాయాలపై కార్యాచరణ ప్రణాళికలను తయారుచేయడం జరుగుతోంది.

## రౌడీయిజాన్ని అరికట్టాం

● విజయోత్సవ సభలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి




విజయోత్సవ సభలో మాట్లాడుతున్న శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రౌడీయిజాన్ని అరికట్టడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసన సభ్యుడు బొజ్జల సుదీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఓ కళ్యాణ మండపంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ళ విజయోత్సవ సభను పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు సారధ్యంలో ఏర్పాటు చేసారు. ఈ సభకు ముఖ్యఅతిధులుగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, జనసేన ప్రతినిధి శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, శ్రీకాళహస్తిలో రెండేళ్ళలో చేపట్టిన అభివృద్ధి, సంస్కరణలకు సంబంధించి వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు శాంతిభద్రతలు అందించాలని కంకణం కట్టుకున్నామన్నారు. ఇది పేదల ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుంది. రెండేళ్ళలో రాష్ట్ర రూపురేఖలు మార్చటానికి ప్రణాళికాబద్దంగా పనిచేసాం. మరో మూడేళ్ళలో శ్రీకాళహస్తి రూపురేఖలు మారిపోతాయని వివరించారు. కూటమిలోని బిజెపి, జనసేన కలసి పనిచేస్తూ పుణ్యక్షేత్రం పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ విజయ సాధనలో తమ పార్టీల కార్యకర్తల సహకారం ఉందన్నారు.

## పద్మావతి అమ్మ తెప్పోత్సవాలకు ఏర్పాట్లు



**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి తెప్పోత్స వాలు ఈనెల 25 నుండి 29 వరకు వైభవం గా నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌తో కలసి జెఇఒ డాక్టర్ శరత్ పరిశీలించారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెప్పోత్సవాల్లో వినియోగించే తెప్పల ఫిట్‌నెస్‌ను పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. అలాగే విద్యుద్దీపాల కాంతుల తో, పుష్పాల అలంకరణలతో తెప్పలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారు లను ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమా చార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలా టాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు జెఇఒ డాక్టర్ శరత్ తెలిపారు. ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని పద్మావతి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆయన భక్తులను కోరారు.

## తోతాపురికి రూ.18 చెల్లిస్తేనే
## రైతుకు గిట్టుబాటు!

**తిరుపతి, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తోతాపురి మామిడికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం లాగే 4 రూపాయలు ప్రోత్సాహకంగా అందజేయడం హర్షదాయకమేనని, ప్రస్తుత పరిస్థితుల్లో రైతన్న ఆదుకునేందుకు ప్రోత్సాహకాన్ని ఆరు రూపాయలకు పెంచాలని ఎపి రైతు సంఘం, మామిడి రైతు సంఘం డిమాండ్ చేశాయి. శుక్రవారం తిరుపతి రైతు సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రామానాయుడు, మామిడి రైతు సంఘం నాయకుడు డా. టి.జనార్ధన్, తిరుపతి రైతు సంఘం అధ్యక్షుడు జి.మునిరత్నం మాట్లాడుతూ ఈ సంవత్సరం తోతాపురికి 18 రూపాయలు చెల్లిస్తే తప్ప రైతుకు గిట్టుబాటు కాదని పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40 వేల మంది మామిడి రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం మద్దతు ధర కల్పించి అమలు జేసే విషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, రైతుసంఘం చిత్తూరు నేత శివారెడ్డి, తిరుపతి ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సాధనే లక్ష్యం



**శ్రీకాళహస్తి, జూన్ 19 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం, మున్సిపాలిటి సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలు శుక్రవారం పట్టణ ప్రజలను ఆకర్షించింది. రెండు శాఖలు ఈ నెల 21 వరకు యోగా సాధన కార్యక్రమాలను తమ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నారు. శుక్రవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యే కార్యక్రమాలను రాజగోపురం సమీపంలో ఏర్పాటు చేసారు. మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఇఒ బికె వవెంకటేశు సారధ్యంలో ఏర్పాటు చేసారు. యోగ సాధకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ మున్సిపల్ దేవస్థానం సిబ్బంది, మెప్మా ప్రతినిధులు సుమారు 300కు పైగా పాల్గొన్నారు.

# మళ్లీ గందరగోళమే!



## సర్వదర్శన టైమ్‌స్లాట్ జారీలో తికమక

**తిరుమల, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్యభక్తులకు మరింత త్వరగా సమయం ప్రకారం దర్శనం చేయించేందుకు టిటిడి ఆఫ్‌లైన్‌లో జారీ చేసే టైమ్‌స్లాట్ టోకెన్లలో మళ్ళీ గందరగోళం నెలకొంది. గత మేనెల 1వ తేదీ నుండి జూన్ 15వరకు వేసవి సెలవులు కొనసాగడం, విపరీతంగా సామాన్యభక్తులు తిరుమలకు తరలిరావడంతో సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధాన్యతనిచ్చింది. ఈ నేపథ్యంలో సిఫార్సులేఖలు కూడా నిలుపుదలచేసిన విషయం విదితమే. వేసవిసెలవుల విపరీత రద్దీతో ప్రతిరోజూ అర్థగంట దాటిన తరువాత తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీ చేసేవారు.

అయితే వేసవిసెలవులు ముగియడంతో భక్తుల రద్దీ కొనసాగుతున్నా పలువురు భక్తులు ఏ సమయంలో టోకెన్లు ఇస్తారో తెలియక తికమకపడుతున్నారు. కొందరు ఉదయం టోకెన్లు జారీచేసే తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు చేరుకుని పడిగాపులు కాసే పరిస్థితి నెలకొంది. అంతేగాక రాత్రివేళ మరీ టోకెన్ల కోసం మధ్యాహ్నం 2గంటల నుండే బారులు తీరడం జరిగింది. దీంతో టిటిడి అధికారులు ఈ గందరగోళం పరిస్థితులు లేకుండా సాఫీగా దర్శనాల టోకెన్లు జారీకి చర్యలు తీసుకున్నారు. ఇదివరకు లాగా గాక శుక్రవారం నుండి ఆ మూడు ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళ గాక పాత విధానంలో మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల మధ్య టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. వారంలో నాలుగురోజులు 8వేల టోకెన్లు, వారాంతంలో 10వేల టోకెన్లు వరకు జారీచేస్తుంటారు.

ఈటోకన్లు ఇవ్వడం ప్రారంభించడంతో గందరగోళంతో తెలియక భక్తులు అధికశాతం సాయంత్రం కౌంటర్ల వద్దకు రావడం జరిగింది. ఈ విషయాన్ని టిటిడి ముందుగా ప్రకటించక పోవడంతో భక్తులు అసహనం చెందారు.

## అన్నదాత సుఖీభవ నిధులు

నగరం ,జూన్ 19 ప్రభాత వార్త: 2026. 27 సంవత్సరానికి సంబంధించి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయు కార్యక్రమాన్ని నగరం మండలంలోని బెల్లం వారి పాలెం లో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ 2 సంవత్సరానికి మొదటి విడత మరియు పీఎం కిసాన్ 23వ విడుదల చేయు కార్యక్రమం పిఎసిఎస్ బెల్లవారిపాలెంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, కూటమి ప్రభుత్వం పార్టీ నాయకులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలియజేశారు

## విద్యా,వ్యవసాయానికి అండగా కూటమి ప్రభుత్వం: టిడిపి

నకరికల్లు, జూన్ 19 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంతో పాటు విద్యా వ్యవస్థకు అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో



శుక్రవారం మాట్లాడారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ ఆంధ్రప్రదేశ్లో రైతాంగానికి తోడుగా ఉండటం జరుగుతుందన్నారు. జూన్ నెలలో వ్యవసాయ పనులు ప్రారంభించక ముందే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాలలో నగదు చెల్లింపులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఈ పథకాన్ని ప్రారంభించేందుకు చిలకలూరిపేట నియోజకవర్గంలోని లింగంగుంట్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం విచ్చేయటం పలనాడు ప్రజలకు, రైతాంగానికి సంతోషం అన్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల కు మేలు జరుగుతుందని తెలియజేశారు. మొత్తంగా 3,125,47 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వ్యవసాయం పట్ల అన్నదాతల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో అండగా నిలుస్తుంది అన్నారు. మరోవైపు ఆక్వా, పొగాకు రైతులకు సంబంధించి వారి సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటుంది అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ఆక్వా దాణా ధర నాలుగు రూపాయలు తగ్గించేందుకు కృషి చేయడం విశేషం అన్నారు. అదేవిధంగా మామిడి,పొగాకు రైతులకు అన్యాయం జరగకుండా గిట్టుబాటు ధరను ప్రభుత్వం అందించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని తెలియజేశారు. మరోవైపు ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే చదువుకునే ప్రతి విద్యార్థికి అండగా నిలిచేందుకు ప్రభుత్వం తల్లికి వందనం పథకం అందజేస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలో నిర్ణయించిన ఫీజులను అమలు చేసేందుకు మంత్రి లోకేష్ అధికారులకు ఆదేశాలను ఇచ్చారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థుల కోసం రెండు లక్షల మంది విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు ప్రభుత్వం అందజేసే చర్యలు తీసుకుంటుంది అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుకు అనవసర నిబంధనలు తొలగించి మంత్రి లోకేష్ సులభతరం చేయడం శుభపరిణామమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య వివరించారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కించుకున్న కడియాల అభయ్

రొంపిచర్ల, జూన్ 19 ప్రభాతవార్త : నరసరావుపేటలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఐడీపీఎస్) లో ఎల్.కే.జీ చదువుతున్న కడియాల అభయ్, ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ ఈ ఘనతను అధికారికంగా గుర్తించిందని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్. సబిత శుక్రవారం తెలిపారు. కేవలం ఐదు నిమిషాలలోపే ప్రపంచపటం లోని 90 దేశాల పేర్లను వాటి రాజధానులతో పాటు అనర్గళంగా చెప్పి కడియాల అభయ్ అసాధారణ జ్ఞాపకశక్తిని ప్రదర్శించాడన్నారు. అభయ్ సాధించిన ఈ అద్భుతమైన విజయం అతని కుటుంబానికి, పాఠశాలకు, మరియు ప్రాంతానికి అపారమైన గర్వాన్ని తెచ్చిపెట్టింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ల కుమారుడే అభయ్. ఇంత చిన్న వయసులోనే తమ కుమారుడు సాధిస్తున్న అసాధారణ మేధో సామర్థ్యాల పట్ల ఆనందంగా ఉందని తల్లి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి చెబుతున్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం బాల మేధావి కడియాల అభయ్ ని పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఎన్. ప్రకాష్ రావు, ప్రిన్సిపాల్ తేజస్విని అభినందనలు తెలిపారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక


నరసరావుపేట టౌన్, జూన్ 19 ప్రభాతవార్త : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) మాజీ అధ్యక్షులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం పల్నాడు



జిల్లా కాంగ్రెస్ కమిటీ ఘనంగా నిర్వహించారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల రెడ్డి దిశానిర్దేశంలో, జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో స్థానిక అమ్మానాన్నల ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ వృద్ధులకు అలెగ్జాండర్ స్వయంగా భోజనాలు వడ్డించారు. నిరంతరం ప్రజా పక్షాన నిలిచే రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే ఈ సేవా కార్యక్రమం చేపట్టామని అలెగ్జాండర్ తెలిపారు. వై.ఎస్. షర్మిల రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## ఘనంగా సంకా బాలాజీ గుప్తా జన్మదిన వేడుకలు


మంగళగిరి, జూన్ 19, ప్రభాతవార్త: మంగళగిరి 12వ వార్డులో టీడీపీ నాయకులు మల్లెల మణికంఠ అండ్ బ్రదర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ సీనియర్ నాయకులు సంకా బాలాజీ గుప్తా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను బాలాజీ గుప్తా చే, నందం, పోతినేని కట్ చేయించారు. పలువురు టీడీపీ నాయకులు గుప్తాను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందం, పోతినేని మాట్లాడారు. బాలాజీ గుప్తా నియోజకవర్గంలో టీడీపీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, గతంలో కౌన్సిలర్ గా, మున్సిపల్ వైస్ చైర్మన్ గా పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేసి ప్రజల మన్ననలు పొందారున్నారు. ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, టీడీపీ నాయకులు అబ్దుల్ మజీద్, వాకా మంగరావు, మల్లెల రామాంజనేయులు, షేక్ రియాజ్, బైరబోయిన శ్రీనివాసరావు, మన్నెం రమేష్ బాబు, మల్లెల కళ్యాణ్, రాము తదితరులు బాలాజీ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## గర్ల్స్ పీజీ హాస్టల్ ను ప్రారంభించిన నందం, పోతినేని

మంగళగిరి, జూన్ 19, ప్రభాతవార్త: మంగళగిరి గౌతమ బుద్ధ రోడ్డు, కోనేరు వీధి సమీపంలో నూతనంగా శుక్రవారం శ్రీ దుర్గా దేవి పీజీ గర్ల్స్ హాస్టల్ ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరయ్యారు. హాస్టల్ ను చైర్మన్ నందం ప్రారంభించగా, పోతినేని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం నందం, పోతినేని మాట్లాడారు. ఎన్నారై మెడికల్ కాలేజీ, ఎస్ఆర్ఎమ్, ఎయిమ్స్ వంటి పలు విద్యాసంస్థలు ఇక్కడికి రావడం వల్ల చదువుకునే వారికి, ఉద్యోగం చేసుకునే వారికి హాస్టల్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సంపద



సృష్టి, ఉద్యోగ కల్పన, మౌలిక వసతులలో రాష్ట్రం శరవేగంగా ముందుకు సాగుతుందన్నారు. అమరావతి రాజధాని అయితే జెట్ స్పీడులో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, టీడీపీ నాయకులు సంకా బాలాజీ గుప్తా, మన్నెం రమేష్ బాబు, షేక్ రియాజ్, వాకా మంగరావు, అబ్దుల్ మజీద్, బైరబోయిన శ్రీనివాసరావు, మల్లెల మణికంఠ, రామాంజనేయులు, కళ్యాణ్, రాము, హాస్టల్ యజమానులు మల్లెల నారీమణి సుందరి, గొట్టిపాటి మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన డా.సాంబశివుడు

తెనాలి జూన్19(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ(56) జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు, పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పేదలకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం డాక్టర్ సాంబశివుడు మాట్లాడుతూ, యువ నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం చేపట్టనిందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా కావాలని దేశ ప్రజల



కోరుకుంటున్నారని డాక్టర్ సాంబశివుడు పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కృషి చేయాలన్నారు. నేడు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనని ఎండగడుతూ ఎన్డిఏ ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడిన రాహుల్ గాంధీ కి మనమందరం అండగా నిలబడాలన్నారు.యువనేత రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కోరుకుంటున్నామన్నారు. అనంతరం తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శశిధర్ రావు,తెనాలి మండల ప్రెసిడెంట్ పినపాటి స్టీవెన్ బాబు, బీసీ సెల్ అధ్యక్షుడు దోగిపర్తి శ్రీనివాసరావు, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్,నక్క మాధవరావు, కట్ట వీరస్వామి, కార్తీక్,పూలే, రామ్ ప్రసాద్,బి. శ్రీను,ఎన్. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఓలకు అవగాహన

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్ కార్యక్రమంపై బీఎల్ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకోనాంపేట, తాళ్లపల్లి గ్రామాల్లో మ్యాపింగ్‌పై బీఎల్ఓలకు తహశీల్దారు కిరణ్‌కుమార్ పలు సూచనలు అందజేశారు. గ్రామాల్లో అధికారులు వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలని కోరరు. కర్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు పాల్గొన్నారు

## పారా లీగల్ వలంటీర్ల నియామకం

మాచర్ల, జూన్ 19 ప్రభాతవార్త: అరెస్టుకు ముందు, అరెస్టు, రిమాండ్ దశలలో అవసరమైన వ్యక్తులకు న్యాయసహాయం అందించేందుకు మండల న్యాయ సేవా సంఘం, మాచర్ల పారా లీగల్ వలంటీర్లను వివిధ పోలీసు స్టేషన్లకు నియమించినట్లు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్.శ్రీనివాస కల్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సూచనల మేరకు జారీ చేసిన ఈ ఉత్తర్వులు జులై 1 నుంచి అమల్లో ఉంటాయన్నారు. త్వరగా న్యాయం పొందేందుకు, ఉచిత న్యాయ సేవలు అందించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పోలీసు స్టేషన్లకు నియమించిన వారి వివరాలు ప్రకటించారు. మాచర్ల అర్బన్ పోలీసు స్టేషన్‌కు షేక్ హుస్సేన్‌వలి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌కు ఓరుగంటి చెన్నకేశవరావు, మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్‌కు ఒర్సు లక్ష్మయ్య, దుర్గి పోలీసు స్టేషన్‌కు కొర్రా గోపాల్‌నాయక్, షేక్ సుభాని, వెల్దుర్తి, నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్లకు దూదేకుల బడేసాహెబ్‌ను పారా లీగల్ వలంటీర్లుగా నియమించారు. న్యాయ సహాయం అవసరమైన ప్రజలు సంబంధిత పోలీసు స్టేషన్ల పరిధిలో వలంటీర్లను సంప్రదించి సేవలు పొందవచ్చన్నారు.

## మాచర్లలో జనసంద్రమైన కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభ

మాచర్ల, వెల్దుర్తి జూన్ 19 ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా మాచర్ల పట్టణంలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభ జనసంద్రంతో దద్దరిల్లింది. శ్రీనివాసమహల్ సెంటర్, మెయిన్ రోడ్డు వేదికగా జరిగిన ఈ బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.

**భారీ ర్యాలీ.. హోరెత్తిన పురవీధులు**

విజయోత్సవ సభకు ముందు వెల్దుర్తి నుంచి వేలాది ద్విచక్రవాహనాలు, వందలాది ట్రాక్టర్లు, కార్లతో భారీ ప్రదర్శనగా వచ్చిన శ్రేణులు... శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక







పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి ప్రారంభమైన భారీ ర్యాలీ కిలోమీటరు మేర ఇసుకేస్తే రాలనంత జనసంద్రంతో సాగింది. 4 గంటల పాటు సాగిన ర్యాలీలో పసుపు, ఎరుపు, కాషాయ జెండాలు రెపరెపలాడాయి. డీజే మోతలు, కోలాటాలు, డప్పు వాయిద్యాల నృత్యాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. రింగురోడ్డు సెంటర్, నాగార్జున కళామందిరం మీదుగా సాగిన ఈ ర్యాలీలో కూటమి నేతలకు శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకున్న అనంతరం టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల త్రయం సారథ్యంలో అన్ని ప్రభుత్వ రంగాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని నేతలు కొనియాడారు.

**బెబ్బులి పులి బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

మాచర్ల నియోజకవర్గంలో గత వైసీపీ అరాచక శక్తులపై తిరగబడి ప్రజలను రక్షించిన బెబ్బులి పులి జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సూపర్ సిక్స్ పథకాల అమలు, రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను చూసి ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. పిన్నెల్లి దౌర్జన్యాలపై గళమెత్తి ప్రజల్లో చైతన్యం తెచ్చి బ్రహ్మానందరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు.

**తండ్రికి తగ్గ తనయుడు: ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు**

మాజీ ఎమ్మెల్యే దివంగత జూలకంటి నాగిరెడ్డికి తగ్గ తనయుడు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి. పిన్నెల్లి సైకో సైన్యంపై యుద్ధం చేసి, టీడీపీని గెలిపించిన మాచర్ల ప్రజలకు జూలకంటి ప్రశాంత జీవనాన్ని అందిస్తున్నారు. కుప్పంతో సమానంగా మాచర్ల అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎవరికైనా సీటు ఉంటుందో లేదో తెలియదు కానీ, మాచర్లకు బ్రహ్మానందరెడ్డి ఎప్పుడూ ఎమ్మెల్యేగా ఉంటారని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అన్నారు.

**పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది. అధికారం కోల్పోయిన పిన్నెల్లి సోదరులకు ఇంకా మదం తగ్గలేదు. ప్రజలను చిత్రహింసలు పెట్టి, రాజకీయ పబ్బం గడుపుకున్న ఆ నీచులకు ప్రజాస్వామ్యం విలువ ఏం తెలుసు? ప్రజల మనిషిగా బ్రహ్మారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న తీరు ప్రశంసనీయమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కొనియాడారు.

**పసుపు హిట్‌తో కాక్రోచ్‌లను తరిమికొడతాం: ఎమ్మెల్యే జూలకంటి**

సభలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో మాచర్ల నియోజకవర్గంలో రూ.1732 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రూ.650 కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందించామని గర్వం ప్రకటిస్తున్నామన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని కలిపి మోసపూరిత లెక్కలు చూపడం పిన్నెల్లి విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని, ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్, భూసేకరణ కోసం రూ.78 కోట్ల నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. తనకు రాజకీయ జీవితం కంటే ప్రజాసేవే ముఖ్యమని, ప్రజాశ్రేయస్సు కోసమే తన రాజకీయం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విజయవంతమైన కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మలేరియా మాసోత్సవ ర్యాలీ

సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: మండలంలోని ఫణిదం ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవ ర్యాలీని శుక్రవారం జరిపారు. అసిస్టెంట్ మలేరియా అదికారి చుక్కా వెంకటేశ్వర్లు , హెల్త్ సూపర్‌వైజర్ మణిరావు ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఎఎంఒ మాట్లాడుతూ, ఈ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గియుండాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌యుఒ బట్టు



శ్రీనివాసరావు, నాగ మల్లేశ్వరరావు, నరసింహారావు, బాబు సిబ్బంది పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భృగుబండలో రోడ్డు ధ్వంసం.. ప్రశ్నించిన వారిపై ఆగ్రహం



సత్తెనపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం భృగుబండ ఎస్సీ కాలనీలో ఓ వ్యక్తి రోటవేటర్ ట్రాక్టర్ బ్లేడుతో సిమెంట్ రోడ్డును ధ్వంసం చేస్తున్నాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రశ్నిస్తే నా ఇష్టం, ఎవరికైనా చెప్పుకోండిఖి అంటూ ఆ వ్యక్తి బెదిరింపులకు పాల్పడ్డాడని చెబుతున్నారు. ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు ఇలా పాడవుతుండటంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మాజీ సైనికుడి నివేశ స్థలం కబ్జా యత్నం

### బాధిత వృద్ధ దళిత మహిళ ఆవేదన

తాడేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కిలేశపురానికి చెందిన మాజీ సైనికుడు దార్ల మార్కండేయులు కుటుంబానికి చెందిన నివేశ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ఆయన భార్య దార్ల బాపమ్మ ఆరోపించారు..70 ఏళ్ల వయసు గల ఈ వృద్ధురాలు తాడేపల్లి మండలం ప్రకాష్‌నగర్ 10వ వార్డులో నివాసం ఉంటుంది...శుక్రవారం మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. తన భర్తకు చెందిన స్థలాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నా





డని, స్థలంలోకి వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా బెదిరింపులు, దుర్భాషలకు పాల్పడుతున్నారని ఆమె తెలిపారు.ఈ ఘటనపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు, అలాగే విజయవాడ పోలీస్ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు బాధితురాలు వెల్లడించారు.మాజీ సైనికుడి కుటుంబానికి న్యాయం చేయాలని, దళిత వృద్ధ మహిళపై వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. బాధితురాలి స్థలాన్ని రక్షించి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు..రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితురాలు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పొన్నేకంటి రమేష్, నాని తదితరులు పాల్గొన్నారు .

## ఫ్రైడేని డ్రైడేగా పాటిద్దాం: డాక్టర్ హనోక్‌బాబు

తెనాలి జూన్19(ప్రభాతవార్త): ప్రతి శుక్రవారం మలేరియా వ్యతిరేకదినంగా పాటిద్దామని, పట్టణం లోని పినపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, మలేరియా, ఫైలేరియా సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రై డే , మలేరియా వ్యతిరేక మాసోత్సవముల కార్యక్రమాలను,శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పినపాడు వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హనోక్ బాబు మలేరియా సిబ్బందితో కలిసి సుందరయ్య నగర్ లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొని దోమలు గుడ్లు పెరుగుటకు అవకాశం ఉన్న మూలాలను గుర్తించి వాటిని తొలగింప చేశారు ప్రజలకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమము యొక్క ప్రాముఖ్యతను , మరియు మలేరియా వ్యతిరేక మాసోత్సవాల యొక్క ఆవశ్యకతను గురించి





క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించారు . యుయల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచందర్మౌళి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ మాసాన్ని మలేరియా వ్యతిరేక మాసోత్సవముగా జరుపుకుంటున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యం జూన్ మాసం నుంచి వర్షాలు పడటం ప్రారంభమవుతాయి కాబట్టి ఎక్కడి నీటి నిలువలు అక్కడే నిలవ ఉన్నట్లయితే , దోమలు గుడ్లు పెట్టి వాటి యొక్క సంతతిని పెంచుకొనుట ద్వారా మలేరియా ,డెంగ్యూ ,చికెన్ గునియా, మెదడువాపు, బోదకాలు వంటి అనేక వ్యాధులు వ్యాప్తి చెందటానికి కారణం అవుతాయని తెలిపారు.కనుక ప్రజలు వర్షాకాలంలో ఎక్కడ నీరు నిలవకుండా అప్రమత్తంగా ఉండాలని , నీటి నిల్వల పై మూతలు పెట్టి ఉంచుకోవాలని కోరారు . క్షేత్రస్థాయిలో మలేరియా ,ఫైలేరియా శాఖల ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ నీటి నిలవలే దోమలకు ప్రధాన ఆవాసాలని,వర్షపు నీటి నిల్వల వలన ఇంటి లోపల ఇంటి బయట దోమలు వృద్ధి చెందుతాయి, కనుక ప్రజలు నీటి నిల్వలను వారానికి కనీసం ఒకటి లేదా రెండుసార్లు మార్చుకోవాలని దోమ కాటునుండి రక్షణ పొందుటకు సాయంత్రం సమయంలో తలుపులు కిటికీలు మూసి ఉంచాలని, పూర్తి వస్త్రధారణ ధరించాలని, దోమతెరలు, ఇతర దోమ కాటు నుండి రక్షించుకునే విధానాలను వాడుకోవాలని కోరారు . క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ పినపాడు ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కలిగించారు . అనంతరం పినపాడు ఆరోగ్య సిబ్బంది మలేరియా , ఫైలేరియా సిబ్బందితో పట్టణ యు.యల్.బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మలేరియా వ్యతిరేక మాసోత్సవ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, మలేరియా సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, బండారు నాగమల్లేశ్వరరావు , తిరువీధుల శివరామప్రసాద్,హెల్త్ అసిస్టెంట్స్, ఫార్మసిస్ట్ సంధ్యారాణి, సచివాలయ ఆరోగ్య కార్యదర్శిలు, ఆశ కార్యకర్తలు పినపాడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన కమీషనర్

తెనాలి మున్సిపాలిటీ జూన్19(ప్రభాతవార్త): మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పాత మున్సిపల్ కార్యాలయం వెనుక భాగంలో నిర్మాణంలో ఉన్న భవన పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆ ప్రాంతంలో ఉన్న చెత్తను వెంటనే తొలగించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ను ఆదేశించారు. పాత భవన సముదాయంలో ఉన్న చెత్త ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించి శుభ్రం చేయించాలని సిబ్బందికి సూచించారు. మార్కెట్ ప్రాంతంలో ఉన్న ఫౌంటెన్ ను



శుభ్రం చేయించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్లు సుబ్బారావు వెంకటేశ్వర్లు ఉమామహేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం పట్టణం లోని ఎడ్ల లింగయ్య నగర్ కాలనీలో నివసించే పేదలకు బట్టలు అందించారు. గతంలో ఆ ప్రాంతంలో పర్యటించిన సమయంలో పేదలను గుర్తించిన మున్సిపల్ కమిషనర్ పురపాలక సంఘ ఆధ్వర్యంలో నడపడుతున్న. ఆర్ ఆర్ ఆర్ సెంటల్ ద్వారా సేకరించిన వివిధ రకాల బట్టలను,దుప్పట్లను ఆ ప్రాంతంలో నివసించే చిన్న పిల్లలకు పెద్దలకు అందజేశారు.కమిషనర్ వెంట మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు ,మెప్మా సీఎంఎం విజయ కుమారి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

20-06pg10exHMNWJQEK_20-06pg10exHMNWJQEK.qxd 20/Jun/26 12:06 AM Page 1



# దమ్ముంటే రా.. బాక్సింగ్ రింగ్‌లో తేల్చుకుందాం

**ముంబై, జూన్ 19:** ఐపీఎల్‌లో స్లాప్ గేట్ ఉదంతం జరిగి 18 యేళ్లవుతున్నా చల్లారడం లేదు. దమ్ముంటే బాక్సింగ్ రింగ్‌లో తేల్చుకుందాం మంటూ హర్భజన్‌కు శ్రీశాంత్ సవాల్ విసరడం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. 2008 ఐపీఎల్‌లో శ్రీశాంత్‌ను హర్భజన్ చెంపదెబ్బ కొట్టడం, గ్రౌండ్‌లోనే శ్రీశాంత్ బోటబోటా కళ్ల నుండి నీరు కార్చడం అప్పట్లో సంచలనంగా మారింది. ఒక్క చెంపదెబ్బకు అప్పట్లో హర్భజన్ కోట్లలోనే మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. 18 ఏళ్ల తర్వాత ఈ వివాదం మరో సారి తీవ్ర రూపం దాల్చింది.

2008 ఐపీఎల్ సీజన్ సందర్భంగా జరిగిన ఈ ఘటనను గుర్తుచేసేలా హర్భజన్ సింగ్ ఇటీవల ఒక వాణిజ్య ప్రకటన షూట్ చేయడమే వివాదానికి కారణమైంది. పాత గాయాలు మర్చిపోయారని భావిస్తున్న తరుణంలో భజ్జీ చేసిన ఈ యాడ్ శ్రీశాంత్‌కు ఆగ్రహం తెప్పించింది. ఓ ఇంటర్వ్యూలో గతంలో వాడిన బాక్సింగ్ గ్లోవ్స్ ధరించి దిగిన ఒక పాత ఫోటోను చూపిస్తూ శ్రీశాంత్ తీవ్రంగా స్పందించాడు. యాక్టింగ్‌లు, కమర్షియల్ యాడ్స్ ఆపి, ధైర్యముంటే తనతో బాక్సింగ్ రింగ్‌లో పోటీ పడాలని భజ్జీకి సవాల్ చేశాడు .తాను రింగ్‌లో నీ కోసం వేచి చూస్తుటానని శ్రీశాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్‌గా మారింది.




# ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆటగాళ్ల ముష్టిఘాతాలు



**వాంకోవర్, జూన్ 18:** ఫుట్‌బాల్ గ్రౌండ్ బాక్సింగ్ రింగ్‌గా మారింది. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలకు దిగారు. ఇది సాకర్ వరల్డ్ కప్‌లో చోటుచేసుకుంది. వాంకోవర్‌లో జరిగిన కెనడా, ఖతార్ మ్యాచ్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు తన్నుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. మ్యాచ్ ముగియగానే కెనడా ఆటగాళ్లు ఖతార్ జట్టుపైకి దూసుకొచ్చారు. ఆటగాళ్లు ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకు యత్నించారు. ఈ క్రమంలో మైదానంలోకి వచ్చిన భద్రతా సిబ్బంది... ఇరుజట్లను వేరు చేసి అక్కడినుంచి పంపించేశారు. ఈ సమయంలో మైదానంలో గందరగోళం నెలకొంది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

మ్యాచ్ అనంతరం కెనడా హెడ్ కోచ్ జెస్సీ మార్ష్, ఖతార్ మేనేజర్ జులెన్ లొపెటెగుయ్‌తో కరచాలనం చేస్తుండగా వాళ్లిద్దరి మధ్య గొడవ మొదలైంది. జులెన్‌తో కెనడా కోచ్ దురుసుగా ప్రవర్తించడం ఖతార్ ఆటగాళ్లకు ఆగ్రహం తెప్పించింది. అంతకుముందు మ్యాచ్‌లో బంతిని పాస్ అందించడానికి ఇస్మాయిల్ కోనె ప్రయత్నిస్తున్న సమయంలో ఖతార్ డిఫెండర్ అస్సిమ్ మదిబో కావాలనే ప్రమాదకరంగా అడ్డుకున్నారు. దీంతో ఇస్మాయిల్ కాలు ఫ్రాక్చర్ కావడంతో స్ట్రెచర్‌పై తీసుకెళ్లాల్సి వచ్చింది. ఇది కెనడా ఆటగాళ్ల కోపానికి కారణమైంది.



# విజయంతో నాకౌట్‌కు మెక్సికో

**గ్వాడలజారా, జూన్ 19:** ఫిఫా ప్రపంచకప్‌లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్–ఏ లో దక్షిణ కొరియాపై ఏకైక గోల్‌తో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికోకు గెలుపందించాడు. ఈ విజయంతో నాకౌట్‌కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని ఎక్కువగా మెక్సికో నియంత్రణలో కొనసాగింది. మరోవైపు దక్షిణ కొరియా వ్యూహాత్మకంగా ఆడింది. దీంతో తొలి భాగంలో ఏ జట్టు కూడా గోల్ సాధించలేకపోయాయి.

ఇక రెండో అర్ధభాగం ప్రారంభమైన ఐదు నిమిషాలకే తొలి గోల్ నమోదైంది. మెక్సికో ప్లేయర్ రోమో అదిరే షాట్‌తో బంతిని నెట్స్‌లోకి పంపించాడు. మెక్సికో తొలి గోల్ సాధించడంతో స్టేడియం ఒక్కసారిగా హోరెత్తింది. ఆ తర్వాతా మ్యాచ్ రసవత్తరంగానే సాగింది. గోల్స్ సమం చేయడానికి కొరియా చేసిన ప్రయత్నాలను మెక్సికో డిఫెండర్లు వమ్ముచేశారు. 75వ నిమిషంలో మెక్సికో ప్లేయర్ రౌల్ జిమెనెజ్ దాదాపు గోల్ చేసినంత పని చేశాడు. దీన్ని కిమ్ అద్భుతంగా అడ్డుకున్నాడు. మ్యాచ్ మరో మూడు నిమిషాల్లో ముగుస్తుందనగా... చో గుసుంగ్ యాంగ్, హ్యాన్‌జున్‌లు బంతిని రెండుసార్లు గోల్ వైపునకు పంపించారు. దీనిని సమర్థంగా అడ్డుకున్న మెక్సికో విజయం ఖరారు చేసుకుంది.

దక్షిణ కొరియా ఎంత బలమైందో తమకు ముందే తెలుసని, ఆ జట్టు మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టడంతో పాటు అస్సలు ఛాన్స్‌లు ఇవ్వలేదని మెక్సికో కోచ్ జేవియర్ అగ్యురే అన్నారు. చివరికి, ఏదో ఒక చిన్న పొరపాటే ఫలితాన్ని నిర్ణయిస్తుందని అనిపించింది. అది గొప్ప మ్యాచ్ ఏమీ కాదు, పైగా

# బ్రెజిల్ స్టెప్స్‌కు హైతీ సవాల్



**ఫిలడెల్ఫియా, జూన్ 19:** ఫిఫా ప్రపంచకప్ గ్రూప్–సిలో ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ బ్రెజిల్ మరోపోరుకు సిద్ధమైంది. తొలి పోరులో మొరాకోతో 1–1తో డ్రాగా ముగించి నిరాశపరిచిన సాంబా జట్టు... ఈ సారి అండర్ డాగ్ హైతీ కీలక మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లో బ్రెజిల్‌కు గెలుపు తప్పనిసరి. లేదంటే నాకౌట్ అవకాశాలు క్లిష్టంగా మారతాయి. మరోవైపు స్కాట్లాండ్ చేతిలో ఓడిన హైతీ... సంచలనం సృష్టించాలని ఆశిస్తోంది.

## ఒత్తిడంతా సాంబాపైనే

ఈ మ్యాచ్‌లో బ్రెజిల్ స్పష్టమైన ఫేవరెట్ అయినా ఒత్తిడి కూడా అదే స్థాయిలో ఉంటుంది. కార్లో అన్సెలోట్టి ట్రెయిన్డ్ టీమ్ తొలి మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. మొరాకోపై డ్రాతో విమర్శలు ఎదుర్కొంటున్న బ్రెజిల్ ఈ మ్యాచ్‌లో దూకుడైన ఆటతీరుతో పూర్తి మూడు పాయింట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జట్టులో వినీషియస్, రఫీన్హా వంటి స్టార్ ఆటగాళ్లు కీలకంగా మారనున్నారు. అన్సెలోట్టి కొన్ని వ్యూహాత్మక మార్పులు చేసే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు.

## హైతీ లక్ష్యం సంచలనం

1974 తర్వాత ప్రపంచకప్‌కు అర్హత సాధించిన హైతీ...తొలి మ్యాచ్‌లో స్కాట్లాండ్‌పై ఓడినా పోరాట పటిమతో భేష్ అనిపించుకుంది. తొలి మ్యాచ్‌లో బ్రెజిల్ ఆటలో కనిపించిన లోపాలను హైతీ సద్వినియోగం చేసుకుంటే మ్యాచ్ ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది. బ్రెజిల్ వంటి దిగ్గజ జట్టుతో ఆడటం తమకు గొప్ప అవకాశమని హైతీ కోచ్ సెబాస్టియన్ మిగ్నే పేర్కొన్నారు. ఒత్తిడి అంతా బ్రెజిల్ పైనే ఉంటుందని, తాము స్వేచ్ఛగా ఆడతామని చెప్పారు.

**హెడ్ టు హెడ్ :** ఇప్పటివరకు బ్రెజిల్, హైతీ రెండుసార్లు తలపడగా, రెండింటిలోనూ సాంబా టీమ్ ఘన విజయం సాధించింది. 2004లో 6–0తో, 2016లో 7–1 తేడాతో హైతీని ఓడించింది. మొత్తం 13 గోల్స్ చేసిన బ్రెజిల్, కేవలం ఒక గోల్ మాత్రమే ఇచ్చుకుంది.



# మకావ్ ఓపెన్ సెమీస్‌లో అష్మిత

**మకావ్(చైనా), జూన్ 19:** భారత షట్లర్ అష్మిత చాలిహా మకావ్ ఓపెన్ బ్యాడ్మింటన్ వరల్డ్ టూర్ సూపర్300 టోర్నీలో జోరు కొనసాగుతోంది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో అష్మిత 21–16, 21–18తో కేవలం 37 నిమిషాల్లోనే కిమ్ మిన్ సున్(కొరియా)పై గెలుపొందింది. సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి గేమ్ ఆరంభంలో అష్మిత, కిమ్ పోటాపోటీగా తలపడి పాయింట్లు రాబట్టారు. దీంతో14–14వరకు సమవుజ్జీగా నిలిచారు. ఈదశలో జోరు చూపిన అష్మిత వరుసగా 4 పాయింట్లు సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. నెట్‌గేమ్‌తో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేస్తూ అష్మిత తొలి గేమ్‌ను 21–16తో నెగ్గి శుభారంభం చేసింది. రెండో సెట్ లో కిమ్ ఆరంభంలో ఆధిక్యం చాటింది. మిడ్ గేమ్‌లో పుంజుకుని అష్మిత 11–5తో ఆధిక్యం చాటినా.. కిమ్ వరుస పాయింట్లతో 18–16 లీడ్ సాధించింది. ఈ దశలో ఎడమచేతి భారత షట్లర్... ప్రత్యర్థిని ఒత్తిడికి గురిచేస్తూ వరుసగా అయిదు పాయింట్లు సాధించి గేమ్‌ను, మ్యాచ్‌ను ముగించింది. కాగా ఎనిమిదో సీడ్ అనమోల్ ఖర్బ్ సవాల్ క్వార్టర్ ఫైనల్లో ముగిసింది. 14–21, 21–15, 21–13తో నాలుగో సీడ్ హాన్ క్విన్ గ్జి(చైనా) చేతిలో ఓడింది.

# టిజి20 లీగ్ ఆపాలంటూ హైకోర్టుకెక్కిన క్రికెటర్లు

**హైదరాబాద్, జూన్ 19(వార్త క్రీడా ప్రతినిధి):** తెలంగాణ టీ20 లీగ్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండగా, మరోవైపు ఈ లీగ్‌ను వెంటనే ఆపాలని తెలంగాణ క్రికెటర్లు హైకోర్టును ఆశ్రయించారు. హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ 20 లీగ్‌కు చట్టబద్ధత లేదని పిటిషన్ దాఖలు చేశారు. టీజీ 20 లీగ్ వెంటనే ఆపాలని కోర్టును అభ్యర్థించారు. క్రికెటర్ అంబటి రాయుడు, టీజీ 20లీగ్ గవర్నింగ్ కౌన్సిల్ తమను మోసం చేసిందని క్రీడాకారులు పిటిషన్‌లో పేర్కొన్నారు.మరోవైపు హెచ్‌సీఏ నిర్వహిస్తున్న టీజీ20 లీగ్‌కు బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక అనుమతులు లేవని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్న టోర్నీఅని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి లేఖ విడుదల చేశారు. టోర్నీ యాజమాన్య హక్కుల వెనక పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరిగిందని ఆరోపించారు. కాగా టీజీ 20 లీగ్ తొలి సీజన్ మ్యాచ్‌లు జూన్21 నుంచి ఉప్పల్ స్టేడియంలో జరగనున్నాయి. 8జట్లు తలపడనున్నాయి. ప్రతి జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడనుంది.



# జాతీయ ఐస్ హాకీకి ఎంపికైన ఆర్యన్ కర్రా

**హైదరాబాద్, జూన్ 19(వార్త క్రీడా ప్రతినిధి):** ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ వేదికగా జరిగే 15వ జాతీయ ఐస్ హాకీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ఆర్యన్ కర్రా ప్రాతినిధ్యం వహిస్తాడు. ఈమేకు తెలంగాణ ఐస్ హాకీ అసోయేషన్ తెలిపింది. ఈ పోటీలు జూలై 1 నుంచి ఎనిమిది రోజుల పాటు జరుగుతాయి.అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆర్యన్ రాకతో తెలంగాణ జట్టు మరింత బలోపేతం కానుంది. గతంలో ఇటలీలోని రోకారాసోలో జరిగిన వరల్డ్ ఇన్‌లైన్ హాకీ చాంపియన్‌షిప్‌లో భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2018 ఆసియా రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు బ్రాంజ్ మెడల్ అందించాడు. 61వ నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్‌షిప్ లో తెలంగాణ కెప్టెన్‌గా జట్టును ముందుండి నడిపించాడు.




# వారాంతంలో మార్కెట్ల భారీ పతనం

**ముంబయి, జూన్ 19:** భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా నష్టపోయాయి. వరుసగా ఐదు సెషన్లలో లాభాలు పొందిన స్టాక్ మార్కెట్ శుక్రవారం నష్టాల బాటలో నడిచింది. సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్607.08 నష్టపోయి 76,802.90 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 155 పాయింట్లు నష్టపోయి 24,013 పాయింట్ల వద్ద ముగిసింది. ఒక దశలో బీఎస్ఈ సెన్సెక్స్ 940.26 పాయింట్లు నష్టపోయి 76,469.72 కనిష్టానికి చేరింది. గ్లోబల్ ఐటీ దిగ్గజ కంపెనీ యాక్సెంచర్ ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు నిరాశాజనకంగా ఉండటం, గతంలో ప్రకటించిన 5 శాతం రెవెన్యూ వృద్ధి అంచనాలను 4 శాతం తగ్గించడం మార్కెట్‌లో ఐటీ షేర్ల పతనానికి దారితీసింది. యాక్సెంచర్ ప్రకటనతో దేశీయ ఐటీ షేర్లు భారీగా నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.65 శాతం పతనమైంది. అమెరికా మార్కెట్లో యాక్సెంచర్ షేర్లు18శాతం పతనమయ్యాయి. భారతీయ ఐటీ కంపెనీలకు సంబంధించి ఇన్ఫోసిస్ 6.5 శాతం, టీసీఎస్ 3.06శాతం, టెక్ మహీంద్రా 2.3 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీ 2.23 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 1.81 శాతం, విప్రో 1.28 శాతం నష్టపోయాయి. బీఎస్ఈలో ఎటర్నల్, పవర్ గ్రిడ్, భారతి ఎయిర్‌టెల్, టైటాన్, సన్‌ఫార్మా, ఎన్టీపీసీ, ఐటీసీ, ట్రెంట్, ఎల్ అండ్ టీ షేర్లు లాభాలు పొందాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్తాన్ యునీలీవర్ సంస్థలు నష్టపోయాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 7 పైసలు పెరిగి, 94.33వద్ద కొనసాగింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం కుదరడం, హార్ముజ్ జలసంధి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో చమురు ధరలు ఒకటిశాతం పైగా పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.33 డాలర్లుగా, డబ్ల్యూటీఐ (వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్) క్రూడాయిల్ ధర కూడా ఒకటి శాతం పైగా తగ్గి 75.88 డాలర్ల వద్ద కొనసాగింది.


# హార్ముజ్ రాకపోకలతో దిగివచ్చిన బ్రెంట్‌క్రూడ్

**టెహ్రాన్,వాషింగ్టన్,జూన్ 19:** అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఈరోజు భారీగా తగ్గుముఖం పట్టాయి. హార్మ్యూజ్ జలసంధి గుండా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు తిరిగి ప్రారంభం కావడంతో మార్కెట్‌లోకి సరఫరా పెరగనుందన్న అంచనాలతో ధరలు దిగివచ్చాయి. బ్యారెల్ బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 54 సెంట్లు తగ్గి 78.31డాలర్లవద్ద ట్రేడ్ అవ్వగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ ఆయిల్ ధర 46 సెంట్లు తగ్గి 76.14 డాలర్లకు చేరింది. ముందురోజు ఈ రెండు సూచీలు మార్చి ప్రారంభం తర్వాత అత్యంత కనిష్ఠ స్థాయిని తాకాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై సంతకం చేసిన కొన్ని గంటల్లోనే, సౌదీ అరేబియాకు చెందిన మూడు ట్యాంకర్లు సహా పలు నౌకలు హార్మ్యూజ్ జలసంధిని దాటాయి. ఈ మూడు ట్యాంకర్లలోనే దాదాపు 6 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు ఉంది. మధ్యప్రాచ్య గల్ఫ్‌లో నిలిచిపోయిన 85 మిలియన్ బ్యారెళ్లకు పైగా చమురు రాబోయే రోజుల్లో ప్రపంచ మార్కెట్లలోకి వచ్చే అవకాశం ఉంది. దీనికి తోడు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను ఎత్తివేయనుండటంతో సరఫరా మరింత పెరగనుంది. పశ్చిమాసియాలోని ఇతర దేశాలు కూడా ఎగుమతులను పునఃప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. యుద్ధ సమయంలో విధించిన అన్ని ఫోర్స్ మేజర్ నోటీసులను తక్షణమే ఎత్తివేసినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ నిన్న ప్రకటించింది. తమ ఆయిల్‌ఫీల్డ్‌లు ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని, సాధారణ ఉత్పత్తి స్థాయికి క్రమంగా చేరుకుంటామని ఇరాక్ చమురు శాఖ మంత్రి బాసిమ్ మహమ్మద్ తెలిపారు. హార్మ్యూజ్ జలసంధి గుండా ట్యాంకర్ల రద్దీ పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుందని నిర్ధారించుకునే వరకు ట్రేడర్లు వేచి చూసే ధోరణిలో ఉన్నారని మార్కెట్ నిపుణులు అంటున్నారు. నౌకల రాకపోకలు నిలకడగా కొనసాగితేనే ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని కేసీఎం చీఫ్‌మార్కెట్ అనలిస్ట్ టిమ్ వాటరర్ అభిప్రాయపడ్డారు. యుద్ధానికి ముందు ప్రపంచంలోని చమురు, ఎల్ఎన్‌జీ ఐదోవంతు ఈజలసంధి గుండానే రవాణా అయ్యేది.




## బ్యారెల్ ధరలు 78.31 డాలర్లే




# జియో ఐపిఒకోసం సెబీకి ముసాయిదా దాఖలు

# చరిత్రలోనే రెండో అతిపెద్ద ఐపిఒకు బాటలు

**ముంబయి, జూన్ 19:** భారతీయ స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓ రాబోతోంది. డిజిటల్, టెలికాం దిగ్గజం జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు వెళ్లేందుకు బోర్డు ఆమోదం తెలిపిందని, దీనికి సంబంధించిన ముసాయిదా పత్రాలను ఈ రోజే సెబీకి సమర్పించబోతున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ప్రకటించారు. రిలయన్స్ 49వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయనే స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. దివంగత ధీరూభాయ్ అంబానీ ఆశయాలను తాను ముందుకు తీసుకెళ్లినట్లే ఇప్పుడు తన వారసులు ఆకాశ్, ఈశా,అనంత్ అంబానీలు ఈ జియో ఐపీఓ ప్రక్రియను ముందుండి నడిపిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో సరికొత్త వృద్ధి అవకాశాలకు వారు నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. గ్లోబల్ స్థాయిలో సాంకేతిక కంపెనీలను భారత్ నిర్మించగలదని ఈ జియో లిస్టింగ్ ప్రపంచానికి నిరూపిస్తుందన్నారు.

పదేళ్ల క్రితం భారత్‌లో వాయిస్ కాల్స్, డేటా ధరలు అధికంగా, స్పీడ్ చాలా తక్కువగా ఉండేవని ముకేశ్ గుర్తుచేశారు. దేశంలో డిజిటల్ అసమానతలను తొలగించాలనే లక్ష్యంతోనే జియో ప్రయాణం మొదలైందని తెలిపారు. వాయిస్ కాల్స్‌ను పూర్తిగా ఉచితం చేసి హైస్పీడ్ డేటాను సామాన్యుడికి అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతి భారతీయుడికి డిజిటల్ లైఫ్‌ను సాధ్యం చేసిన జియో ఇప్పుడు తన తదుపరి పెద్ద మిషన్‌కు సిద్ధమవుతోందని స్పష్టం చేశారు. ఈ జియో ఐపీఓ భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా నిలవబోతోంది. నివేదికల ప్రకారం ఈ ఐపీఓ విలువ సుమారు రూ.33,600 కోట్లుగా ఉండే అవకాశం ఉంది.

ప్రముఖ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంక్ జెఫ్రీస్ అంచనా ప్రకారం రిలయన్స్ జియో మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.15,12,000 కోట్లుగా ఉంది. భారత్‌లో ఇప్పటివరకు జరిగిన ఐపీఓల్లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ అతిపెద్దది. దీని విలువ రూ. 27,870 కోట్లు. ఇప్పుడు రాబోతున్న జియో ఐపీఓ ఆ రికార్డును అధిగమించనుంది.ప్రస్తుతం జియో ప్లాట్‌ఫామ్స్ 52.40 కోట్ల మంది ఖాతాదారులతో దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా రికార్డు సృష్టించింది. ఇందులో కేవలం జియో 5జీ నెట్‌వర్క్‌ను వాడుతున్న వారి సంఖ్యే 26.80 కోట్లుగా ఉంది. అలాగే వీరి సరికొత్త హోమ్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ అయిన జియో ఎయిర్ ఫైబర్ ఇప్పటికే 1.30 కోట్ల ఇళ్లకు కనెక్ట్ అయి ఉంది.

# 10 బిలియన్ డాలర్లు తగ్గిన ఫారెక్స్ ఖజానా



**ముంబయి, జూన్19:** భారత ఫారెక్స్ నిల్వలు 9.985 బిలియన్ డాలర్లు తగ్గి 671.625 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఈనెల 12తో ముగిసిన వారంలో ఫారెక్స్ వివరాలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) శుక్రవారం వెల్లడించింది. బంగారం నిల్వల విలువలో భారీ తగ్గుదల ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. అంతకుముందు వారంలో దేశ విదేశీ మారక నిల్వలు 711 మిలియన్ డాలర్లు తగ్గి 681.610 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, జూన్ 12తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 846 మిలియన్ డాలర్లు పెరిగి 544.290 బిలియన్ డాలర్లకు చేరాయి. విదేశీ మారక నిల్వల్లో ఇది ప్రధాన భాగం. డాలర్ విలువలో లెక్కించే విదేశీ కరెన్సీ ఆస్తుల్లో యూరో, పౌండ్, యెన్ వంటి అమెరికాతర కరెన్సీల విలువ పెరుగుదల లేదా తగ్గుదల ప్రభావం కూడా ప్రతిబింబిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. బంగారం నిల్వల విలువ 10.754 బిలియన్ డాలర్లు తగ్గి 103.821 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ తగ్గుదల మొత్తం విదేశీ మారక నిల్వలపై గణనీయమైన ప్రభావం చూపింది. అదేవిధంగా, ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 66 మిలియన్ డాలర్లు తగ్గి 18.699 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ ఐఎంఎఫ్ వద్ద భారత రిజర్వ్ స్థాయి కూడా 11 మిలియన్ డాలర్లు తగ్గి 4.815 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి. దేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం విలువ తగ్గుదల ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, విదేశీ కరెన్సీ ఆస్తుల పెరుగుదల కొంతమేర ఉపశమనం కలిగించిందని ఆర్బీఐ అంచనావేసింది.

# 1650 ఉపగ్రహాలతో జియో శాటిలైట్ ఇంటర్నెట్

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశ టెలికం రంగంలో సంచనాలతో దాదాపు గుత్తాధిపత్యం సాధించిన రిలయన్స్ జియో ఇప్పుడు శాటిలైట్ ఇంటర్నెట్‌పైనా కన్నేసింది. సుమారు 1,650 ఉపగ్రహాలతో నేరుగా నింగి నుంచే ఇంటర్నెట్, ఇతర టెలికం సేవలను అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం సుమారు రూ. లక్షన్నర కోట్లు వ్యయం చేయనుంది. అనుమతులపై కేంద్రప్రభుత్వం ఇప్పటికే సానుకూలత వ్యక్తం చేసింది. జియో శాటిలైట్ ఇంటర్నెట్ అందుబాటులోకి వస్తే భారత డిజిటల్ సార్వభౌమత్వం పెరుగుతుందని, విదేశీ వ్యవస్థలపై ఆధారపడటం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా శాటిలైట్ ఇంటర్నెట్ రంగంలో ఉన్న పెద్ద సంస్థలకు జియో గట్టిపోటీ ఇచ్చే అవకాశం ఉంది.

లియో కక్ష్యలో ఉపగ్రహాలతో భూమి ఉపరితలం నుంచి సుమారు 400 కిలోమీటర్ల నుంచి 650 కిలోమీటర్ల ఎత్తు (లోఎర్త్ ఆర్బిట్ లియో)లోకి ఉపగ్రహాలను పంపి వాటి సాయంతో నేరుగా ఇంటర్నెట్‌ను అందిస్తారు. ఇందుకోసం ప్రత్యేకమైన పరికరాలనుగానీ, ఫోన్లను గానీ వినియోగించాల్సి ఉంటుంది. శాటిలైట్ ఇంటర్నెట్‌తో నగరాలు, గ్రామీణ ప్రాంతాలనే కాదు కొండలు,గుట్టలు, పర్వతాలు, అడవులు, మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్, టెలికం సర్వీసులు అందుతాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ ఈ రంగంలో అగ్రగామిగా ఉంది. స్టార్‌లింక్ సుమారు 10వేల ఉపగ్రహాలతో ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తోంది. తర్వాతి స్థానంలో ఉన్న అమెజాన్ లియో ఇప్పటికే వెయ్యికిపైగా ఉపగ్రహాలతో సేవలందిస్తోంది. ఇక మనదేశానికి చెందిన భారతీ గ్రూప్(ఎయిర్‌టెల్ మాతృసంస్థ) వాటాలున్న యూరోప్ సంస్థ యూటెల్‌సాట్ వన్‌వెబ్ జాయింట్ వెంచర్ కూడా ఇప్పటికే సుమారు 600 ఉపగ్రహాలను ప్రయోగించి రేసులో ఉంది. అయితే జియో వీటన్నింటికీ భిన్నంగా శాటిలైట్ ఇంటర్నెట్‌నూ అనుసంధానించి.. సమగ్ర టెలికం ఇంటర్నెట్ వ్యవస్థగా నిలవనుంది.





# ఎన్ఎస్ఈ కోలోకేషన్ కేసు సెటిల్‌మెంట్‌కు సత్వర పరిష్కారం

**ముంబయి, జూన్ 19:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కోలోకేషన్ కేసు సెటిల్‌మెంట్‌కు సెబీ అంతర్గతంగా ఆమోదం తెలిపిందని, ఈ వ్యవహారం త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశం ఉందని సెబీ ఛైర్‌పర్సన్ తుహిన్‌కాంతపాండే శుక్రవారం వెల్లడించారు. ఎన్ఎస్ఈ సెటిల్‌మెంట్‌కు అంతర్గతంగా ఆమోదం లభించింది. ఈ అంశం త్వరలోనే పరిష్కారమవుతుందని పాండే తెలిపారు. దాదాపు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ఐపిఒ కోసం ఎన్ఎస్ఈ ఇటీవల డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు చేసిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. స్టాక్ ఎక్స్ఛేంజ్ లిస్టింగ్ ప్రక్రియ మరో కీలక దశకు చేరుకుంది. డీఆర్‌హెచ్‌పీలో ఎన్ఎస్ఈ, కోలోకేషన్ కేసుకు సంబంధించి సెబీతో ప్రతిపాదిత సెటిల్‌మెంట్ కోసం రూ.1,391 కోట్ల ప్రొవిజన్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది. సవరించిన సెటిల్‌మెంట్ మొత్తంగా రూ.1,491 కోట్ల ప్రతిపాదనను సమర్పించామని, దీనికి తుది నియంత్రణ అనుమతి కోసం ఎదురుచూస్తున్నామని పేర్కొంది. ఈ తాజా పరిణామం వల్ల ఎన్ఎస్ఈ పబ్లిక్ లిస్టింగ్‌కు చాలా కాలంగా అడ్డంకిగా ఉన్న ప్రధాన సమస్యల్లో ఒకటి త్వరలోనే పరిష్కారమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్ఎస్ఈ లిస్టింగ్ దాదాపు పదేళ్లుగా కొనసాగుతోంది. సంస్థ తొలిసారిగా 2016లో ఐపీఓ ముసాయిదా పత్రాలను దాఖలు చేసినప్పటికీ, కోలోకేషన్ వివాదం వెలుగులోకి రావడంతో నియంత్రణ సంస్థల పరిశీలన ప్రారంభమై నిలిచిపోయింది.ఆ తర్వాత కోలోకేషన్ కేసుకు సంబంధించిన సెటిల్‌మెంట్ దరఖాస్తులు సహా పలుపెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు ఎన్ఎస్ఈ చర్యలు చేపట్టింది. 2024లో షేర్‌హోల్డర్లు 4:1 బోనస్ ఇష్యూకు ఆమోదం తెలపడంతో ఐపీఓ ప్రక్రియ మళ్లీ వేగం పుంజుకుంది. అనంతరం 2026 జనవరిలో సెబీ లిస్టింగ్‌కు సుముఖత తెలపగా, ఫిబ్రవరిలో ఐపీఓకు అధికారిక అనుమతి మంజూరు చేసింది. నియంత్రణ సంస్థల సమీక్ష అనంతరం సంస్థ ధరల శ్రేణి, సబ్‌స్క్రిప్షన్ తేదీలు ప్రకటించి, స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14